ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
28.9.2025

సంపుటి : 22
సంచిక : 09

పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

ఏపి శాసనమండలి

## నిరవధిక వాయిదా

పలు బిల్లులకు ఆమోదం తెలిపిన సభ




2



## వంటింట్లో నూనెల మంట

పెరిగిన వంటనూనెల ధరలు

అంతగా కనిపించని జిఎస్టీ ప్రభావం

పండుగ సీజన్‌లో వంటనూనెలు మంటపెడుతున్నాయి. వంట చేసుకోవాలంటేనే ఆలోచించాల్సి వస్తోంది. జిఎస్టీ తగ్గి ధరలు దిగివస్తాయనుకుంటున్న వేళ వంటనూనెలు మంటపుట్టిస్తున్నాయి.

2

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

స్వామికి డ్రైఫ్రూట్లు, రోజామాలల అలంకారం



శ్రీవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ఉదయం కల్పవృక్ష వాహన సేవ నిర్వహించారు. ఛర్నాకోల్ చేతబట్టి రాజమన్నార్ రూపధారిగా దేవదేవుడు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

2

## శక్తివంతమైన వ్యవస్థగా

# బీఎస్ఎన్ఎల్



- మోడీ దూరదృష్టితో అనేక సంస్కరణలు
- ఆవిష్కరణలకు ఇది అనుకూల సమయం
- టెక్నాలజీ ప్రమోషన్‌లో తాను ముందుంటా
- బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో బాబు


**విజయవాడ, (నినాదం):** బీఎస్ఎన్ఎల్ శక్తిమంతమైన వ్యవస్థగా మారిందని ఏపీ సీఎం చంద్ర బాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారం భోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే భారతీయులు శక్తిమంతంగా మారారన్నారు. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి గ్రీన్ హైడ్రోజన్ తీసుకొస్తే... హైడ్రోజన్ వ్యాలీని అమరావతికి తీసుకొస్తున్నామని తెలిపారు. టెక్నాలజీని ప్రమోట్ చేయడంలో తాను ముందు వరుసలో ఉంటానని వెల్లడించారు. కార్పొరేట్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్‌ల్లో 2047 కల్లా ఇండి యా నెంబర్ వన్ స్థానంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నోవేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో వంద దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీది అని పేర్కొన్నారు. మనం తయారు చేసిన వస్తువులను విదేశాలు వాడే పరిస్థితి తీసుకొచ్చామని వివరిం చారు. అద్భుత ఆవిష్కరణలు విరివిగా వస్తున్నాయి.. ఎవరూ ఆపలేరు. 2010లో 4జీ, 2020లో 5జీ వచ్చింది.. 2030లో 6జీ సేవలు వస్తాయి. ప్రతి పదేళ్లకు ఒక సారి నూతన ఆవిష్కరణలు తోడవుతాయి. బీఎస్ఎన్ఎల్ సేవలు మరింత విస్తృత మయ్యాయి. ప్రైవేటు కంపెనీలకు పోటీ ఇచ్చేలా మెరుగైన సేవలందించారు. దేశంలో ప్రధాని క్వాంటమ్ మిషన్ తీసుకొచ్చారు. మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతికి జనవరిలో వస్తుంది. సేఫ్టీ, సెక్యూరిటీ కావాలంటే క్వాంటమ్ కంప్యూటర్ అవసరం. మోదీ నాయకత్వంలో ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తున్నాం. బీఎస్ఎన్ఎల్ నుంచి ఇంకా కొత్త ఆవిష్కరణలు రావాలని చంద్రబాబు తెలిపారు. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ కింద దేశవ్యాప్తంగా 97,500 టవర్లను ఒడిశా రాష్ట్రం జార్సుగుడా నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. దేశాన్ని నడిపించే నాయకుడు లేక ఇన్ని రోజులు అవస్థలు పడ్డామని.. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారని ప్రధాని మోదీని కొనియాడారు. ఒకప్పుడు లైటింగ్ కాల్ బుక్ చేస్తే వారం రోజులకు వచ్చేదని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. బీఎస్ఎన్ఎల్ ఒక శక్తివంతమైన ఆర్గనైజేషన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి దూరదృష్టే విజన్ అని ప్రశంసించారు. ఫోన్ అనేది మల్టీ పర్పస్ అయిపోయిందని సీఎం తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్‌లో 730 సర్వీసులు ➢ 2వ పేజిలో..

ఐక్యరాజ్యసమితిలో మరోమారు

## పాక్ ప్రేలాపనలు

సింధూ జలాల కట్టడి అంతర్జాతీయ ఉల్లంఘనగా వెల్లడి

గట్టిగా తిప్పికొట్టిన భారత ప్రతినిధి




**న్యూఢిల్లీ, (నినాదం):** ఐక్యరాజ్యసమితి వేదికగా దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంగి స్తూ.. ఈ ఏడాది ప్రారంభంలో భారత్ నుంచి ప్రేరేపిత దాడిని ఎదుర్కొ న్నామంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపి వేయడంపై ప్రస్తావిం చారు. తమ సైన్యం అద్భుతమైన నైపుణ్యం,

2

## మరణించిన వారి ఖాతాల క్లెయిమ్

15 రోజుల్లోగా పరిష్కారం

బ్యాంకులకు ఆర్‌బిఐ మార్గదర్శకాలు





## మాజీమంత్రి పెద్దిరెడ్డి కుటుంబంపై కక్షసాధింపు

- లిక్కర్ కేసులో కావలనే మిథున్ రెడ్డిపై కేసు
- ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు దుర్మార్గం
- జైలులో మిథున్ రెడ్డిని పరామర్శించిన అమర్నాథ్



## సూపర్ సిక్స్‌లో ఆటో డ్రైవరలకు సాయం



- ఒక్కో డ్రైవర్ 15వేల నగదు అందచేత
- దీపావళి కానుకగా 3లక్షల ఇళ్లు పూర్తి చేసి ఇస్తాం
- అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు

**అమరావతి, (నినాదం):** వచ్చే నెల 4న సాయంత్రం 4గంటలకు రాష్ట్రంలోని 2.9లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15వేల చొప్పున సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అర్హులైన ప్రతి ఆటో, క్యాబ్ డ్రైవర్‌ను ఆదుకుంటామని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టో హామీలపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెండింగ్ చలాన్లు, ఫిట్‌నెస్ పత్రాలు క్లియర్ చేసుకున్న వారికీ ఆర్థిక సాయం అందిస్తాం. 1.34లక్షల మంది రైతులకు రాయితీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందించాం. అనేక పంటలకు మద్ధతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నాం. ఆక్వా రైతులకు రూ.990 కోట్లు రాయితీ ఇచ్చాం. రాయలసీమలో ➢ 2వ పేజిలో..

ఓటు చోరీతోనే

## ప్రధాని అయిన మోడీ

- ఓట్ చోరీపై గ్రామాల్లో సంతకాల సేకరణ
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, (నినాదం):** ఓటు చోరీతోనే మూడోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే ఓటు చోరీతో మూడోసారి కూడా ప్రధాని కాగలిగారని, ఓటుచోరీ జరిగిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఓటుచోరీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ➢ 2వ పేజిలో..

కాఫీ గొడవతో చర్చలకు

## రాని సమస్యలు

వైకాపా సభ్యుల తీరుపై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి



**అమరావతి, (నినాదం):** ఏపీ శాసనమండలిలో కాఫీ రగడపై మహిళ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించారు. కాఫీ, టీల కోసం మండలిలో వైసీపీ దెబ్బలాడటం దౌర్భాగ్యమని మండిపడ్డారు. శాసనసభలో ప్రశ్నలకు వైసీపీకి అవకాశం ఉన్నా రావట్లేదని.. ➢ 2వ పేజిలో..

సాంకేతిక నైపుణ్యంతోనే

## ఉద్యోగావకాశాలు

- ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు
- యువతలో స్కిల్ల్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు
- వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు
- స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు

మల్లేపల్లి ఎటిసి సెంటర్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



**హైదరాబాద్, (నినాదం):** కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని ➢ 2వ పేజిలో..

ఉధృతంగా ప్రవహిస్తున్న

## మూసీ

పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక

మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా



2

కుట్రపూరిత చర్యలతోనే

## ఎంజిబిఎస్ మునక

- వరద ప్రమాదం ఉన్నా వదలని జంటజలాశయాల నీరు
- పరివాహక ప్రజలను భయానికి గురిచేసేందుకు గేట్లు ఎత్తివేత
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, (నినాదం):** సీఎం రేవంత్‌రెడ్డి పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సీఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరద హెచ్చరికలు ఉన్నా జలాశయాల నుంచి నీరు విడుదల చేయలేదని, ఉద్దేశపూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వదల్లేదని ఆక్షేపించారు. మూసీ ప్రాంత వాసులను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని విమర్శించారు. ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎంజీ బస్టాండ్ ఎందుకు మునిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇకపోతే ఏ వర్గానికి ➢ 2వ పేజిలో..



నినాదం
నిఖార్సైన జర్నలిజం



## శక్తివంతమైన వ్యవస్థగా బిఎస్ఎన్ఎల్

ఆన్‌లైన్‌లో లభ్యమవుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో స్మార్ట్ ఫోన్ వల్ల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయనేది తాను రుజువు చేస్తానని చెప్పారు. ఒక్కసారి 4జీ టెక్నాలజీ వచ్చిన తర్వాత ఏదీ అసాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రతీ పది సంవత్సరాలకు టెక్నాలజీ మారుతూనే ఉంటుందన్నారు. ప్రపం చానికి మనం టెక్నాలజీ అందించే రోజు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఎస్ ఎన్ఎల్ ఈ దేశానికి దశదిశ నిర్దేశిరచే పరిస్థితి వచ్చిందని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందిందని వెల్లడించారు. స్పేస్ సిటీలో టెక్నాలజీస్‌ను ప్రమోట్ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

## మాజీమంత్రి పెద్దిరెడ్డి కుటుంబంపై కక్షసాధింపు

**రాజమండ్రి, (నినాదం):** కక్ష పూరితంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ములాఖత్‌లో మాజీ మంత్రి అమర్నాథ్, విజయనగరం జడ్పీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కలిశారు.. ఆ తర్వాత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని అన్నారు. ఇదే విధంగా ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి కక్ష పూరితంగా ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. కక్ష పూరితంగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడానికి జరిగిన కుట్ర అని ఆరోపించారు. నేరస్తులను బయట విడిచిపెట్టి వారి చెప్పిన పేర్లతో సంబంధం లేని వ్యక్తులను జైల్లో పెడుతున్నారని మండిపడ్డారు. అక్కడ అడ్డా అన్నారు.. ఇక్కడ లిక్కర్ అన్నారు.. ఎందులోనూ అభియోగాలు నిరూపించలేకపోతున్నారని వ్యాఖ్యానించారు అమర్నాథ్.. మరోవైపు, హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటులు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలపై మండిపడ్డారు.. బాలకృష్ణ వ్యాఖ్యలపై చెలరేగిన దుమారాన్ని డైవర్ట్ చేయడానికి మరొక వైసీపీ నాయకుడు ఎవరో ఒకరిని అరెస్ట్ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడిపిస్తున్నాయని దుయ్యబట్టారు.. ఎంపీ మిథున్ రెడ్డికి.. ఉత్తరాంధ్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని అన్నారు. మిథున్ రెడ్డి జైల్లో ధైర్యంగా ఉన్నారని, ఇటు-వంటి కుట్రలు, అక్రమ కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొందామని చెప్తున్నారని అమర్నాథ్ అన్నారు. మిథున్ రెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు సంపూర్ణంగా ఉందని తెలిపారు.

### కుట్రపూరిత చర్యలతోనే

## ఎంజిబిఎస్ మునక

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడ్డదో.. రేవంత్ సర్కార్‌ను నిలదీసి అడిగేందుకే ఈ బాకీ కార్డులకు రూపకల్పన చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకుల నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు, అందరం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లి ఇస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ బాకీ కార్డుల ద్వారా వినూత్న నిరసన కార్యక్రమం, ప్రచారం చేపట్టినట్లు పేర్కొన్నారు. 100 రోజులు కాదు 700 రోజులైనా హామీలు అమలు చేయడం లేదు. వివిధ వర్గాలకు ఎంత బాకీ ఉన్నారో ఇందులో వివరించాం. 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. ఇప్పటి వరకు తులం బంగారం జాడనే లేదు. తొలి కేబినెట్ సమావేశంలోనే దీనిపై హామీ చట్టం తెస్తామన్నారు. కానీ ఆ ఊసే లేదన్నారు కేటీఆర్. అంగ వస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయింది అన్నట్టు పాలన ఉందన్నారు. రైతులకు రైతు బంధు, రుణమాఫీ లేదు. కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, ఆటో అన్నలకు దాదాపు రూ.24 వేలు, మహిళలకు నెలకు రూ.2500.. పె÷-ల్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు నెలకు రూ.4 వేలు, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందన్నారు. చాలా మందికి గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. ఉద్యమకారులకు 250 చ.గజాల స్థలం జాడే లేదు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఊసే లేదు. ఇలా తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పడిన బాకీని తెలుపుతాం. మా మీద కేసులు పెట్టిన భయపడం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## ఎపి శాసనమండలి నిరవధిక వాయిదా

**అమరావతి, (నినాదం):** ఏపీ శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది. అంతకుముందు ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు బిల్లు 2025ను మండలి ఆమోదించింది. న్యాయవిద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రైవేటు వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకర) చట్టం 2025, ఏపీ వర్సిటీల సవరణ బిల్లు2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయభూమి చట్టం 2006 బిల్లు, ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు2025, టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ కలెక్టర్‌గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తుసేవల పన్ను బిల్లు2025కు శాసనమండలి ఆమోదం లభించింది. అనంతరం ఛైర్మన్ మోషేన్ రాజు శాసనమండలిని నివధిక వాయిదా వేశారు.

## ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు- చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీపీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవా(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు- చోరీ ఉందని ఆరోపించారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. ఓటు చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు- చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు- చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు చోరీని అరికట్టాలని కోరారు. ఓటు చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని సూచించారు. బీహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు

ధైర్యం, చతురతతో భారత్ దాడిని తిప్పికొట్టాయంటూ చెప్పుకొచ్చారు. భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపివేయడాన్ని యుద్ధ చర్యగా అభివర్ణించారు. ఆయన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతోందని పేర్కొంది. పాక్ ప్రధాని వ్యాఖ్యలపై భారత దౌత్యవేత్త పేటల్ గ్లహోత్ స్పందిస్తూ.. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెప్పడానికి సిగ్గుపడదు. అయితే, ఏ స్థాయిలోనూ వాస్తవాలను వారి అబద్ధాలు దాచలేవు. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో మునిగిపోయింది. ఉగ్రవాదంపై యుద్ధంలో భాగస్వామిగా నటిస్తూనే.. ఒక దశాబ్దం పాటూ ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించింది' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ ప్రాయోజిత ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ జమ్ము కశ్మీర్‌లో ఊచకోతకు పాల్పడింది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 10న యుద్ధం ముగించాలంటూ పాక్ సైన్యమే భారత్‌ను వేడుకుంది. కానీ వాళ్లు (పాక్‌ను ఉద్దేశిస్తూ) మేము యుద్ధంలో గెలిచాము అంటూ, శాంతిని నెలకొల్పామంటూ చెప్పుకుంటు-న్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన రన్‌వేలు, హ్యాంగర్లను పాక్ విజయంగా భావిస్తే.. దాయాది దేశం దాన్ని ఆస్వాదించొచ్చు. భారత్‌లోని అమాయక పౌరులపై జరిగిన దాడికి పాక్ బాధ్యత వహించాలి. పాక్ నిజంగా శాంతిని కోరుకుంటే.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ఆపి భారత్ కోరుకున్న ఉగ్రవాదులను అప్పగించాలి. అణు బెదిరింపులతో ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని భారత్ ఎప్పటికీ సహించదు. అలాంటి వాటికి తలొగ్గదు' అని పేటల్ గ్లహోత్ స్పష్టం చేశారు. అంతకుముందు ఐరాసలో పాక్ ప్రధాని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేందుకు ట్రంప్ సాహసోపేత చొరవ ప్రశంసనీయమన్నారు. ట్రంప్ చర్యలు, నిర్ణయాలతో దక్షిణాసియాలో పెద్ద ముప్పు తప్పిందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు వివాదాల ముగింపునకు ట్రంప్ నిజాయితీగా కృషి చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఆయన ప్రపంచంలో శాంతి ఉండాలని కోరుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు. ఆయన జోక్యం చేసుకోకపోయి ఉంటే భారత్-పాక్‌ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరిగేదంటూ చెప్పుకొచ్చారు. దక్షిణాసియాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేసిన విశేష కృషికి గాను పాక్.. ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసినట్లు- పాక్ ప్రధాని చెప్పారు. అనంతరం సింధు జలాలు, కశ్మీర్ అంశంపై షరీఫ్ మాట్లాడుతూ.. సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా రద్దు చేసిందని వ్యాఖ్యానించారు. 'సింధు నది జలాల విషయంలో భారత్ తీసుకున్న చర్యలు అంతర్జాతీయ చట్టాల్ని ఉల్లంఘిస్తున్నాయి. ఇది యుద్ధ చర్యతో సమానం. కశ్మీర్ సహా అన్ని వివాదాస్పద అంశాలపై భారత్‌తో సమగ్ర చర్చలకు సిద్ధంగా ఉన్నాం. ఉగ్రవాదాన్ని పాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది' అని తెలిపారు. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్‌తో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# సూపర్ సిక్స్‌లో ఆటో డ్రైవరలకు సాయం

హార్టీకల్చర్‌ను ప్రోత్సహిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక 4.7లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. చిన్న పొరపాటు కూడా జరగకుండా మెగా డీఎస్సీ నిర్వహించాం. యువతకు ఉపాధి కల్పించడం మా ప్రభుత్వానికి టాప్ ప్రియారిటీ. తమిళనాడులో ప్రభుత్వాలు మారినా అమ్మ క్యాంటీన్‌లు విస్తరించారు. కానీ, ఇక్కడ వైకాపా పాలనలో అన్న క్యాంటీన్లను లేకుండా చేశారు. మేం వచ్చాక 204 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. భవిష్య త్తులో అన్న క్యాంటీన్ల సంఖ్య 271కి చేరుతుంది. ప్రతి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం పెట్టాలని చెప్పా. దీపావళి కానుకగా 3లక్షల ఇళ్లు పూర్తి చేసి ఇస్తాం. 2029 లోగా అందరికీ సొంతిల్లు ఉండేలా చూస్తాం. పేదవాళ్లకు ఉచితంగా ఇవ్వాల నేదే మా లక్ష్యం అని చంద్రబాబు వివరించారు. 2014-19 మధ్య కాలంలో అన్న క్యాంటీన్లు పెట్టాం.. తమిళనాడులో అమ్మ క్యాంటీన్లు పెడితే.. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దాన్ని మరింత అభివృద్ధి చేసింది.. కానీ ఏపీలో దౌర్భాగ్యం.. అన్న క్యాంటీన్లను రద్దు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించామని తెలిపారు. ఇప్పుడు 204 అన్న క్యాంటీన్లు ఉన్నాయి.. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా 70 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నా మన్నారు. ఇప్పటి వరకు అన్న క్యాంటీన్ల ద్వారా 5.72 కోట్ల భోజనాలు పెట్టాం.. రూ.104 కోట్ల మేర సబ్సిడీని అందించామని గుర్తు చేశారు.. ప్రతి దేవాలయంలో అన్నదానం కార్యక్రమం చేపడతామన్నారు. రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార పంపిణీ చేపడుతున్నాం... దీని కోసం రూ. 14,070 కోట్లు ఖర్చు పెడుతున్నామని గుర్తు చేశారు. రేషన్ మాఫియాను అరికడుతున్నాం.. రేషన్ డిపోలను పునః ప్రారంభించామన్నారు. యూనివర్శల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ తెచ్చామని సీఎం చంద్ర బాబు తెలిపారు.

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు- విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు- నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు అవసరమని భావించామన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కో ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు చదువుతో పాటు స్కిల్స్ ఉండాలని సూచించారు. నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు- చేసిన 65 ఏటీ-సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

**హైదరాబాద్, (నినాదం):** భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృ తంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు- ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి 10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ఖాత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు-కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.

రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రిటర్నింగ్ వాల్ పడిపోవడంతో ఎంజీబీఎస్‌కు వరద పోటెత్తిందని చెప్పుకొచ్చారు. ఎంజీబీఎస్‌లో డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయని రంగనాథ్ తెలిపారు. ప్రస్తుతం ఎంజీబీఎస్‌లో వరద పరిస్థితి అదుపులోకి వచ్చిందని పేర్కొన్నారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు- చేశామని వివరించారు. వరద తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. మూసీ పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అప్రమత్తం చేశారు.

## వంటింట్లో నూనెల మంట

**న్యూఢిల్లీ, (నినాదం) :**దసరా, దీపావళి వంటి కీలక పండుగల సమయంలో వంట నూనెల ధరలుభారీగా పెరగడం ఆందోళనకు గురి చేసింది. లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 172 రూపాయలకు చేరింది. జిఎస్టీ రేట్లు తగ్గించిన సమయంలో దిగిరావాల్సిన నూనెలు మండుతున్నాయి. ఈ మధ్య కాలంలో 142 వరకు ఉన్న సన్‌ఫ్లవర్ ధర ఏకంగా 30 రూపాయలు పెరిగింది. ఇలా ఒక్కటేమిటి..అన్ని నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. వీటికి తోడు నిత్యం వాడే నూనె ధరలు పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ నెల రోజుల్లో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామాయిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి. నెల రోజుల్లో, ఆవనూనె ధర ఇటు రిటైల్ మార్కెట్‌లో అటు ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్స్‌లో 26 శాతం పెరిగింది. నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో లీటరు ఆవనూనె రూ.139 కి లభించగా, ఇప్పుడు దీని ధర లీటరుకు రూ.230 కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వంటనూనెగా ఉపయోగిస్తారు. ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదల నిజమేనని చెబుతున్నాయి. దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనివల్లే వంటనూనెల దిగుమతులు ఖరీదయ్యాయి. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్నిపెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ నుంచి సోయా వరకు అన్ని రకాల వంటనూనెల ఖరీదయ్యాయి. దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దిగుమతి సుంకాన్ని పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, రేట్ల పెంపు ప్రభావం నేరుగా సామాన్య జనంపై పడింది. నూనెలను ఎక్కువగా వినియోగించే పండుగ సీజన్‌లో, సరైన టైమ్ చూసి సర్కారు దెబ్బకొట్టింది.

## కాఫీ గొడవతో చర్చలకు రాని సమస్యలు

మండలికి వచ్చిన వారు కాఫీ, టీల కోసం దెబ్బలాడటం సిగ్గుచేటంటూ వ్యాఖ్యలు చేశారు. ఇవాళ వైసీపీ కాఫీ, టీ- కోసం చేసిన గొడవ వల్ల మండలిలో ప్రశ్నలే రాకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న ఎస్టీలకు పట్టాలు ఇచ్చే విలువైన ప్రశ్నకు వైసీపీ తమ కాఫీ గోలతో సభ ముందుకు రాకుండా చేశారని ఫైర్ అయ్యారు. వైసీపీ చంపిన చంద్రయ్య కొడుక్కి ఉద్యోగం ఇవ్వటాన్ని తప్పుపట్టటం దుర్మార్గమన్నారు. వివేకా కూతురు సునీతను వైసీపీ వదిలేసినట్లు-గా.. ప్రాణాలు కోల్పోయిన తమ కార్యకర్తల బిడ్డల్ని వదిలేయలేమని స్పష్టం చేశారు. 'వైసీపీ హయాంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు నా హ్యాండ్ బ్యాగ్ మొత్తం తీసి తనిఖీ చేశారు. ఓ మహిళ సభ్యురాలి హ్యాండ్ బ్యాగ్ తనిఖీ చేయటం ప్రోటోకాలా అంటూ గుమ్మడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా,శనివారం కాఫీ విషయంలో మండలిలో రగడ చోటు- చేసుకుంది. అసెంబ్లీకి ఒకలా... మండలిలో ఒకలా కాఫీలు, భోజనాలు ఇస్తున్నారంటూ వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అయితే దీనిపై మంత్రి పయ్యావు మాట్లాడుతూ శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఏం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ సభ్యులు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఆందోళన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఛైర్మన్ మోషేన్ రాజు సభను కాసేపు వాయిదా వేయాల్సి ఉంది.

### మరణించిన వారి

# ఖాతాల క్లెయిమ్

**ముంబయి, (నినాదం):**చనిపోయిన వారి బ్యాంకు ఖాతాలు, లాకర్లకు సంబం ధించిన క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించింది. 15 రోజుల గడువులోగా సెటిల్‌మెంట్ ప్రక్రియ పూర్తవ్వాలని, ఒక వేళ ఆలస్యమైతే నిర్దిష్ట పరిహారాన్ని నామినీలకు ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఆ మేరకు 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెటిల్ మెంట్ ఆఫ్ క్లెయిమ్స్ ఇన్ రెస్పెక్ట్ ఆఫ్ డిసీజ్డ్ కస్టమర్స్ ఆఫ్ బ్యాంక్స్ డైరెక్షన్స్ 2025' కింద సవరించిన నిబంధనలను జారీ చేసింది. వీటిని సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని.. 2026 మార్చి 31 కంటే ఆలస్యం కారాదని తెలిపింది. నామినేషన్ లేదా సర్వైవర్‌షిప్ క్లాజ్‌తో ప్రారంభించిన డిపాజిట్ ఖాతాలకు సంబంధించి, డిపాజిటర్లు మరణించినపుడు నామినీ/సర్వైవర్‌కు వాటిని బదిలీ చేయడం బ్యాంకుల బాధ్యత అని ఆర్‌బీఐ తెలిపింది. నామినీ/సర్వైవర్‌షిప్ క్లాజ్ లేని ఖాతాల విషయంలో క్లెయిముల సెటిల్‌మెం ట్‌కు సరళీకృత ప్రక్రియ అవలంబించాలని స్పష్టం చేసింది. నిర్దిష్ట పరిమితికే ఇది వర్తిస్తుందని వివరించింది. ఖాతాలో సహకార బ్యాంకులకు రూ.5 లక్షలు, ఇతర బ్యాంకులకు రూ.15 లక్షలుగా ఈ పరిమితి ఉంది. ఈ పరిమి తికి మించి మొత్తం ఉంటే వారసత్వ ధ్రువీకరణ పత్రం లేదా చట్టబద్ధ వారస త్వ ధ్రువపత్రం వంటి అదనపు పత్రాలను కోరవచ్చని తెలిపింది. ఆలస్యమైతే ఇదీ పరిహారం: 15 క్యాలెండర్ దినాల్లో క్లెయిమ్ సెటిల్‌మెంట్ చేయకపోతే.. బ్యాంకు ఖాతా విషయంలో 4శాతం వడ్డీ రేటుకు తక్కువ కాకుండా పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. సేఫ్ డిపాజిట్ లాకర్/కస్టడీలోని వస్తువుల విషయంలో.. ఆలస్యమైన ప్రతి రోజుకూ రూ.5000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**తిరుమల, (నినాదం):**రాత్రి 7గంటల వరకు సర్వభూపాల వాహనసేవ నిర్వహించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం కల్పవృక్ష వాహన సేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. 'వైదిక విజ్ఞానం' 'జానపదుల ఆధ్యాత్మికత' 'ఆనంద నిలయం' పుస్తకాలను తిరుమల వేదికగా అందుబాటులోకి తీసుకొచ్చారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి ఆలయంలో డ్రైఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపనతిరుమంజనం శోభాయ మానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్ర మంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. బాదం, పిస్తా, కుంకుమపువ్వు, వట్టివేరు, పసుపు కొమ్ములు, ఎండు ద్రాక్ష, యాలకులు, తులసి, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపనతిరు మంజనంతో సేద తీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు. కంకణభట్టర్ వేణుగోపా లదీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ చిన్నజీయంగార్, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రుధిర, క్షీరాల సాక్షిగా

**తన వాకిళ్లు**
**రామ వాకిళ్లు**
**కావాలనుకుంది కానీ**
తన చూపులు
రాధ చూపులు
కావాలనుకోలేదు.
**తన పలుకులు**
**చిలుక పలుకులు**
**కావాలనుకుంది కానీ**
తన జీవితం
శిధిల పంజరం
కావాలనుకోలేదు.
**ఔను**
**తను సీతవ్వాలనుకుంది**
**కానీ గీత దాటని**
**సీతవ్వాలనుకుంది .**
ఔను
తను రాధవ్వాలనుకుంది
కానీ శ్రీమతి
రాధవ్వాలనుకుంది.
**అంతేకాదు తను**
**అమ్మవ్వాలనుకుంది కూడా**
**కానీ పిండిబొమ్మని చేసి కాదు**
**ప్రాణమున్న బొమ్మని చేసి.**
కారణం తను
రుధిర క్షీరాలు ప్రవహించే
అపురూప బొమ్మ
స్త్రీ బొమ్మ.



**పి. మృదుల**
తెలుగు అధ్యాపకురాలు
ఇబ్రహీంపట్నం, సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల

## స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన
# నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

### పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్



గోదావరిఖని సెప్టెంబర్ (నినాదం) : స్వాతంత్ర సమర యోధుడు, తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని.. మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మిం చా రు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండా లక్ష్మణ, తర్వాత 1967, 1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహించారు. 1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్‌గా, అనంతరం దామోదరం సంజీవయ్య గారి క్యాబినేట్‌లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, శేఖర్, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (ములుగు): (నినాదం):** రాష్ట్రంలో అంగన్వాడి, ఆశా వర్కర్ల సమస్యలను విడతల వారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో గొప్పదని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి మంత్రి ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అంతకు ముందు గిరిజన భవన్ లో ములుగు, మల్లంపల్లి మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలను మూసివేసే అవకాశం ఉందని ప్రచారంలో నిజం లేదని, సీఎం రాష్ట్రంలో అదనంగా పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. నూతన పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టడానికి సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని, అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సిబ్బంది తమ స్వంత పిల్లలుగానే చూసుకోవాలని, ఏకరూప దుస్తులు అందని సిబ్బందికి త్వరలో అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల సభ్యులు విజయవంతంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. సోలార్ ప్లాంట్లు, ఆటోలు, వాహనాలు, బస్సుల కొనుగోలు కోసం బడ్డీలేని రుణాలను అందజేస్తు న్నామని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ప్రతి మహిళా సంఘంలో చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం అంటే భరోసా అని, తోటి సభ్యులు కష్టసుఖాల్లో తోడుంటారని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగాయని అన్నారు. ములుగు నియోజకవర్గంలో రేషన్ ఇప్పటికే అర్హులను గుర్తించి పదివేల కు పైగా రేషన్ కార్డులను పంపిణీ చేశామని, నూతన కార్డులను పంపిణీ చేయడమే కాకుండా వారికి సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్రంలోని పేదలందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటు అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని సీతక్క కోరారు. అనంతరం డి ఎల్ ఆర్ గార్డెన్ లో మహిళలు, గెజిటెడ్ సంఘం ఏర్పాటు చేసిన బతుకమ్మ లతో మహిళల తో కలసి మంత్రి బతుకమ్మ ఆట ఆడారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూఓ తుల రవి, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేనీ, ప్రజా ప్రతినిధులు, సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరక కూపంగా సంక్షేమ హాస్టళ్లు

**- పదేళ్లుగా పట్టించుకోని బిఆర్ఎస్**
**- ఇప్పుడే సమస్యలు అంటూ విమర్శలు**

**హైదరాబాద్:** జ్వరాల భయంతో హాస్టళ్లు వణికిపోతున్నాయి. కల్తీ ఆహారం కూడా కలవర పెడుతోంది. ఇకపోతే హాస్టళ్లలో ఉండేలా పరిస్థితులు లేవని దారుణ పరిస్థితులను కళ్లకు అద్దం పడుతున్నాయి. పదేళ్ల పాటు హాస్టళ్లను సంస్కరించామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నేతలు దీనిపై కళ్లు తెరవాలి. ఇప్పుడే హాస్ళ్లలో సమస్యలు లేవు. అయితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరవాత వీటిని సంస్కరించలేదు. వాటి మానాన వాటిని వదిలేశా రు. ఆర్భాటపు ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టారు. సన్న బియ్యం సరఫరా పేరుతో కొన్ని రోజులు ఆర్భాటం చేశారు. అయితే సమస్యలన్నిం టికి ..ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కారణమంటూ చేస్తున్న విమర్శలు వారి కుసంస్కారానికి నిదర్శనంగా చూడాలి. అన్ని రంగాలను విస్మరించినట్లుగానే వసతి గృహాలను కూడా పదేళ్లుగా పక్కన పెట్టేశారు. హాస్టళ్లలో వసతులు, పరిస్థితులు బాగులేక విద్యార్థులు ఇంటిబాట పడుతు న్నారు. ఇటీవలకాలంలో హాస్టళ్లలో విద్యార్థులు మృతి చెందడం అధికారు లు, ప్రజాప్రతినిధులను కలవరానికి గురిచేస్తోంది. సీజనల్ వ్యాధుల ముప్పును తప్పించుకునేందుకు పలుచోట్ల వైద్యశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో అదుపులోకి రావడంలేదు. హాస్టళ్లలో కొన్నిచోట్ల మురుగునీరు పారుతోంది. మరికొన్ని చోట్ల డంప్‌యార్డులు, పారిశుధ్య సమస్య, ఇతర ఇబ్బందులుంటున్నాయి. ఇటీవల వర్షాలతో ఒక్కసారిగా దోమలు, ఈగలు ప్రబలడంతో జ్వరాల మోత మోగుతోంది. తలనొప్పి, కడుపునొప్పి, జ్వరం, జలుబు, దగ్గు, బాడీ పెయిన్స్, అలసట తదితరసమస్యలతోనే విద్యార్థులు బాధపడుతున్నారు. గిరిజన, సాంఘిక సంక్షేమ, మైనార్టీ, ఎంజేపీ, కస్తూర్బా, ఆదర్శ, జూనియర్, డిగ్రీ కళాశాలలతోపాటు ఇతర అన్ని గురుకులాల్లో అనేక ఇబ్బందులు ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఈ విద్యాసంస్థల్లో వేలాది మంది విద్యార్థులు చదువుకుం టున్నారు. వీరిలో అనేకమంది సీజనల్‌వ్యాధులబా రిన పడుతున్నా యంత్రాంగం ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు. హాస్టళ్లలో సిబ్బంది విద్యార్థులకు మెనూప్రకారం భోజనం పెట్టకపోవడం శాపంగా మారుతోంది. కొన్నిచోట్ల కలుషిత ఆహారం వల్ల విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు. కుళ్లిపోయిన కోడిగుడ్లు, నాణ్యతలేని ఆహారం అందిస్తూ అందిన కాడికి దోచుకుంటు న్నారు. సంబంధిత ఆహార సరఫరా కాంట్రాక్టర్లు, సిబ్బంది మిలాఖత్ కావడం అధికారులు పట్టించుకోక పోవడంతో ఇష్టారాజ్యంగా తయారైంది. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలని వైద్యులు సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల వివిధ రకాల సీజన ల్ వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉందన్నారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# ప్రజలను ఏమార్చిన కాంగ్రెస్ పార్టీ

**హైదరాబాద్:** మార్పు మార్పు అని ప్రజలని ఏమార్చడం తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ గ్యారెంటీ- కార్డులను ప్రతి ఇంటికి పంచారని, నేడు బాకీ కార్డులను తాము అదే ఇండ్లకు పంచుతామని పేర్కొన్నారు. ఎన్నికల ముందు రజినీకాంత్ లాగా మాట్లాడి, ఎన్నికల తర్వాత గజినీకాంత్ లాగా రేవంత్ రెడ్డి మారిపోయారని ఎద్దేవా చేశారు. కెటిఆర్ తదితరులతో కలసి తెలంగాణ భవన్‌లో బాకీ కార్డులు విడుదల సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ఇండ్ల ముందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ప్రజలు నిలదీయాలని సూచించారు. జయసూర్య రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అయ్యారని హరీష్ రావు చురకలంటించారు. బిఆర్ఎస్ ప్రారంభించిన వాటికి సిఎం రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కెసిఆర్ అమలు చేసిన పథకాలకు కటింగ్ చేస్తున్నారని, అయితే రిబ్బన్ కటింగ్ లేదంటే సంక్షేమ పథకాలకు కటింగ్ అవుతుందని ఎద్దేవా చేశారు. ఎంతసేపూ అక్రమ కేసులతో ప్రభుత్వాన్ని నడపలేవని రేవంత్ కు చురకలంటించారు. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంకలో ప్రజలు తిరగబడ్డరని, రేవంత్ ప్రభుత్వానికి కాలం దగ్గర పడుతుందని హెచ్చరించారు. ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయని, బాకీ కార్డుతో అప్పుడు ప్రజలు మిమ్మల్ని గల్లా పట్టుకొని అడుగుతారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రశ్నిస్తామన్నారు. తాము ప్రశ్నిస్తే తమపై కేసులు పెడుతున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క బాండు పేపర్‌పై సంతకాలు పెట్టి ఎన్నికల హామీలు ఇచ్చారని.. కానీ ఎన్నికల హామీలపై ఇప్పుడెందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ బకాయి కార్డులను ఇంటింటికీ పంచుతామని చెప్పుకొచ్చారు. బాకీ కార్డు చూపించి ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ప్రభుత్వ ఉద్యోగులు, ఆటో కార్మికులు, వ్యవసాయ కార్మికులు సైతం మోసపోయారని విమర్శించారు. ఆరు గ్యారెంటీ-లపై తెలంగాణ అసెంబ్లీలో చర్చిదామంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిపోయారని దెప్పిపొడిచారు. మార్పు మార్పు అంటూ ప్రజలను రేవంత్‌రెడ్డి ఏమార్చారని విమర్శించారు. ఎన్నికల ముందు గల్లీ గల్లీ తిరిగిన గాంధీలు.. ఇప్పుడు ఎక్కడ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలు ప్రశ్నిస్తారని గాంధీలు హైదరాబాద్‌కు రాకుండా ముఖం చాటేశారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

# తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

**- నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్**
**- హోంశాఖ ప్రత్యేకకార్యదర్శిగా సివి ఆనంద్**
**- ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం**

**హైదరాబాద్:** తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## 75 ఏళ్లునిండిన వారంతా
# పదవులకు దూరం

**- పార్టీ పదవి నుంచి తప్పుకున్న నారాయణ**
**- సిపిలో కీలకంగా వ్యవహరించిన నారాయణ**

హైదరాబాద్: సీపీఐ నారాయణ పార్టీలోని కీలక పదవుల నుంచి తప్పుకున్నారు. గత కొన్ని ఏళ్లుగా సీపీఐ జాతీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న నారాయణ తన పదవి నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. పంజాబ్- చండీగఢ్‌లో జరిగిన 25వ సీపీఐ మహాసభల్లో కీలక నిర్ణయాలు జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాను మినహాయించి, 75 ఏళ్లు నిండిన వాళ్లందరినీ తప్పించాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్త వాళ్లకు అవకాశాలు ఇవ్వడం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాలనే అంశాలపై గతంలో విజయవాడలో జరిగిన పార్టీ మహా సభల్లోనే ప్రధానంగా చర్చ జరిగింది. అమలులో కొంత ఆలస్యమైనా మొత్తానికి పంజాబ్ లో జరిగిన మహా సభల్లో కచ్చితంగా అమలు చేయాలని కామ్రేడ్లు అనుకున్నారు. దానికి అనుగుణంగానే 75 ఏళ్లు నిండిన వాళ్లందరినీ కీలక పదవుల నుంచి తప్పించారు. సాధారణంగా జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్రా కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు అందరూ పార్టీకి సంబంధించినటు-వంటి భవిష్యత్తు కార్యాచరణపై, రాజకీయ అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారు. అయితే, బయటి రాజకీయాలు కాకుండా పార్టీలో అంతర్గతంగా తలెత్తే సమస్యలను, వాటిని పరిష్కరించే పని కంట్రోల్ కమిషన్ చూస్తుంది. కంట్రోల్ కమిషన్ కు చైర్మన్, సెక్రెటరీ ఉంటారు. మొత్తం 9 మంది సభ్యులు ఈ కమిషన్ లో ఉంటారు. తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నారాయణ ఇక క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటారు. నారాయణ ప్రజా పోరాటాలతోనే కాదు, తన మాటల తూటాలతోను ప్రజల్లో, పత్రికల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. సీపీఐ నారాయణ, చికెన్ నారాయణ, అంతేకాదు ఇతర పార్టీలు నారాయణకు ఎన్నో బిరుదులు ఇచ్చాయి. ఎన్నో విమర్శలు కూడా చేశారు. కొన్నిసార్లు అయితే నోరు పారేసుకునే నారాయణ అని కూడా అతడ్ని కామెంట్ చేశారు. అయితే, సీపీఐ నారాయణ మాత్రం ఎప్పుడు తన శైలి మార్చుకోలేదు. ప్రజా సమస్యలపై, ప్రభుత్వాలపై తన మాటల తూటాలతో పేలుస్తూనే ఉండేవాడు. జాతీయ స్థాయిలో గత కొంతకాలంగా పని చేస్తున్న నారాయణ దేశవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్న ఎక్కడ ఉన్నా సరే, ప్రతిరోజు కీలక అంశాలపై స్పందిస్తూనే ఉంటారు. అంతెందుకు ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు, గవర్నర్లు, రాష్ట్రపతులు ఇలా ఎవరిని సీపీఐ నారాయణ వదల్లేదు.

NEOGROWTH
మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U51504MH1993PTC251544
స్వాధీనత ప్రకటన - (స్థిరాస్తి కొరకు)
తేది: 28.09.2025

IN THE COURT OF THE HON'BLE
IV ADDL SENIOR CIVIL JUDGE
RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR

O.S.No. 604 of 2025

**Between:**
1.Dhulipala Krishnaveni, D/o. Sitaramanjaneya Sastry Dhulipala,W/o. P. Srinivasa, Age : 52 years, Occ: House wife, R/o.#33,vasanth Vallabha near 1st Block, Cavery Pipeline Road, VTC: Vasanthpura, PO: Subramanyapura, Bangalore south, Bangalore Distric, Karnataka-560061.
2.Praveena Dhulipala, D/o. Sitaramanjaneya Sastry Dhulipala, Age : 48 years,Occ: Hosue Wife, R/o. Plot No.57, Road No.5, Phase-1, Janapriya Nagar, Near Ganesh Temple, Miyapur, Hyderabad, Telangana-500049.
**...Plaintiffs**
**AND**
1. The Tahsildar-Hayathnagar Mandal, Office at Hayathnagar, R R Dist.
2.To Whom So Ever It May Concern
**...Defendants**

Take notice that the Plaintiffs filed the above suit for declaration declaring them as the Legal heirs and successors of deceased Dhuliplala Annapurna who died on 27-04-2025 and the said case is stands posted to 15-10-2025. If any person or persons having any objections or claims they may appear on 15-10-2025 at 10:30 a.m. either in person or through Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

**SCHEDULE OF PROPERTY**
All that the Plot No. 25, admeasuring 233 Sq.Yards, or 194.81 Sq.Meters. in Survey No.1, part situated at Kalvancha Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, under Kuntloor Gram Pan chayat, Registration Sub-District, Hydera bad East and bounded by:
NORTH: Plot No.24, of Donor's ; SOUTH: Neighbours land ; EAST: Plot No. 30; WEST: 25' wide Road ;

**( BY ORDER OF COURT)**
**S. YADAGIRI**
ADVOCATE
Plot No. 283/A, Prashanthnagar, Vanasthalipuram, R.R. District.
Cell : 6303435643

In the Court of the 2nd Addl. Senior Civil Judge:Medchal-Malkajgiri District, At: Kushaiguda.

O.S. NO. 624 OF 2025

Between:
1.Tadaka Om Prakash, S/o. Late Tadaka Mallaiah,
2.Tadaka Murali Mohan, S/o. Late Tadaka Mallaiah,
3.Tadaka Surya Prakash, S/o. Late Tadaka Mallaiah **... Plaintiffs**
**AND**
1.Smt. Dhana Laxmi alias Uma, W/o. V. Surendar,,# 11-9-180, Road No. 4, Laxmi Nagar Colony, Kothapet, Saroor Nagar, R R District, Hyderabad-
2. All Concerned;
3.The Tahsildar, Mandal Revenue Officer, Keesara, M-M District
**....Defendants**

To,
All Concerned;
Whereas, the Plaintiffs have instituted the Suit for Declaration of Legal heirs and Successors with respect to the Suit Schedule Propertyopen Plot bearing No. 788, admeasuring 200 Square Yards or equivalent to 167.2 Square Meters in Survey Nos. 167, 168, and 188, in Bhavana Rushi Co-operative Housing Society Limited, situated at Weaver's Colony, Bhavana Nagar, under Kapra Municipality, Keesara Mandal, Medchal-Malkajgiri District; and bounded on:
NORTH :Plot No. 787,SOUTH :Plot No. 789, EAST:Part of the Plot Nos. 1454/N & 1454/M,WEST :33' wide Road,and the same has been posted to 08/10/2025for your appearance before this Hon'ble Court at 10:30 A.M either in person or by a pleader, and you are further hereby directed to file a Written Statement within 30 days from the date of this publication; in default of your appearance and to file your Written Statement, the Suit will be heard and determined in your absence.

**// By order of the Court //**
**PUNNA RAVI, ADVOCATE**
#11-9-101,Laxmi Nagar Colony, Road No.1, Kothapet, Hyderabad-500 102. Cell: 9959910949

NEOGROWTH
మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్
400059. T: 91 22 4021 5000 www.neogrowth.in CIN: U51504MH1993PTC251544

| క్ర. సం. | | బకాయి మొత్తం | | |
|---|---|---|---|---|
| 1. | Loan Account/App ID - 1176531 | | 24.09.2024 / 23.12.2024 | Rs. 35,95,500/- ; Rs. 3,59,550/- |
| 2. | Loan Account/App ID : 1171986 & 1173421 | 28.08.2023 | 26.08.2023 / 28.08.2025 | Rs. 35,42,900/- ; Rs. 3,54,291/- |

తేది: 27.09.2025
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ
అధీకృత అధికారి
మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్

## కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి తరానికి ఆదర్శం

### బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (నినాదం) :** కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ జంక్షన్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన తెలంగాణ జాతిపిత అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నేటి యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, ఉపాధ్యక్షులు యు. విజయ్ కుమార్, కోశాధికారి డి రాజు, బిసిటియు నాయకులు దేవదాసు, సుమన్, వరప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రాజ నరేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షనీయం

### ఓబీసీ జిల్లా అధ్యక్షుడు,రవాణా అథారిటీ మెంబర్ డి.రాజా నరేందర్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న తపనకు నిదర్శనమని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు,రవాణా అథారిటీ మెంబర్ డి.రాజా నరేందర్ గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసేందుకు కృషి చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల వారిని రాజకీయ,విద్య,ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని, రాజకీయ,సాంకేతిక,న్యాయ పరమైన,రాజ్యాంగ పరమైన అన్ని రకాల చర్యలు తీసుకొని ఇప్పుడు జీవో ఇచ్చిందన్నారు. దేశంలో ఒక పకడ్బందీగా, కులగణన చేపట్టి బీసీ కమిషన్ వేసి అన్ని రకాలుగా సాంకేతికంగా సమాచారాన్ని సేకరించి రిజర్వేషన్లు అమలు చేసేందుకు జీవో ఇచ్చిందన్నారు. అగ్రవర్ణమైన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి వర్గం, బిసి రిజర్వేషన్లు అమలు కోసం టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అహర్నిశలు కృషి చేసారని తెలిపారు.బిసి సమాజం పక్షాన,కాంగ్రెస్ పార్టీ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## యస్.బి.ఐ.టి. కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 27(నినాదం):** తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నమైన బతుకమ్మ పండుగను యస్.బి.ఐ.టి. కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ, బతుకమ్మ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఊరు వాడలలో చిన్నా పెద్దా తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటారని తెలిపారు.పండుగను పురస్కరించుకొని విద్యార్థుల కోసం సాంప్రదాయ వస్త్రాదారణ పోటీలు, బతుకమ్మల పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు.కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ, బతుకమ్మ తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పేర్లతో జరుపుకుంటారని, వాటికి చరిత్రతో పాటు శాస్త్రీయ కోణమూ ఉన్నదని చెప్పారు. జాయింట్ సెక్రటరీ గుండాల కవిత మాట్లాడుతూ, ఇటువంటి వేడుకలు భావితరాలకు సాంప్రదాయాలను పరిచయం చేస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్ డా. జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ, టెక్నాలజీ వేగంగా పెరుగుతున్న ఈ రోజులలో పండుగలు మన విలువలను గుర్తు చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో కళాశాల ఆవరణను హోరెత్తించారు. అనంతరం మహిళా అధ్యాపకులను బహుమతులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, మహిళా అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యమే భవిష్యత్

### ముఖ్యమంత్రి ప్రారంభించిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్27:(నినాదం):** మనకు మంచి నైపుణ్యం ఉంటే ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏటిసి కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించిన కార్యక్రమంలో ఖమ్మం ఐటిఐ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏటిసి ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మంచి శుభవార్త చెప్పారని, వచ్చే సంవత్సరం నుంచి ఏటిసి లలో చేరిన ప్రతి విద్యార్థికి నెలకు 2వేలరూపాయలు స్టైపెండ్ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత ఏ.టి.సి. కేంద్రం ద్వారా అందించే నైపుణ్య కోర్సులు, అందుబాటులో ఉన్న పరికరాలు ప్రపంచ స్థాయి పోటీ పడేలా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఐటిఐ -ఏటిసి కోర్సుల పట్ల ఏవైనా అపోహలు ఉంటే తొలగించాలని, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా కోర్సులను డిజైన్ చేశామని అన్నారు.ఏ.టి.సి. కోర్సులను పక్కాగా నేర్చుకొని మన నైపుణ్యాలను పెంచుకుంటే నెలకు రెండు నుంచి మూడు లక్షల రూపాయల వరకు కూడా భవిష్యత్తులో సంపాదించే అవకాశం లభిస్తుందని, మంచి స్కిల్ ఉన్న వర్కర్ల కోసం పరిశ్రమలు ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.మనకు ఉన్న స్కిల్ ఆధారంగానే భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. మన దేశంలో ఉత్పత్తి రంగం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుందని, నైపుణ్యం కలిగిన వర్కర్ల డిమాండ్ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో దేశంలో చాలా వరకు ఎలక్ట్రిక్ వాహనాలు మాత్రమే అందుబాటులో ఉంటాయని, అటువంటి వాహనాల మెకానిక్స్ పై నైపుణ్య శిక్షణ ఒక కోర్సు ద్వారా అందిస్తున్నామని అన్నారు. మనం డిగ్నిటీ ఆఫ్ లేబర్ను గౌరవించాలని, నైపుణ్యం ఉపయోగించి చేసే ఏ పని తక్కువ కాదని అన్నారు. ప్రస్తుతం చైనా నుంచి ప్రపంచానికి ఎక్కువగా ఉత్పత్తి పరికరాలు ఎగుమతి అవుతున్నాయని, మన దగ్గర కూడా ఉత్పత్తి రంగంలో నైపుణ్య శిక్షణ పెరిగితే డిమాండ్ లభించే మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. నైపుణ్య కోర్సులు ముగిసిన తరువాత ఉపాధిలో చేరే సమయంలో ఎప్పుడు మొదట జీతం గురించి ఆలోచించ వద్దని, ఒక కంపెనీలో చేరి మన నైపుణ్యాలను ప్రదర్శించి బాగా పనిచేస్తే దశల వారీగా మన ఎదుగుదల ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మంచి కెరియర్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎప్పుడు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఇంటర్ తర్వాత బిట్స్ పిలాని కాలేజ్ లో సీటు వచ్చినప్పుడు ఎందుకు దూరం పోవాలని ఆలోచిస్తే నేడు కలెక్టర్ అయ్యేవాడిని కాదని అన్నారు. మనం చేసిన నైపుణ్య కోర్సులకు అనుసంధానంగా మరింత పరిజ్ఞానం పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. విజ్ఞానం ఎక్కడి నుంచి దొరికిన తెలుసుకోవాలని, కళాశాలలో చెప్పిన దానికి అదనంగా మన వంతు ప్రయత్నంగా విజ్ఞానంపొందేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, కార్మిక సహాయ కమీషనర్ కృష్ణవేణి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, శిక్షకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరగని పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్27:(నినాదం):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద వెనకబడినతరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో అనేక గొప్ప కార్యక్రమాలు చేసి మనకు మార్గదర్శకంగానిలిచినమహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, దేశ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో సైతం కొండా లక్ష్మణ్ బాపూజీ పాల్గొన్నారని, 3 గొప్ప ఉద్యమాలలో పాల్గొన్న గొప్ప చరిత్ర ఆయనకు ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం స్వరాష్ట్రంగా ఆవిర్భవించి ప్రగతిపయనంలో కొనసాగుతుండడంతో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆత్మకు శాంతిచేకూరుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, వారు చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతంగాఅమలుచేయాలని అన్నారు.అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, పద్మశాలి కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు చిలకమర్రి శ్రీనివాసబాబు, బొమ్మరాజేశ్వర రావు, జిల్లా లక్ష్మీనారాయణ, పెండెం జనార్ధన్, వెలిగేటి చంద్ర మోహన్, బండారు శ్రీను, దుస్సా సత్యనారాయణ, కోరుపల్లి సత్యనారాయణ, పులిపాటి సంపత్ కుమార్, చందా వీరభద్రం, గడ్డ సునీత, వింజమూరి సంధ్యారాణి, గజ్జెల్లి వెంకన్న, తాటి వెంకటేశ్వర్లు, లింగనబోయిన పుల్లారావు, మోడెపల్లి కృష్ణమాచారి, కత్తి నెహ్రూ గౌడ్, పెళ్లూరి విజయ్ కుమార్, కమర్తపు గోపాలరావు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోకుదెబ్బ నాయకుల నియామకం..



**ఖమ్మం, సెప్టెంబర్ 27(నినాదం):** మీకు దెబ్బ సంగంకు నియమించబడ్డ నాయకులను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని లో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ఖమ్మం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన దావా ముత్యాల రావు గౌడ్ ని, మోకుదెబ్బ (అనుబంధం) తెలంగాణ గౌడ మహిళ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలుగా ముదిగొండ మండలం వల్లబి గ్రామానికి చెందిన వట్టికూటి ఉమాదేవిని, ఇదే గ్రామానికి చెందిన బెల్లంకొండ చిన్న భాస్కర్ గౌడ్‌ను జిల్లా ప్రచార కార్యదర్శిగా, ముదిగొండ మండలం కమలాపురం గ్రామానికి చెందిన పోలంపల్లి నాగరాజ్ గౌడ్ జిల్లా ప్రచార కార్యదర్శిగా, ఖమ్మం పట్టణంలోని వైస్సార్ కాలోనికి చెందిన బాలబోయిన వీర బాబు గౌడ్ గారిని మోకుదెబ్బ (అనుబంధ యువజన సంఘం) తెలంగాణ గౌడ యువజన సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కమిటీ నియమించడం జరిగింది. నూతనంగా నియమించిన నాయకులకు నియామక పత్రాలను మోకుదెబ్బ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరావు గౌడ్, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ అమరాగాని వెంకన్న గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తో లుపునూరి దానయ్య గౌడ్ టీజీయ్స్ రాష్ట్ర అధ్యక్షులు పంది రాజు గౌడ్, జిల్లా నాయకులు గడ్డం ఉపేందర్ గౌడ్, గుణగంటి రామారావు గౌడ్, కందాల వీరేందర్ గౌడ్,తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ పాల్గొని నియామక పత్రాలు అందజేసి వారిని పూల మాలలు శాలువాలతో గనంఘా ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.

## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు


### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (నినాదం) :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను శనివారం హైదరాబాద్ లోని మల్లెపల్లి ఏ.టీ.సీ సెంటర్ నుండి మంత్రులు జి.వివేక్ వెంకటస్వామి, డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా లాంచనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఏటీసీ కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రారంభించారు. ఏటీసీ కేంద్రాలలో వివిధ కోర్సులలో శిక్షణ అందించేందుకు వీలుగా నెలకొల్పిన ఆధునిక యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సరికొత్త సాంకేతికత అంశాలతో యువతలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. అదే సమయంలో పారిశ్రామిక అవసరాలకు నైపుణ్యం కలిగిన అభ్యర్థులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లాలోని బోధన్, కమ్మర్పల్లి, భీంగల్, నిజామాబాద్ లలో ఐదు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఒక్కో ఏ.టీ.సీ సెంటర్ కు రూ. 4.70 కోట్ల నిధులను ఖర్చు చేశారని వివరించారు. మొదటి ఏడాది ఆరు కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతోందని, క్రమక్రమంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మరిన్ని ఆధునిక కోర్సులలో శిక్షణ అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. ఈ అవకాశాన్ని యువతీ, యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏ.టీ.సీ కేంద్రాల ప్రిన్సిపాల్స్, ఇన్ స్ట్రక్టర్లు, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### ఏఐటియుసి రాష్ట్ర రెండవ మహాసభలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (నినాదం) :** ప్రతి కార్మికుడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ వారి హక్కులను కాపాడడానికి ఎంతో కృషి చేస్తుందని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ, దడువాయి, చాట, స్వీపర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెండవ మహాసభల సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని కార్మికులకు అండగా ఉంటామన్నారు. గత పదేళ్లలో మార్కెట్ యార్డ్ ఉందా లేదా అన్నట్టుగా ఉండేదని, రైతు బిడ్డను మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మార్కెట్ కళకళలాడుతుందన్నారు. మార్కెట్ యార్డ్ కార్మికులకు అండగా మేముంటామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. 130 మందికి ఇల్లు లేవని నా దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఇండ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులైన అందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా ఏర్పాటు చేస్తామన్నారు. 65 సంవత్సరాల పెంపు ఈఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్ ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారికి లక్ష రూపాయలు ఇచ్చేలా చూస్తామన్నారు. సిపిఐ మిత్ర పక్ష పార్టీ అని తప్పకుండా కార్మిక, కర్షకులకు అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్మిక కర్షక పార్టీ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. 200 కోట్ల మహిళలు బస్సులలో ప్రయాణించారని, 6800 కోట్లు మహిళలకు మిగిలిపోయాని గుర్తు చేశారు. సమస్యలు అన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసేలా చూస్తామన్నారు.ఆసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం విద్యా, వైద్యం, పెన్షన్ తో పాటు గుడు కల్పించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ల సంఘం అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ లో కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ,ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పిస్తామన్నారు.గతంలో పరిపాలన చేసిన ప్రభుత్వం కార్మికుల పట్ల చిన్న చూపు చూసారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మార్కెట్ లో లైసెన్సులు రెన్యువల్ చేయడం జరిగిందన్నారు. వ్యాపారస్తులను కొంత ఇబ్బంది పెట్టిన గాని కార్మికులను మాత్రం ఏనాడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలతో పాటు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సహాయ సహకారాలతో మార్కెట్ అభివృద్ధి కి నా వంతు కృషి చేస్తానని అన్నారు. మార్కెట్ యార్డు లో రైతులకు, కార్మికుల కోసం ఉచిత భోజన క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి సిపిఐ ఎమ్మెల్యే, రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబ శివ రావు, మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మునీశ్వర్, ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి విలాస్, వరంగల్ మార్కెట్ యార్డ్ యూనియన్ అధ్యక్షులు రమేష్, జనగామ జిల్లా మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు శివాజీ వేణుమామల, మార్కెట్ అధ్యక్షులు కృష్ణ జనగామ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు యాకూబ్,నిజామాబాద్ జిల్లా హమాలీ యునియన్ అధ్యక్షులు పరుశురాం, జిల్లా దడువాయి యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస గౌడ్, జిల్లా గుమస్తా అధ్యక్షులు బాలాంజనేయులు, ప్రధాన కార్యదర్శి గట్ల శ్రీనివాస్ ,కూరగాయ వర్తకుల సంఘం అధ్యక్షులు కోబులింగం, హమాలి కార్యదర్శి శ్రీహరి, చాటా వర్కర్ యునియన్ అధ్యక్షురాలు అనసూయ, కూరగాయల వార్తకుల సంఘం ప్రధాన కార్యదర్శి కండ్లకోయ ప్రసాద్, వ్యవసాయ మర్చంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కమల్ కిషోర్ ఇనాని, మల్లేష్, స్వరూప రాణి, వివిధ జిల్లాలకు చెందిన మార్కెట్ యార్డ్ వర్కర్ మహిళలు ,పురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు సమిష్టిగా కృషి చేద్దాం

### సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య



**ఖమ్మం, సెప్టెంబర్ 27(నినాదం):** ఖమ్మం జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఫండ్స్ నిధులు సాధించకోవాలంటే మనం ఐక్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో మన జనాభా లెక్కల కోసం ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల సభ్యత్వం నమోదు చేయాలి కాబట్టి రాష్ట్ర కమిటీ సభ్యులు గా కొంత మంది సభ్యులను ఎంపిక చేయడం జరిగింది స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా. శెట్టి రంగారావు పటేల్ ని ఎంపిక చేయడం జరిగింది స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి దేవేందర్ పటేల్ స్టేట్ సెక్రటరీ గోవిందు శ్రీనువాసు రావు రాష్ట్ర సహాయ కార్యదర్శి సూరంశెట్టి కిషోర్ పటేల్ స్టేట్ ఆర్గనేజింగ్ సెక్రటరీ వేముల కృష్ణ ప్రసాద్ పటేల్ గార్లు అందరికి నియామక పత్రాలు కొండ దేవయ్య పటేల్ గారు అందజేశారు వారు మాట్లాడూతు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనాభా లెక్కల సేకరణ కోసం పది వేల మందికి సభ్యత్వం కోసం బుక్స్ నూతన కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమం కొత్త సీత రాములు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్స్ పొదిల రవికుమార్, కనకం జనార్ధన్, కనిశెట్టి నర్సయ్య, సూరంశెట్టి నాగభూషణం, కార్పొరేటర్లు రాపర్తి శరత్, చామకూరి వెంకట నారాయణ,మదూరి పూర్ణ, మదూరి సైదారావు, చెరుకూరి పూర్ణ, జివివిఎల్ నాగేశ్వరరావు, చౌడం నరసింహారావు, విప్లవ్ కుమార్, నరాల నరేష్, తాళ్ళూరి సోమయ్య, మాదంశెట్టి హనుమంత రావు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, సూరయ్య, ఆర్ కె నాయుడు మరియు జయప్రకాశ్ పటేల్స్ అందరు పాల్గొన్నారు.

## ఏటిసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే






**మణుగూరు సెప్టెంబర్ 27 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ముత్యాలమ్మ నగర్ ఐటిఐ కాలేజ్ ప్రాంగణంలో నిర్మించినటువంటి ఏటీసీ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవనాన్ని, మరియు ఎక్విప్మెంట్లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... రాష్ట్ర ప్రభుత్వము ఐపీఎల్ కు అనుబంధంగా ఏటీసీలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను మంజూరు చేసి పనులు పూర్తి చేసినందుకు ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టిటిఎల్) తో కలిసి తొలి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏటిసిని రాష్ట్రంలో నెలకొల్పారని ఆయన పేర్కొన్నారు. ప్రవేశాలు పొందే నిరుద్యోగి యువకులు కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని ఆయన అన్నారు. దీనికి కేవలం పదో తరగతి విద్యా అర్హతఉంటే చాలని తద్వారా నిష్ణా తులతో బోధన టాటా టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వము ఒప్పందం చేసుకుందని ఆయన తెలిపారు. ఈ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు ఆ సంస్థ సిబ్బంది ట్రైనింగ్ అందిస్తారని ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు ల్యాబులను నెలకొల్పారు అని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఇందులో బోధన ఉంటుందని ఏటీసీలో చేరిన వారికి ఉద్యోగం స్వయం ఉపాధి పొందేలా శిక్షణ అందిస్తారని ఆయన పేర్కొన్నారు. ఏడాది కోర్సులు ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నీషియన్ మ్యానుఫ్యాక్చరింగ్,ప్రాసెస్ కంట్రోలర్ అండ్ ఆటోమేషన్ ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్ మరియు రెండేళ్ల వ్యవధి కోర్సులు అడ్వాన్స్డ్ సిఎంసి మెకానిక్ టెక్నికల్ బేసిక్ డిజైన్ అండ్ వర్చువల్ కోర్సులు ఉంటాయని ఆయన తెలిపారు. అదే కాక వెరిఫైయర్ మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ వెహికల్ పరిశ్రమ ఆధారిత కోర్సులు సాంప్రదాయ ఐటిఐ కోర్సులు కన్నా ఏటీసీల్లో పరిశ్రమ4.0 ఆధారిత కోర్సులకు డిమాండ్ ఎక్కువగా ఉంటున్నట్లు ఉపాధి కల్పన శాఖ అధికారులు కూడా వెల్లడిస్తున్నట్లు అని తెలిపారు. ఇందులో రెండు మూడేళ్ల చేసేటటువంటి కోర్సులు ఉన్నాయని ఇండస్ట్రియల్ రోబోటిక్స్ బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెల్ఫేర్ మెకానికల్ తదితర కోర్సులు ఇమిడి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించిందని, తద్వారా యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో రెండేళ్లు శిక్షణ పూర్తి చేసిన యువకులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ఇప్పటికే 19 ప్రముఖ సంస్థలు ఆసక్తికరంగా ఉన్నాయని అని వెల్లడించారు. ఇందులో శిక్షణ పొందుతున్న ఉన్నటువంటి 172 మంది విద్యార్థిని విద్యార్థులు ఆసక్తికరంగా చదువుకొని ఉన్నత ఫలితాలు సాధించి ఉన్నత ఉద్యోగాలను పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి కాలేజ్ ప్రిన్సిపాల్ జి రాజు, డిటి రామారావు, లేబర్ ఆఫీసర్ రాజు, టీజీఐ ఐ సి ఏ శివకుమార్, ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 29న మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 2కె వాక్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (నినాదం):** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపుకునే వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నిజామాబాద్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 2కె వాక్ కార్యక్రమం సెప్టెంబర్ 29న సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సదానంద రెడ్డి, డాక్టర్ సందీప్ రావు, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ జగదీష్ చంద్రబోస్, డాక్టర్ వరిస్ అలీ మాట్లాడుతూ "గుండె జబ్బులు నేటి సమాజంలో వేగంగా పెరుగుతున్నాయన్నారు. క్రమం తప్పని వ్యాయామం, సమతుల ఆహారం, ఆరోగ్య పరీక్షల ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చున్నారు. ప్రజల్లో గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ వాక్ రుక్మిణి చాంబర్స్, వినాయక్ నగర్ మీదుగా ఎన్టీఆర్ చౌరస్తా వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు డీసీపీ బస్వరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.మెడికవర్ ఆస్పత్రి తరఫున ప్రజలందరినీ ఈ 2కె వాక్ లో పాల్గొని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని ఆహ్వానించారు.అలాగే ఈ సందర్భంగా సాధారణంగా ?5000 విలువ గల కార్డియాలజీ ప్యాకేజీని కేవలం ?999/ కి అందిస్తున్నట్టు ప్రకటించారు.ప్రతి ఒక్కరూ ఈ ప్యాకేజీని తప్పక వినియోగించుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

# శక్తివంతమైన వ్యవస్థగా బీఎస్ఎన్ఎల్

**మోడీ దూరదృష్టితో అనేక సంస్కరణలు**

**ఆవిష్కరణలకు ఇది అనుకూల సమయం**

**టెక్నాలజీ ప్రమోషన్‌లో తాను ముందుంటా**

**బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో బాబు**





**విజయవాడ, సెప్టెంబర్27(నినాదం):** బీఎస్ఎన్ఎల్ శక్తిమంతమైన వ్యవస్థగా మారిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే భారతీయులు శక్తిమంతంగా మారారన్నారు. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి గ్రీన్ హైడ్రోజన్ తీసుకొస్తే... హైడ్రోజన్ వ్యాలీని అమరావతికి తీసుకొస్తున్నామని తెలిపారు. టెక్నాలజీని ప్రమోట్ చేయడంలో తాను ముందు వరుసలో ఉంటానని వెల్లడించారు. కార్పొరేట్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్‌ల్లో 2047 కల్లా ఇండియా నెంబర్ వన్ స్థానంలో ఉంటు-ందని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నోవేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో వంద దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీది అని పేర్కొన్నారు. మనం తయారు చేసిన వస్తువులను విదేశాలు వాడే పరిస్థితి తీసుకొచ్చామని వివరించారు. అద్భుత ఆవిష్కరణలు విరివిగా వస్తున్నాయి.. ఎవరూ ఆపలేరు. 2010లో 4జీ, 2020లో 5జీ వచ్చింది.. 2030లో 6జీ సేవలు వస్తాయి. ప్రతి పదేళ్లకు ఒకసారి నూతన ఆవిష్కరణలు తోడవుతాయి. బీఎస్ఎన్ఎల్ సేవలు మరింత విస్తృతమయ్యాయి. ప్రైవేటు కంపెనీలకు పోటీ ఇచ్చేలా మెరుగైన సేవలందించారు. దేశంలో ప్రధాని క్వాంటమ్ మిషన్ తీసుకొచ్చారు. మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతికి జనవరిలో వస్తుంది. సేఫ్టీ, సెక్యూరిటీ- కావాలంటే క్వాంటమ్ కంప్యూటర్ అవసరం. మోదీ నాయకత్వంలో ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తున్నాం. బీఎస్ఎన్ఎల్ నుంచి ఇంకా కొత్త ఆవిష్కరణలు రావాలని చంద్రబాబు తెలిపారు. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ కింద దేశవ్యాప్తంగా 97,500 టవర్లను ఒడిశా రాష్ట్రం జార్సుగుడా నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. దేశాన్ని నడిపించే నాయకుడు లేక ఇన్ని రోజులు అవస్థలు పడ్డామని.. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారని ప్రధాని మోదీని కొనియాడారు. ఒకప్పుడు లైటింగ్ కాల్ బుక్ చేస్తే వారం రోజులకు వచ్చేదని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. బీఎస్ఎన్ఎల్ ఒక శక్తివంతమైన ఆర్గనైజేషన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి దూరదృష్టే విజన్ అని ప్రశంసించారు. ఫోన్ అనేది మల్టీపర్పస్ అయిపోయిందని సీఎం తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్‌లో 730 సర్వీసులు ఆన్‌లైన్‌లో లభ్యమవుతున్నాయన్నారు.

రాబోయే రోజుల్లో స్మార్ట్ ఫోన్ వల్ల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయనేది తాను రుజువు చేస్తానని చెప్పారు. ఒక్కసారి 4జీ - టె-క్నాలజీ వచ్చిన తర్వాత ఏది అసాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రతీ పది సంవత్సరాలకు టెక్నాలజీ మారుతూనే ఉంటుందన్నారు. ప్రపంచానికి మనం టెక్నాలజీ అందించే రోజు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఎస్ఎన్ఎల్ ఈ దేశానికి దశదిశ నిర్దేశించే పరిస్థితి వచ్చిందని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందిందని వెల్లడించారు. స్పేస్ సిటీలో టెక్నాలజీస్‌ను ప్రమోట్ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

# సూపర్ సిక్స్‌లో ఆటోడ్రైవర్లకు సాయం

**ఒక్కో డ్రైవర్ 15వేల నగదు అందచేత**

**దీపావళి కానుకగా**

**3లక్షల ఇళ్లు పూర్తి చేసి ఇస్తాం**

**అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు**



**అమరావతి, సెప్టెంబర్27(నినాదం):** వచ్చే నెల 4న సాయంత్రం 4గంటలకు రాష్ట్రంలోని 2.9లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15వేల చొప్పున సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అర్హులైన ప్రతి ఆటో, క్యాబ్ డ్రైవర్‌ను ఆదుకుంటామని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టో హామీలపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెండింగ్ చలాన్లు, ఫిట్‌నెస్ పత్రాలు క్లియర్ చేసుకున్న వారికీ ఆర్థిక సాయం అందిస్తాం. 1.34లక్షల మంది రైతులకు రాయితీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందించాం. అనేక పంటలకు మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నాం. ఆక్వా రైతులకు రూ.990 కోట్లు- రాయితీ ఇచ్చాం. రాయలసీమలో హార్టీకల్చర్‌ను ప్రోత్సహిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక 4.7లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. చిన్న పొరపాటు- కూడా జరగకుండా మెగా డీఎస్సీ నిర్వహించాం. యువతకు ఉపాధి కల్పించడం మా ప్రభుత్వానికి టాప్ ప్రియారిటీ-. తమిళనాడులో ప్రభుత్వాలు మారినా అమ్మ క్యాంటీ-న్‌లు విస్తరించారు. కానీ, ఇక్కడ వైకాపా పాలనలో అన్న క్యాంటీన్లను లేకుండా చేశారు. మేం వచ్చాక 204 అన్న క్యాంటీ-న్లు ఏర్పాటు- చేశాం. భవిష్యత్తులో అన్న క్యాంటీ-న్ల సంఖ్య 271కి చేరుతుంది. ప్రతి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం పెట్టాలని చెప్పా. దీపావళి కానుకగా 3లక్షల ఇళ్లు పూర్తి చేసి ఇస్తాం. 2029 లోగా అందరికీ సొంతిల్లు ఉండేలా చూస్తాం. పేదవాళ్లకు ఉచితంగా ఇవ్వాలనేదే మా లక్ష్యం అని చంద్రబాబు వివరించారు. 2014-19 మధ్య కాలంలో అన్న క్యాంటీన్లు పెట్టాం.. తమిళనాడులో అమ్మ క్యాంటీన్లు పెడితే.. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దాన్ని మరింత అభివృద్ధి చేసింది.. కానీ ఏపీలో దౌర్భాగ్యం.. అన్న క్యాంటీన్లను రద్దు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. అన్న క్యాంటీ-న్లను పునః ప్రారంభించామని తెలిపారు. ఇప్పుడు 204 అన్న క్యాంటీ-న్లు ఉన్నాయి.. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా 70 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నా మన్నారు. ఇప్పటి వరకు అన్న క్యాంటీన్ల ద్వారా 5.72 కోట్ల భోజనాలు పెట్టాం.. రూ.104 కోట్ల మేర సబ్సిడీని అందించామని గుర్తు చేశారు.. ప్రతి దేవాలయంలో అన్నదానం కార్యక్రమం చేపడతామన్నారు. రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార పంపిణీ చేపడుతున్నాం... దీని కోసం రూ. 14,070 కోట్లు- ఖర్చు పెడుతున్నామని గుర్తు చేశారు. రేషన్ మాఫియాను అరికడుతున్నాం.. రేషన్ డిపోలను పునః ప్రారంభించామన్నారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ తెచ్చామని సీఎం చంద్ర బాబు తెలిపారు. ఈ తరహా పాలసీ మరే ఇతర రాష్ట్రంలోనూ లేదని చెప్పారు. 1.63 కోట్ల మంది పేదలకు రూ. రూ. 25 లక్షల వరకు ఉచితంగా చికిత్సలు అందించేలా పాలసీ రూపొందించా మన్నారు. మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏడాదికి వేట విరామ సమయంలో రూ.20 వేలు అందిస్తున్నామన్నారు. మత్స్యకారులకు ఇబ్బందిగా మారిన జీవో నెంబర్ 217 రద్దు చేశామని చెప్పారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తున్నామన్నారు. బీసీలకు సబ్సిడీ మీద, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తామని తెలిపారు.

## ఎపి శాసనమండలి

# నిరవధిక వాయిదా

**పలు బిల్లులకు ఆమోదం తెలిపిన సభ**




**అమరావతి, సెప్టెంబర్27(నినాదం):** ఏపీ శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది. అంతకుముందు ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ వర్సిటీ- ఏర్పాటు బిల్లు-2025ను మండలి ఆమోదించింది. న్యాయవిద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ వర్సిటీ- ఏర్పాటు- చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రైవేటు- వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకరణ) చట్టం-2025, ఏపీ వర్సిటీ-ల సవరణ బిల్లు-2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయభూమి చట్టం 2006 బిల్లు, ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు-2025, -టె-న్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ- కలెక్టర్‌గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తుసేవల పన్ను బిల్లు-2025కు శాసనమండలి ఆమోదం లభించింది. అనంతరం ఛైర్మన్ మోషేన్ రాజు శాసనమండలిని నివధిక వాయిదా వేశారు.

# కాఫీ గొడవతో చర్చలకు రాని సమస్యలు

**వైకాపా సభ్యుల తీరుపై**

**మండిపడ్డ మంత్రి సంధ్యారాణి**




**అమరావతి, సెప్టెంబర్27 (నినాదం):** ఏపీ శాసనమండలిలో కాఫీ రగడపై మహిళ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించారు. కాఫీ, టీల కోసం మండలిలో వైసీపీ దెబ్బలాడటం దౌర్భాగ్యమని మండిపడ్డారు. శాసనసభలో ప్రశ్నలకు వైసీపీకి అవకాశం ఉన్నా రావట్లేదని.. మండలికి వచ్చిన వారు కాఫీ, టీల కోసం దెబ్బలాడటం సిగ్గుచేటంటూ వ్యాఖ్యలు చేశారు. ఇవాళ వైసీపీ కాఫీ, టీ- కోసం చేసిన గొడవ వల్ల మండలిలో ప్రశ్నలే రాకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న ఎస్టీలకు పట్టాలు ఇచ్చే విలువైన ప్రశ్నకు వైసీపీ తమ కాఫీ గోలతో సభ ముందుకు రాకుండా చేశారని ఫైర్ అయ్యారు. వైసీపీ చంపిన చంద్రయ్య కొడుక్కి ఉద్యోగం ఇవ్వటాన్ని తప్పుపట్టటం దుర్మార్గమన్నారు. వివేకా కూతురు సునీతను వైసీపీ వదిలేసినట్లు-గా.. ప్రాణాలు కోల్పోయిన తమ కార్యకర్తల బిడ్డల్ని వదిలేయలేమని స్పష్టం చేశారు. 'వైసీపీ హయాంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు నా హ్యాండ్ బ్యాగ్ మొత్తం తీసి తనిఖీ చేశారు. ఓ మహిళ సభ్యురాలి హ్యాండ్ బ్యాగ్ తనిఖీ చేయటం ప్రోటోకాలా అంటూ గుమ్మడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా,శనివారం కాఫీ విషయంలో మండలిలో రగడ చోటు- చేసుకుంది. అసెంబ్లీకి ఒకలా... మండలిలో ఒకలా కాఫీలు, భోజనాలు ఇస్తున్నారంటూ వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అయితే దీనిపై మంత్రి పయ్యావు మాట్లాడుతూ శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఏం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ సభ్యులు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఆందోళన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఛైర్మన్ మోషేన్ రాజు సభను కాసేపు వాయిదా వేయాల్సి ఉంది.

# మాజీమంత్రి పెద్దిరెడ్డి కుటుంబంపై కక్షసాధింపు

**లిక్కర్ కేసులో కావాలనే మిథున్ రెడ్డిపై కేసు**

**ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు దుర్మార్గం**

**జైలులో మిథున్ రెడ్డిని పరామర్శించిన అమర్నాథ్**



**రాజమండ్రి, సెప్టెంబర్27 (నినాదం):** కక్ష పూరితంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ములాఖత్‌లో మాజీ మంత్రి అమర్నాథ్, విజయనగరం జడ్పీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కలిశారు.. ఆ తర్వాత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని అన్నారు. ఇదే విధంగా ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి కక్ష పూరితంగా ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. కక్ష పూరితంగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడానికి జరిగిన కుట్ర అని ఆరోపించారు. నేరస్తులను బయట విడిచిపెట్టి వారి చెప్పిన పేర్లతో సంబంధం లేని వ్యక్తులను జైల్లో పెడుతున్నారని మండిపడ్డారు. అక్కడ అడ్డా అన్నారు.. ఇక్కడ లిక్కర్ అన్నారు.. ఎందులోనూ అభియోగాలు నిరూపించలేకపోతున్నారని వ్యాఖ్యానించారు అమర్నాథ్.. మరోవైపు, హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటులు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలపై మండిపడ్డారు.. బాలకృష్ణ వ్యాఖ్యలపై చెలరేగిన దుమారాన్ని డైవర్ట్ చేయడానికి మరొక వైసీపీ నాయకుడు ఎవరో ఒకరిని అరెస్ట్ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడిపిస్తున్నాయని దుయ్యబట్టారు.. ఎంపీ మిథున్ రెడ్డికి.. ఉత్తరాంధ్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని అన్నారు. మిథున్ రెడ్డి జైల్లో ధైర్యంగా ఉన్నారని, ఇటు-వంటి కుట్రలు, అక్రమ కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొందామని చెప్తున్నారని అమర్నాథ్ అన్నారు. మిథున్ రెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు సంపూర్ణంగా ఉందని తెలిపారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**స్వామికి డ్రైఫ్రూట్లు, రోజామాలల అలంకారం**



**తిరుమల, సెప్టెంబర్27 (నినాదం):** శ్రీవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ఉదయం కల్పవృక్ష వాహన సేవ నిర్వహించారు. ఛర్నాకోల్ చేతబట్టి రాజమన్నార్ రూపధారిగా దేవదేవుడు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. రాత్రి 7గంటల వరకు సర్వభూపాల వాహనసేవ నిర్వహించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం కల్పవృక్ష వాహన సేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. 'వైదిక విజ్ఞానం' 'జానపదుల ఆధ్యాత్మికత' 'ఆనంద నిలయం' పుస్తకాలను తిరుమల వేదికగా అందుబాటులోకి తీసుకొచ్చారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి ఆలయంలో డ్రైఫ్రూట్లు-, రోజామాలల అలంకారంతో స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. బాదం, పిస్తా, కుంకుమపువ్వు, వట్టివేరు, పసుపు కొమ్ములు, ఎండు ద్రాక్ష, యాలకులు, తులసి, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపనతిరుమంజనంతో సేద తీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు. కంకణభట్టర్ వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ చిన్నజీయంగార్, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గరుడ సేవకు శ్రీవిల్లి పుత్తూరు మాలలు

**తిరుమల, సెప్టెంబర్27 (నినాదం):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు శనివారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు. ఆండాళ్ మాల - మాల అని కూడా పిలువబడే రెండు శిఖామణి దండలు పెద్ద బుట్టలలో ఉంచి, తిరుపతికి 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడులోని శ్రీవల్లిపుత్తూరుకు చెందిన రెండు కుటుంబాల పూల తయారీదారులు సమర్పిస్తున్నారు. శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవా యితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్ స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్ప-కైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించ కుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINSERV

రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబై పూణు రోడ్డు, అకుర్ది పూణె 411035.
విజయవాడ బ్రాంచ్ ఆఫీస్: 2వ అంతస్తు, డోర్ నెం. 32 9 17, మధు మహాలక్ష్మి చాంబర్స్, జమ్మిచెట్టు సెంటర్ దగ్గర, మొగల్‌రాజీపురం, విజయవాడ-520010.
మాచెర్ల బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, మెయిన్ రోడ్, మాచెర్ల.
నరసరావుపేట బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 9 12 1, 1వ అంతస్తు, ఎస్ఆర్ ప్లాజా, కోర్ట్ బిల్డింగ్ ఎదురుగా, స్టేషన్ రోడ్, నరసరావుపేట-522601.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా అనుబంధం-4 ప్రకారం)
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా మెస్సర్స్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల లోపుగా సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలను కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీసు") ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.
సదరు రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు) రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకముదారు స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో దిగువ తెలిపిన మొత్తం మరియు దానిపై ఒప్పంద రేటు వంతున వడ్డీ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఛార్జికి లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు), తనఖాదారు(లు), హామీదారు(లు)ల పేరు/రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేది మరియు సెక్షన్ 13(2) క్రింద నోటీసు మొత్తం మరియు స్వాధీనత తేది |
|---|---|---|
| రుణ ఖాతా నెం. P409PBL3996665 1. సాయి జనరల్ స్టోర్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ వీర వెంకట శివ నాగ ప్రసాద్ కొల్ల అతని చట్టబద్ధవారసులు కె పుష్పలత, నివాసం: 3-125, మెయిన్ రోడ్, ఎ-సీతారాంపూరం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్- 521105, ఫోన్: 9177079548/ 9177079548, ఇ-మెయిల్ ఐడి: kollasnprasad@gmail.com ఇంకా ఇక్కడ కూడా: డోర్ నెం. 1-179, అసెస్‌మెంట్ నెం. 179, ఇందుపల్లి గ్రా।।, ఉంగుటూరు మం।।, విజయవాడ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521311. 2. వీర వెంకట శివ నాగ ప్రసాద్ కొల్ల కేరాఫ్ కొల్ల హరినాథ్ బాబు, 3. కొల్ల పుష్పలత కేరాఫ్ కె వి వి ఎస్ఎన్ ప్రసాద్ 4. వి ఎస్ శ్యామలాంబ కొల్ల అలియాస్ కొల్ల వెంకట నాగ శ్యామల భర్త హరినాద్ బాబు, క్ర.సం. 1 నుండి 4 ల నివాసం: 4-30, పూలసుబ్బయ్య స్ట్రీట్, తెలప్రోలు, ఎస్‌బిఐ ఎటిఎం స్ట్రీట్ ప్రక్కన, తెలప్రోలు, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521109. ఫోన్: 9177075948, ఇ-మెయిల్ ఐడి: kollasnprasad@gmail.com ఇంకా ఇక్కడ కూడా: నివాసం: 4-138, కలవపాముల, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521164. | ఆస్తి యొక్క షెడ్యూల్: ఆంధ్రప్రదేశ్-521311, కృష్ణ జిల్లా, విజయవాడ, ఉంగుటూరు మం।।, ఇందుపల్లి గ్రా।।లోని దామాషా వాటాతో పాటు కామన్ ఏరియాలు (ఏరియ విస్తీర్ణం 186 చ।।గ।।లు) (ఆస్తి వివరణ సేల్ డీడ్ రెఫరెన్స్ నెం. 3015/1995 ప్రకారం: ఆర్‌సిసి రూఫ్ భవనం, గుడివాడ ఎస్ఆర్ఓ, వుంగుటూరు మం।।, ఇందుపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం ఇందుపల్లి గ్రామం, ఆర్.ఎస్. నెం. 591/3, 2వ వార్డు 2/91) గల అసెస్‌మెంట్ నెం. 179, డోర్ నెం. 1-179 యావదాస్తి. సరిహద్దులు: చట్టపరమైన డాక్యుమెంట్ల ప్రకారం: తూర్పు: రోడ్డు, పడమర: కొగందు శశి రేకమ్మ గారు, ఉత్తరం: మునుసూరు కన్నయ్య గారు, దక్షిణం: పంచాయతీ బజార్, స్థలం సందర్శన ప్రకారం: తూర్పు: రోడ్డు, పడమర: ఖాళీ భూమి, ఉత్తరం: రెసిడెన్షియల్, దక్షిణం: రోడ్డు. | 12.06.2025 రూ. 26,00,618.54 (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఆరు వందల పద్దెనిమిది మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే) స్వాధీనత తేది: 24.09.2025 |
| రుణ ఖాతా నెం. PT35PBL9413374 1. శివ పాలిమర్స్ దాని ప్రొప్రైటర్ అలవాల శివ శంకర్‌రెడ్డి, నివాసం: 560, అర్చి దేవాలయం సెంటర్ దగ్గర, సిరిగిరిపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522613, ఫోన్: 9866470211, ఇ-మెయిల్ ఐడి: ssreddy.alavala@gmail.com ఇంకా ఇక్కడ కూడా: నివాసం: డోర్ నెం. 6-157, డి నెం. 560, సిరిగురిపాడు గ్రా।।, సిరిగురిపాడు గ్రామ పంచాయతీ, వేయిదుర్తి మం।।, ఎస్ఆర్ఓ మాచెర్ల, పల్నాడు జిల్లా-522613. 2. అలవాల నాగ మల్లేశ్వరి భర్త శివ శంకర్ రెడ్డి, నివాసం: 3-69, సిరిగిరిపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522613, ఫోన్: 9866470211, ఇ-మెయిల్ ఐడి: alavalanagamalleswari@gmail.com. 3. అలవాల శివ శంకర్ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి అలవాల, నివాసం: 3-69, మెయిన్ రోడ్, రామాలయం దగ్గర, సిరిగిరిపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522613, ఫోన్: 9866470211, ఇ-మెయిల్ ఐడి: ssreddy.alavala@gmail.com. | ఆస్తి యొక్క షెడ్యూల్: పల్నాడు జిల్లా-522613, ఎస్ఆర్ఓ మాచెర్ల, వేయిదుర్తి మం।।, సిరిగురిపాడు గ్రామ పంచాయతీ, సిరిగురిపాడు గ్రా।। (సర్వే నెం. 560)లోని దామాషా వాటాతో పాటు కామన్ ఏరియాలు (ఏరియా విస్తీర్ణం 8712 చ।।అ।।లు) గల డోర్ నెం. 6-157, డి.నెం. 560 యావదాస్తి. సరిహద్దులు: చట్టపరమైన డాక్యుమెంట్ల ప్రకారం: తూర్పు: జి వెరెర బ్రహ్మా రెడ్డి ఆస్తి, పడమర: లేల్ల నరసయ్య భూమి, ఉత్తరం: 16 అడుగుల వెడల్పు బజార్, దక్షిణం: తోట శ్రీరాములు భూమి, స్థలం సందర్శన ప్రకారం: తూర్పు: ఖాళీ భూమి, పడమర: ఖాళీ భూమి, ఉత్తరం: వేయని రోడ్డు, దక్షిణం: ఖాళీ భూమి. | 20.06.2025 రూ. 31,39,250/- (రూపాయలు ముప్పై ఒక్క లక్ష ముప్పై తొమ్మిది వేల రెండు వందల యాభై మాత్రమే) స్వాధీనత తేది: 26.09.2025 |
| రుణ ఖాతా నెం. P6W7PIB15772856 1. శ్రీ గాయత్రి సిల్వర్ షో రూమ్ దాని ప్రొప్రైటర్ కనమర్లపూడి ప్రవీణ్, నివాసం: 7-317, మెయిన్ రోడ్, దాచేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522414, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 9441213281, ఇ-మెయిల్ ఐడి: kpra9441@gmail.com ఇంకా ఇక్కడ కూడా: పాత డోర్ నెం. 6/211 7-304, కొత్త డోర్ నెం. 7/305 7-316, సర్వే నెం. 995/15/1, 995/15-1, పాత అసెస్‌మెంట్ నెం. 909, కొత్త అసెస్‌మెంట్ నెం. 2347, 2346, పాత వార్డు నెం. 6, కొత్త వార్డు నెం. 7, దాచేపల్లి గ్రా।। మరియు పంచాయతీ ఏరియా, దాచేపల్లి మం।।, గురజాల సబ్ రిజిస్ట్రీ, నరసరావ్‌పేట్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522414. 2. కనమర్లపూడి అదిపుల్లారావ్ తండ్రి అదినారాయణ, నివాసం: 7-221, పంచాయతీ ఆఫీస్ దగ్గర, దాచేపల్లి, దాచేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522414, ఫోన్: 7416978500, ఇ-మెయిల్ ఐడి: kpra9441@gmail.com 3. కనమర్లపూడి శిల్ప భర్త ప్రవీణ్, నివాసం: 7-317, కెపి దేవాలయం స్ట్రీట్ దగ్గర, దాచేపల్లి, దాచేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522414, ఫోన్: 9492470610, ఇ-మెయిల్ ఐడి: kpra9441@gmail.com 4. కనమర్లపూడి ప్రవీణ్ తండ్రి అదిపుల్లారావ్, నివాసం: 7-317, కెపి దేవాలయం స్ట్రీట్ దగ్గర, దాచేపల్లి, దాచేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522414, ఫోన్: 9441213281, ఇ-మెయిల్ ఐడి: kpra9441@gmail.com | ఆస్తి యొక్క షెడ్యూల్: ఆంధ్రప్రదేశ్-522414, గుంటూరు జిల్లా, సబ్ రిజిస్ట్రీ నరసరావ్‌పేట్, గురజాల మం।।, దాచిపల్లి, దాచేపల్ల గ్రా।। మరియు పంచాయతీ ఏరియా, కొత్త వార్డు నెం. 7, పాత వార్డు నెం. 6, సర్వే నెంలు. 995/15/1, 995/15-1లలో దామాషా వాటాతో పాటు కామన్ ఏరియాలు (ఏరియా విస్తీర్ణం 49.22 చ।।గ।।లు) గల పాత అసెస్‌మెంట్ నెం. 909, కొత్త అసెస్‌మెంట్ నెం. 2347, 2346, పాత డోర్ నెం. 6/211 7-304, కొత్త డోర్ నెం. 7/305 7-316 యావదాస్తి. సరిహద్దులు: స్థలం సందర్శన ప్రకారం: తూర్పు: ఆంజనేయులు ఇల్లు, పడమర: 30 అడుగుల రోడ్డు, ఉత్తరం: ఆంజనేయులు ఇల్లు, దక్షిణం: రామిరెడ్డి ఇల్లు, డాక్యుమెంట్ నెం. 1064/2011 ప్రకారం: తూర్పు: గుండ ఆంజనేయులు ఆస్తి, పడమర: దాచేపల్లి నుండి మదినేపల్లి రోడ్డు, ఉత్తరం: గుండ ఆంజనేయులు ఆస్తి, దక్షిణం: కోల రామిరెడ్డి ఆస్తి, డాక్యుమెంట్ నెం. 1019/2011 ప్రకారం: తూర్పు: శ్రీరాందాసు నసరమ్మ ఆస్తి, పడమర: కొనుగోలుదారు ఆస్తి, ఉత్తరం: కొనుగోలుదారు ఆస్తి, దక్షిణం: కోల రామిరెడ్డి ఆస్తి, | 20.06.2025 రూ. 40,67,975/- (రూపాయలు నలభై లక్షల అరవై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు మాత్రమే) స్వాధీనత తేది: 26.09.2025 |

తేది: 26.09.2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి,
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# అసెంబ్లీకి రాకుండా జీతాలెలా తీసుకుంటారు

**వైసిపి ఎమ్మెల్యేపై మండిపడ్డ విప్ మాధవిరెడ్డి**



**అమరావతి, సెప్టెంబర్27(నినాదం):** వైసీపీ ఎమ్మెల్యేలపై ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలోని సమస్యలపై చర్చించేందుకు సభకు రాని వైసీపీ సభ్యుల... జీతాల కోసం మాత్రం దొంగచాటుగా వస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రజల పట్ల, వారి సమస్యల పట్ల వైసీపీ ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు మొదలైనప్పటి నుంచి సభకు రాని.. ఆ పార్టీ సభ్యులు జీతాలు తీసుకోడానికి మాత్రం దొంగచాటుగా వస్తారా అంటూ రెడ్డప్పగారి మాధవి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. వైసీపీ ఎమ్మెల్యేలకు దొంగచాటు- సంతకాలపైనే శ్రద్ధ ఉందంటూ ఎద్దేవా చేశారు. తమ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం సభకు రావాలనే చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. జీతాల కోసం మాత్రం దొంగచాటుగా సంతకాలు పెట్టిపోతున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభలో ఇక దొంగచాటు-గా సంతకాలు పెట్టి తప్పించుకోలేరన్నారన్నారు. ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ ద్వారా ఎంతసేపు సభలో ఉన్నారో తెలిసిపోతుందని చెప్పారు. సభకు రాకుండా దొంగ సంతకాలు చేసినవారి జాబితా తమ వద్ద ఉందని ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవిరెడ్డి పేర్కొన్నారు.

# 16న ప్రధాని మోడీ రాక

**కర్నూలులో జిఎస్టీపై ర్యాలీ**



**అమరావతి, సెప్టెంబర్27(నినాదం):** ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఆయన దర్శించుకోనున్నారు. కర్నూలులో మోదీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

# కర్నూలు జిల్లాలో భారీ వర్షాలు

**కర్నూలు- గుంటూరు మార్గంలో నిలిచిన రాకపోకలు**

**శ్రీశైలం ప్రాజెక్టు పదిగేట్లు ఎత్తి నీటి విడుదల**



**కర్నూలు, సెప్టెంబర్27(నినాదం):** కర్నూలు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు మండలాల్లోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఆత్మకూరు మండలంలో సిద్ధాపురం అలుగు పొంగడంతో కర్నూలు- గుంటూరు మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు గూడూరు తహసీల్దార్ కార్యాలయంలోకి వర్షపు నీరు చేరింది. ఎమ్మిగనూరు పట్టణంలోని గాంధీనగర్ లోతట్టు- ప్రాంతం జలమయం అయింది. ఆదోని పట్టణంలోని రామజల చెరువు పొంగిపొర్లుతోంది. దీంతో సమీపంలోని పంట పొలాలు నీటమునిగాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం మరింత పెరిగింది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద పెరుగుతోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు పది గేట్లను 12 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 4,04,658 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రస్తుతం 3,81,392 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 5,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 30,237 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 204.35 టీఎంసీలుగా కొనసాగుతోంది.

# రాజకీయ హత్యల్లో బాధిత కుటుంబాలకు అండ

**బాధిత కుటుంబానికి ఉద్యోగంపై ఏకాభిప్రాయం**

**అమరావతి, సెప్టెంబర్27(నినాదం):** రాజకీయ ప్రేరేపిత గొడవల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ఉద్యోగంపై శాసన మండలిలో చర్చ జరిగింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు చట్టసవరణ చేసే బిల్లుపై సభ్యులు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పల్నాడులో తోట చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనను వైకాపా తిరస్కరించింది. ఫ్యాక్షన్ నిర్మూలనలో భాగంగానే చట్ట సవరణ చేస్తున్నట్లు- మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఈ ప్రతిపాదనను పునఃపరిశీలించాలని విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. బాధిత కుటు-ంబాలకు భరోసా కోసమే ఉద్యోగం ఇస్తున్నట్లు- పయ్యావుల కేశవ్ తెలిపారు. ఈక్రమంలో చట్టసవరణ బిల్లుపై డివిజన్ కోరుతున్నట్లు- బొత్స సత్యనారాయణ ప్రకటించారు. బిల్లును సమావేశం చివరలో తీసుకుంటామని మండలి ఛైర్మన్ మోషేన్ రాజు తెలిపారు.

# మూసీ విశ్వరూపం!

సంపాదకీయం

ఈ నగరానికి ఏమయ్యింది...ఎందుకిలా వణుకుతోంది. హైదరాబాద్ పరిస్థితి ఇంత దారుణంగా తయారు కావడానికి కారణం ఎవరు. మూసీ ఉప్పొంగడంతో కాలనీలు అన్నీ నీట మునిగాయి. మూసీ పరివాహకం ఉప్పొంగి ప్రవహిస్తోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. మూసీలో నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి భారీగా వరద చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. శుక్రవారం కురిసిన వర్షానికి ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇకపోతే నిరంతరాయంగా మూసీ ప్రవహిస్తే హైదరాబాద్‌కు కళ వస్తుంది. నగరం మధ్యలో నది ప్రవహిస్తే ఎంత సుందరంగా ఉంటుందో ఇప్పుడు కళ్లకు కనిపిస్తోంది. వరుసగా కొన్నిరోజుల నుంచి కురుస్తున్న వానల కారణంగా మూసీ ఉప్పొంగుతోంది. ఇప్పుడే హైడ్రా ఎందుకన్న చర్చ జరగాలి. మూసీ ప్రక్షాళన ఎందుకన్న చర్చ జరగాలి. ఎక్కడిక్కడ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో నాలాలు ఉప్పొంగుతున్నాయి. హైదరాబాద్ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. ఇప్పుడు మూసీ ఉధృతితో చుట్టుపక్కల ఆక్రమణలు కొట్టుకు పోయాయి. హైడ్రా దాడులతో అనేక మంచి పనులు జరిగాయి. ఆక్రమణల చెరవీడుతోంది. బతుకమ్మకుంట కొంతయినా కళ సంతరించుకుంది. నాలాలపై ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాల్సి ఉంది. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో బిజెపి, బిఆర్‌ఎస్ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది ఎలా ఉండేదో తాజా వరదలతో స్పష్టంగా తెలుస్తోంది. మూసీ ప్రవాహంతో అందులో ఉన్న వారు బయటకు రాక తప్పలేదు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అయితే అందరికన్నా బిఆర్‌ఎస్ రాజకీయ లబ్ధి పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్‌ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి వరదలు వస్తే ఏమిటో ఇప్పుడు తెలిసి వస్తోంది. విపక్షాలు రాజకీయం చేయకుండా మూసీ ప్రవాహాలను చూడాలి. మూసారాం బాగ్ బ్రిడ్జి మూసేసారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి మూసేసారు. మూసీ ఉప్పొంగడంతో పలుచోట్ల రాకపోకలునిలిచి పోయాయి. అందుకే హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. ఐదేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. ఇప్పుడు అంతకుమించి వర్షం పడింది. మూసీ గర్జిస్తోంది. హైదరాబాద్ అంతటా రోడ్లు వాగుల్లా మారుతున్నాయి. గతేడాది వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. ఈ వరదలతో అయినా మూసీ ఆక్రమణదారులు కళ్లు తెరవాలి. మూసీని వదిలి బయటకు రావాలి.

# భారత విప్లవోద్యమ నిర్మాత భగత్ సింగ్

**సెప్టెంబర్ 28... భగత్ సింగ్ జయంతి**

**ఆయన భారత స్వాతంత్ర్య సమర యోధుడు. కరుడుకట్టిన ఉద్యమ కారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలలో స్వాతంత్ర్య పిపాసను జాగృతం చేసిన చైతన్యశీలి. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చి, ప్రజల గుండెల్లో ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా విప్లవ జ్వాలల ను రగిలించిన విప్లవ మూర్తి. భారత స్వాతంత్ర్యో ద్యమములో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆయనే భరతమాత ముద్దుబిడ్డ, షహీద్ భగత్ సింగ్. భగత్ సింగ్ భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28 -1931 మార్చి 23) పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝాట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ , విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి "భక్తుడు" అని అర్థం.**



భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకనెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడు కుంటూనే చిన్న చిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి "ఏం చేస్తున్నావ్ నాన్నా" అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ "తుపాకులు నాటుతున్నా" అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని యోచించడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక. ప్రాథమిక విద్యను స్వగ్రామంలోనే పూర్తిచేసిన భగత్, ఉన్నత విద్యాభ్యాసం కొరకు లాహోర్ చేరాడు. అక్కడ లాలాలజపతి రాయ్, భాయ్ ప్రేమానంద్ వంటి అగ్రశ్రేణి స్వాతంత్ర్య సమరయోధులు బోధన చేస్తున్న 'నేషనల్ కాలేజ్' లో చదవడం భగత్ ను విప్లవకారుడిగా తీర్చి దిద్దాయి. 13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితు డయ్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురు తిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగుల బెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు.లాలా లజ్‌పత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928లో భారత్ లోని వర్థమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. Warrant of Execution On Sentence Of Deathఅనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ ఇలా శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింహ్ 2. సుఖఃదేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీలాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్నాథ్ తివారిలకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణ లో ఉన్నవారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలు లో వినిపించారు.తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయకుండా కాల్పుల బృందం చేత హతమార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయన్ను ఉరితీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరితీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు.సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరితీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని..సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. భగత్ సింగ్ వీర మరణం వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యోద్యమము వైపుకు మరల్చింది. భగత్ సింగ్ మరణం భారత స్వాతంత్ర్యోద్యమ కొనసాగింపుకు సాయపడేలా వేలాది మంది యువకుల్లో స్ఫూర్తిని నింపింది. ఆయన ఉరి అనంతరం ఉత్తర భారతాన పలు ప్రాంతాల్లో బ్రిటీష్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు

**సింధూ జలాల కట్టడి అంతర్జాతీయ ఉల్లంఘనగా వెల్లడి**
**గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్27,(నినాదం):** ఐక్యరాజ్య సమితి వేదికగా దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంగిస్తూ.. ఈ ఏడాది ప్రారం భంలో భారత్ నుంచి ప్రేరేపిత దాడిని ఎదుర్కొన్నామం టూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపి వేయడంపై ప్రస్తావించారు. తమ సైన్యం అద్భుతమైన నైపుణ్యం, ధైర్యం, చతురతతో భారత్ దాడిని తిప్పికొట్టాయంటూ




చెప్పుకొచ్చారు. భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపివేయడాన్ని యుద్ధ చర్యగా అభివర్ణించారు. ఆయన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతోందని పేర్కొంది. పాక్ ప్రధాని వ్యాఖ్యలపై భారత దౌత్యవేత్త పేటల్ గ్లహోత్ స్పందిస్తూ.. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెప్పడానికి సిగ్గుపడదు. అయితే, ఏ స్థాయిలోనూ వాస్తవాలను వారి అబద్ధాలు దాచలేవు. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో మునిగిపోయింది. ఉగ్రవాదంపై యుద్ధంలో భాగస్వామిగా నటిస్తూనే.. ఒక దశాబ్దం పాటూ ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించింది' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ ప్రాయోజిత ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ జమ్ము కశ్మీర్‌లో ఊచకోతకు పాల్పడింది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 10న యుద్ధం ముగించాలం టూ పాక్ సైన్యమే భారత్‌ను వేడుకుంది. కానీ వాళ్లు (పాక్‌ను ఉద్దేశిస్తూ) మేము యుద్ధంలో గెలిచాము అంటూ, శాంతిని నెలకొల్పామంటూ చెప్పుకుంటు-న్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన రన్‌వేలు, హ్యాంగర్లను పాక్ విజయంగా భావిస్తే.. దాయాది దేశం దాన్ని ఆస్వాదించొచ్చు. భారత్‌లోని అమాయక పౌరులపై జరిగిన దాడికి పాక్ బాధ్యత వహించాలి. పాక్ నిజంగా శాంతిని కోరుకుంటే.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ఆపి భారత్ కోరుకున్న ఉగ్రవాదులను అప్పగించాలి. అణు బెదిరింపులతో ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని భారత్ ఎప్పటికీ సహించదు. అలాంటి వాటికి తలొగ్గదు' అని పేటల్ గ్లహోత్ స్పష్టం చేశారు. అంతకుముందు ఐరాసలో పాక్ ప్రధాని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేందుకు ట్రంప్ సాహసోపేత చొరవ ప్రశంసనీయమన్నారు. ట్రంప్ చర్యలు, నిర్ణయాలతో దక్షిణాసియాలో పెద్ద ముప్పు తప్పిందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు వివాదాల ముగింపునకు ట్రంప్ నిజాయితీగా కృషి చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఆయన ప్రపంచంలో శాంతి ఉండాలని కోరుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు. ఆయన జోక్యం చేసుకోకపోయి ఉంటే భారత్-పాక్‌ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరిగేదంటూ చెప్పుకొచ్చారు. దక్షిణాసియాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేసిన విశేష కృషికి గాను పాక్.. ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసినట్లు- పాక్ ప్రధాని చెప్పారు.

# టీకాల ఆవిష్కరణకు ఆద్యుడు పాశ్చర్

**సెప్టెంబర్ 28... లూయిా పాశ్చర్ వర్ధంతి**

**ఆంత్రాక్స్, రబీస్ తదితర వ్యాధులకు మందులను కనిపెట్టడంలో మూల పురుషుడై అవిరళ కృషి సల్పిన సూక్ష్మజీవ శాస్త్రవేత్త లూయిా పాశ్చర్. 19 వ శతాబ్దంలో గాలి సోకడం వల్ల అంటువ్యాధులు వస్తాయని నమ్మేవారు. గాలిలో రోగకారక క్రిములని మోసుకొచ్చే వస్తువుల వల్ల అంటు వ్యాధులు కలుగు తాయని అప్పుడు ఎవరికీ తెలీదు. సొంత కుంటుంబంలో జరిగిన విషాద సంఘటనలు, పాశ్చర్ తన పరిశోధనలను కలరా, మశూచి వ్యాధులకు మూలమైన వ్యాధి కారకాలను కనుగొనే దిశలో కొనసాగేట్లు చేశాయి.నేడు మనం చిన్న పిల్లలకు కలరా, మశూచి, పోలియో రాకుండా ముందుగానే వేయిస్తున్న 'టీకాలు' ఆ మహానుభావుని ఆలోచనే. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకోనే జాగ్రత్తలే మేలని ముందుగా "వ్యాక్సినేషన్" ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయవచ్చని సూచించాడు. అంతేకాదు వ్యాధి సోకినా దానిని నియం త్రించి, రూపుమాపే మందులను కూడా కనుగొనేందుకు మార్గం చూపించాడు.**



పాశ్చర్ తన ప్రయోగాలను ఉపయోగించి సూక్ష్మజీవులు వాస్తవానికి ఇతర సూక్ష్మజీవుల నుండి ఉత్పత్తి అవుతాయని, ఊరికే గాలిలోంచి ఊడిపడవని నిరూపించారు. నేడు లక్షలాది అంటు రోగాలను తగ్గించేందుకు మన ఆధునిక వైద్యశాస్త్ర రంగంలో మందులున్నాయి. దానికి ఎంతో కృషి సల్పిన, నేటికీ నిత్యం శ్రమిస్తున్న ఎంతో మంది సూక్ష్మ జీవశాస్త్రవేత్తలకు లూయిా పాశ్చర్ వంటి వారు ఏర్పరిచిన శాస్త్రీయ విధానమే మూలాధారం.లూయిా పాశ్చర్ (డిసెంబరు 27, 1822 %-% సెప్టెంబరు 28, 1895) ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల ఆవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారుచేశాడు. రాబర్ట్ కోచ్, ఫెర్డినాండ్ కాన్తో పాటు జీవశాస్త్ర వ్యవస్థాపక త్రయంలో ఒకరు. పాలు ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశ పెట్టిన వ్యక్తిగా సుపరిచితుడు. ఈ పద్ధతిని నేడు "పాశ్చరైజేషన్" అంటారు. కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. పాశ్చర్ కొన్ని అద్భుత ప్రయోగాలు చేసి సూక్ష్మ జీవులు ఒకదాన్నుండి ఒకటి పుడతాయని, గాల్లోంచి ఊడి పడవని నిరూపించాడు. ఆయన ప్రతిపాదించిన రోగకారక క్రిమి సిద్ధాంతం (%+వతీవ్ ష్త్రవశీతీఎ శీట ఒఅంముంవ%) వైద్య శాస్త్రంలో ఒక విప్లవాత్మకమైన భావనగా చెప్పుకోవచ్చు. అంతేకాక ఆయన వ్యాధి యొక్క వ్యాప్తిని అరికట్టేందుకు ఆస్పత్రులలో చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్రతా పరమైన పద్ధతులు ప్రవేశ పెట్టాడు. పాశ్చర్ అత్యంత సునిశితమైన, క్రమబద్ధమైన ప్రయోగాలు చేసి ఎన్నో ప్రమాద కరమైన సూక్ష్మజీవులను కనుగొన్నారు. ఆ సూక్ష్మజీవులని అరికట్టే వాక్సీన్ లు రూపొందించి మనుషులనే కాక, జంతువులను కూడా ఎన్నో భయంకరమైన వ్యాధుల నుంచి కాపాడారు.పాశ్చర్ 1822 సంవత్సరం డిసెంబరు 27న ఫ్రాన్స్ లోని డోల్ గ్రామంలో జన్మించాడు. పాశ్చర్ పాఠశాలకు వెళ్ళకుండా కొంతవరకు విద్యావంతుడయ్యాడు. చిత్రలేఖనంలో మంచి ప్రతిభ కనపరిచేవాడు. తల్లిదండ్రులతో పాటు ఇరుగుపొరుగు వారివి, స్నేహితులవి బొమ్మలు పెయింట్ చేశాడు. గణితం, భౌతిక, రసాయనిక శాస్త్రాలంటే ఇష్టమున్న పాశ్చర్ ఉపాధ్యాయ జీవితాన్ని గడపాలను కొనేవాడు. పదహారేళ్ల వయసులో కాలేజీ చదువు కోసం పారిస్ లో అడుగుపెట్టాడు. డాక్టరేట్ పూర్తిచేసి 1848లో స్ట్రాస్ బర్గ్ విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూతురు మేరీ లారెంట్ ను పెళ్ళిచేసుకోగా, అయిదుగురు పిల్లలు పుట్టినా, టైఫాయిడ్ వల్ల ఇద్దరు, మశూచి వల్ల ఒకరు, ముగ్గురు మరణించారు. పాశ్చర్ అంగారక పదార్థాలు ధ్రువిత కాంతిని ఏ విధంగా విచలనం చెందిస్తాయో అధ్యయనం చేసి "స్టీరియో కెమిస్ట్రీ" అనే కొత్త రసాయన శాస్త్రాన్ని రూపొందించారు. తరువాత తన పరిశోధనలను పులియడం (ఫెర్మెంటేషన్ ) వంటి అంశాలపై కొనసాగించి సూక్ష్మక్రిములపై అనాదిగా ఉన్న భావాలను ఖండించి కొత్త సిద్ధాంతాలను రూపొందించాడు. ద్రాక్షసారా (వైన్) వల్ల వచ్చే వ్యాధులు, నిల్వచేసే పద్ధతులు, వెనిగర్ తయారీ మొదలైన అనేక అంశాలపై కొత్త విషయాలు కనుగొన్నాడు.రేబీస్ అనేది వైరస్ ల వల్ల కలిగే ఓ భయంకరమైన వ్యాధి. అది కుక్కల నుండి మనుషులకి సోకుతుంది. ఈ వైరస్ బాక్టీరియాల కన్నా అతి చిన్నదైన వస్తువు. కనుక పాశ్చర్ వాడిన సూక్ష్మదర్శినిలో ఇది కనిపించ లేదు. ఆ వైరస్ వ్యాధితో కేంద్ర నాడీ వ్యవస్థ పై ప్రభావితం చేస్తుంది. పాశ్చర్ ఆ వ్యాధి సోకిన జంతువుల వెన్నుపాము నుంచి ద్రవం సంగ్రహించి, వివిధ పద్ధతుల చేత ఆ ద్రవం యొక్క రోగ తీవ్రతని క్షీణపరిచి, ఆ ద్రవాన్ని తిరిగి కుక్కల మీదకి ఎక్కించి రేబీస్ కి వాక్సీన్ ని రూపొందించారు.కోళ్లకు వచ్చే కలరా వంటి పారుడు వ్యాధిపై పరిశోధన జరిపి వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను బలహీనపరచి ఇతర కోళ్ళకు ఎక్కించి వాటిలో రోగనిరోధక శక్తి పెరిగి తర్వాత కాలంలో రోగం రాకుండా రక్షిస్తుందని నిర్ణయానికి వచ్చారు. 1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు. ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. అందువలన మనిషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాడు.పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్ప బలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం. పాశ్చర్ సూక్ష్మ జీవశాస్త్రంలో అత్యుత్తమ గౌరవమని పిలిచే లీవెన్ హోక్ బహుమతిని 1895లో పొందాడు. రెండు సార్లు గుండె పోటు, తరువాత పక్షవాతం వచ్చినా జీవితాంతం పరిశోధన చేసి మానవాళికి వెలకట్టలేని సేవ చేసిన పాశ్చర్ 1895 సెప్టెంబరు 28న పరమపదించారు. లూయిస్ పాశ్చర్ జ్ఞాపకర్థంగా ఆయన మరణించిన రోజైన సెప్టెంబరు 28న ప్రపంచ రేబీస్ దినోత్సవం జరుపు కుంటారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

**పవర్ పాలిటిక్స్ 'రిస్క్'**

# కౌంట్‌డౌన్ మొదలైంది!

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ప్రస్తుతం ఉద్రిక్త ఉత్కంఠ నింపుకున్నాయి. పండుగల హడావుడి, పల్లెల్లో నిశ్శబ్దంగా ఓ పెను రాజకీయ యుద్ధం రాజుకుంటోంది. మునుపెన్నడూ లేని విధంగా, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వ యంత్రాంగం వేగం పెంచింది. రిజర్వేషన్ల పజిల్ ఎప్పుడు లీక్ అవుతుందా అని ఆశావహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా, ఆదిలాబాద్ జిల్లా పల్లెల్లో మొదలైన ఈ 'పవర్ ప్లాన్', రాష్ట్రంలోని 33 జిల్లాలకు విస్తరిస్తోంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీజేపీ, అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్.. మూడు పార్టీలలోనూ టికెట్ల కేటాయింపు కోసం జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు (గ్రూప్ వార్స్) పీక్స్‌కు చేరాయి. రిజర్వేషన్లు, గ్రూప్ రాజకీయాలు, భారీ నిధుల వినియోగం.. త్రిముఖ దాడిలోనే స్థానిక ఎన్నికల ఫలితాలు దాగి ఉన్నాయనేది నిర్వివాదాంశం.రిజర్వేషన్ల 'క్లైమాక్స్' వేగం వెనుక రాజకీయం: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం అసాధారణ వేగాన్ని ప్రదర్శిస్తోంది. ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తయ్యాయి. ఇప్పుడు నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది బీసీ రిజర్వేషన్ల జీవో దాని అమలు. ఉన్నతాధికారుల ఆమోదం కోసం ఫైళ్లు కదులుతున్నాయి. హడావుడిగా రిటర్నింగ్ అధికారులకు శిక్షణా తరగతులు (ట్రైనింగ్ సెషన్స్) నిర్వహిస్తున్నారు. ఈ ప్రక్రియలన్నీ ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ విడుదల కావచ్చనే సంకేతాన్ని పంపుతున్నాయి. ఎవరికి గండం: ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లలో వచ్చే మార్పులు అనేక మంది మాజీ ప్రజాప్రతినిధుల రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తాయి. ఈ రిజర్వేషన్ల 'పజిల్' ముందే తెలుసుకోవడానికి పార్టీలు రహస్య ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తేవడం, అనధికార సమాచారం సేకరించడం వంటివి జరుగుతున్నాయి. ఇవే ప్రస్తుతం పాలిటిక్స్‌లో 'రిస్క్ ఫ్యాక్టర్'ను అమాంతం పెంచుతున్నాయి. రిజర్వేషన్లు లీక్ అయితే, పార్టీలు తమ బలమైన అభ్యర్థులను వెంటనే రంగంలోకి దించి పవర్ ప్లాన్‌ను అమలు చేయవచ్చు.

**'హస్తం' 'కమలం'లో గ్రూప్ వార్స్.. అంతర్మథనం:** ఆదిలాబాద్ జిల్లాలో బీజేపీ బలంగా ఉంది. అధికార కాంగ్రెస్‌కు ఇదొక సవాలు. ఈ ఇరు పార్టీల్లోనూ అంతర్గత రాజకీయాలు తీవ్రమై, స్థానిక ఎన్నికల వేడిని మరింత పెంచుతున్నాయి. జిల్లాలోని బీజేపీ ఎమ్మెల్యేలు ఒక వైపు, గతంలో పార్టీకి పనిచేసిన సీనియర్ నేతలు, మాజీ నాయకులు మరోవైపు వర్గాలుగా విడిపోయారు. తమ అనుచరులకు టికెట్లు ఇప్పించుకోవాలని నేతలు పోటీ పడుతున్నారు. ఈ గ్రూప్ తగాదాల వల్ల పార్టీ ఓటు చీలిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఉత్సాహంతో, కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో పట్టు పెంచుకోవాలని చూస్తోంది. ఇక్కడ కూడా పీసీసీ, డీసీసీ వర్గానికి మధ్య టిక్కెట్ల కేటాయింపు విషయంలో అంతర్గత విభేదాలు తలెత్తాయి. 'అధికార పార్టీలోనే వర్గ పోరు ఉంటే, విజయం కష్టమే' అనే అభిప్రాయం పల్లె ప్రజల్లో ఉంది. సెమీ-ఫైనల్స్: ఈ స్థానిక ఎన్నికలు రాబోయే శాసనసభ ఉప-ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలకు సెమీ-ఫైనల్స్గా ఇరు పార్టీలు భావిస్తున్నాయి. అందుకే, గ్రూప్ రాజకీయాల నియంత్రణ కోసం అధిష్ఠానం బలమైన సమన్వయ కమిటీలను రంగంలోకి దింపింది. బీఆర్ఎస్ వ్యూహం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత, ప్రతిపక్షంలో ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) స్థానిక సంస్థల ఎన్నికలను 'కమ్ బ్యాక్' వేదికగా ఉపయోగించుకోవాలని చూస్తోంది. పాత ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులపై ఉన్న వ్యతిరేకతను తగ్గించుకోవడానికి, బీఆర్ఎస్ అధిష్ఠానం స్థానిక ఎన్నికల్లో చాలా చోట్ల కొత్త ముఖాలను (క్లీన్ స్లేట్) రంగంలోకి దించాలని యోచిస్తోంది. పల్లెల్లో ఇప్పటికీ బలమైన ఓటు బ్యాంకు క్యాడర్ బలం బీఆర్ఎస్‌కు ఉండటం వారికి కలిసొచ్చే అంశం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కొద్ది నెలలే అయినా, బీఆర్ఎస్ నాయకులు స్థానిక స్థాయిలో ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలులో జాప్యం వంటి అంశాలను ప్రముఖంగా ప్రచారం చేయాలని వ్యూహ రచన చేశారు. నిధులు, అభివృద్ధి అంశాలను లేవనెత్తి ప్రజల దృష్టిని ఆకర్షించాలని చూస్తున్నారు. పార్టీలకు అతీతంగా గెలిచే అవకాశం ఉన్న పాత నాయకులను తిరిగి పార్టీలోకి ఆకర్షించడం, టికెట్ ఇవ్వడం ద్వారా విజయావకాశాలు పెంచుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది.

**'పవర్ ప్లాన్'లో నిధుల వినియోగం.. డబుల్ రిస్క్:** స్థానిక ఎన్నికల్లో నిధుల వినియోగం, అసాధారణ స్థాయిలో పెరిగిపోయింది. ఈ నిధులే రాజకీయ 'రిస్క్'ను పెంచుతున్న ప్రధాన కారకాలు.

**-ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**

ఆరోగ్యకరమైన పండ్లతో రోజును ప్రారంభించడం వల్ల మొత్తం శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావం ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఖాళీ కడుపుతో పండ్లు తినడం వల్ల శక్తి పెరుగుతుంది, జీర్ణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది, బరువు నిర్వహణలో సహాయపడుతుంది.అయితే, ఉదయం ఖాళీ కడుపుతో కొన్ని పండ్లు మాత్రమే తినడం మంచిది. ఉదయం ఖాళీ కడుపుతో తినడానికి ఉత్తమమైన ఆరు పండ్ల వివరాలు ఇక్కడ ఉన్నాయి.

# ఖాళీ కడుపుతో ఈ పండ్లు తింటే...



**పుచ్చకాయ:**



పుచ్చకాయ నీటితో నిండిన పండు. మేల్కొన్న తర్వాత శరీరాన్ని రీహైడ్రేట్ చేసుకోవడానికి ఇది గొప్ప ఎంపిక. దీనిలోని అధిక నీటి శాతం ఎంతో ఉపకరిస్తుంది. ఇందులో అధిక విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడుతుంది.

**బొప్పాయి:**



బొప్పాయిలో 'పప్పైన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు, ప్రోటీన్‌లను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల ప్రేగు కదలికలు నియంత్రణలో ఉంటాయి. మలబద్ధకం నివారించ వచ్చు. ముఖ్యంగా పిల్లలకు బొప్పాయి ఇవ్వడం వల్ల ప్రేగులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది.

**పైనాపిల్:**



పైనాపిల్‌లో విటమిన్ సి, విటమిన్ బి6, మాంగనీస్ పుష్కలంగా ఉంటాయి. మాంగనీస్ శరీరంలో ఎంజైమ్ పనితీరు, యాంటీ ఆక్సి డెంట్ రక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఖాళీ కడుపుతో పైనాపిల్ తినడం రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వ డంలో, వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. దీని లోని ఫైబర్, బ్రోమెలైన్ ఎంజైమ్ జీర్ణక్రియ మెరుగు పరుస్తాయి.

**బెర్రీలు:**




బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, రాస్బెర్రీస్ వంటి బెర్రీలలో యాంటీ ఆక్సి డెంట్లు, ఫైబర్, విటమిన్లు పుష్కలం. ఖాళీ కడుపుతో వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రిస్తుంది. బరువు నిర్వహణలో కూడా సహాయపడుతుంది.

**అరటిపండ్లు:**



అరటిపండ్లు పొటాషియం గొప్ప వనరు. ఇది ద్రవ సమతుల్యతను, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ముఖ్యమైన ఖనిజం. ఖాళీ కడుపుతో అరటిపండ్లు తినడం ఆరోగ్యకరమైన రక్తపోటుకు మద్దతు ఇస్తుంది. ఉదయం సహజంగా శక్తి పెరుగుతుంది.


## రాత్రిళ్లు ఫోన్ ఎక్కువగా చూస్తే మీ అయుష్షు గోవిందా..!



అర చేతిలోకి ఫోన్ వచ్చాక మనలో చాలా మంది ఉదయం నుంచి రాత్రి వరకు దానితోనే గడిపేస్తుంటాం. క్రమంగా ఇది మన రోజువారీ జీవితంలో ఒక భాగమై పోతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యుల కంటే స్మార్ట్‌ఫోన్‌లు, ఇతర గాడ్జెట్‌లు అన్ని సమయాలలో విస్తృతంగా ఉపయోగించడం నేటి కాలంలో సాధారణమై పోయింది.స్మార్ట్‌ఫోన్‌లు వాడకంతో ప్రపంచం ఒక్కసారిగా మీ అర చేతిలోకి వచ్చింది. కానీ ఇవి నెమ్మదిగా, అత్యంత రహస్యంగా మీ ఆరోగ్యంపై దారుణంగా దెబ్బకొడతాయని మీకు తెలుసా? అవును.. థానేలోని హొరిజన్ ప్రైమ్ హాస్పిటల్‌లో కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుహీల్ ధన్సే దీని గురించి ఏం చెబుతున్నారంటే..ఎక్కువసేపు స్క్రీన్ సమయం తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తాయని చెబున్నారు. ఉక్కువసేపు ఫోన్ స్క్రీన్ చూడటం.. ఎక్కువసేపు కూర్చోవడం, సరైన భంగిమ లేకపోవడం, రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవడం, సరైన బ్రేక్ ఫాస్ట్ తీసుకోకపోవడం వంటి వాటితో ముడిపడి ఉంటుంది. ఇవన్నీ తీవ్రమైన గుండె రోగాలకు దారితీస్తాయని అంటున్నారు. మీరు ఎక్కువసేపు స్క్రీన్‌లను చూడటం వల్ల వచ్చే కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. దీనిని సాధారణ అలసటగా తోసిపుచ్చవచ్చు. కానీ తరచుగా అవి కనిపిస్తే మాత్రం వెంటనే అలర్ట్ అవ్వాలని డాక్టర్ ధన్సే అంటున్నారు. ముఖ్యంగా అలసట, తలనొప్పి, నిద్ర లేకపోవడం, దడ, మాటల్లో చెప్పలేని ఆందోళన వంటివి ముందస్తు హెచ్చరిక సంకేతాలు. రాత్రిపూట ఫోన్ నుంచి వెలువడే నీలి కాంతి వల్ల శరీర గడియారం కూడా దెబ్బతింటుంది. ఇది అధిక రక్తపోటు, బరువు పెరగడం, మధుమేహం వంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది. ఇవన్నీ గుండె జబ్బులకు దారితీసే ప్రమాద కారకాలే.స్క్రీన్‌టైమ్ మీ మొత్తం ఆరోగ్యంపై బహుముఖ ప్రభావాన్ని చూపుతుంది. వంగి ఉన్న భంగిమ వల్ల మెడ నొప్పి, నిరంతరం స్క్రోలింగ్ చేయడం వల్ల మణికట్టు బిగుసుకుపోవడం వంటి తీవ్రమైన హృదయ సంబంధ ప్రమాదాలకు దారి తీస్తాయి. సుదీర్ఘకాలం ఒకే చోట కూర్చుని నిష్క్రియాత్మకంగా ఉండటం వల్ల రక్త ప్రసరణ తగ్గుతుంది. దీనివల్ల సిరల్లో రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుంది. నిశ్చల జీవనశైలి రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయానికి దారి తీస్తుంది. ఇవన్నీ గుండెపోటు, స్ట్రోక్‌లకు బలమైన కారకాలు. అధిక ఒత్తిడి, స్క్రీన్‌ను అతిగా ఉపయోగించడం వల్ల నిద్రలేమి వేధిస్తుంది. ఇలాంటి వ్యక్తులలో క్రమరహిత గుండె లయలను (అరిథ్మియా) ప్రేరేపిస్తాయని డాక్టర్ ధన్సే తెలిపారు. అనేక అధ్యయనాల ఆధారంగా, స్క్రీన్‌లపై 4 నుండి 6 గంటల కంటే ఎక్కువ సమయం గడిపే వారికి మెటబాలిక్ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇది కరోనరీ ఆర్టరీ వ్యాధి వచ్చే అవకాశాన్ని నేరుగా పెంచుతుంది.గుండెను కాపాడుకోవడానికి దినచర్యపై తగిన శ్రద్ధ పెట్టాలని కార్డియాలజిస్ట్ డాక్టర్ ధన్సే సూచించారు. ప్రతి 30-40 నిమిషాలకు చిన్న విరామాలు తీసుకోవాలి. ఈ సమయాన్ని క్రమంగా సాగదీయాలి.

### పీరియడ్స్ టైంలో

## తలస్నానం చేస్తే ఏమవుతుంది?



పీరియడ్స్ సమయంలో తల స్నానం చేయకూడదని చాలా మంది అంటుంటారు. అందుకే చాలా మంది ఈ సమయంలో తల స్నానం మానేస్తారు. అయితే దీని వెనుక నిజంగా ఏదైనా కారణం ఉందా?అనే విషయం ఇక్కడ తెలుసుకుందాం..నిజానికి చాలా ఇళ్లలో ఇప్పటికీ పీరియడ్స్ సమయంలో స్త్రీలను వంటగదిలోకి కూడా అనుమతించరు. ఇలాంటి దురాచారాలు మన దేశంలో వేళ్లూనుకుపోయాయి. వీటిని అంత తేలిగ్గా వదిలించుకోవడం మన సమాజంలో సాధ్యంకాదు.ఇలాంటి అపోహల్లో పీరియడ్స్ సమయంలో తల స్నానం చేయకూడదు అనేది ఒకటి. అందుక చాలా మంది మహిళలు ఈ సమయంలో తల స్నానం చేయరు. కొందరు అసలు స్నానం కూడా చేయరు.నిజానికి పీరియడ్స్ సమయంలో పరిశుభ్రత చాలా అవసరం. పీరియడ్స్ సమయంలో ఎంత ఎక్కువ పరిశుభ్రతను పాటిస్తే అంత మంచిది. పీరియడ్స్ సమయంలో ప్రతిరోజూ స్నానం చేయడం అస్సలు మర్చిపోకూడదు.పీరియడ్స్ సమయంలో స్నానం చేస్తే శరీరం సాంత్వన పొందుతుంది. ఇది అసౌకర్యాన్ని తగ్గించడంలోనూ సహాయపడుతుంది. రోజుకు రెండుసార్లు స్నానం చేయడం ఇంకా మంచిది.

## రోజూ ఒక్క గ్లాస్ నిమ్మరసం తాగితే చాలు..




నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు మీసొంతం!
నిమ్మకాయ నీరు విటమిన్ సి, ఖనిజాలతో నిండి ఉంటుంది. ఇది శరీరానికి సహజ శక్తి పానీయంగా పనిచేస్తుంది. దీని పోషకాలు శరీరాన్ని ఉత్తేజపరచడానికి, అలసటను తగ్గించడానికి సహాయపడతాయి.యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉన్న నిమ్మరసం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది జలుబు, ఫ్లూ, సీజనల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి మీకు సహాయపడుతుంది.క్రమం తప్పకుండా నిమ్మరసం తాగడం వల్ల టాక్సిన్స్ బయటకు వెళ్లిపోతాయి. మీ వ్యవస్థ శుభ్రం అవుతుంది. కాలేయం పనితీరు మెరుగుపడుతుంది. బరువు పెరగడానికి కష్టపడుతున్నవారికి.. నిమ్మరసం ఒక సహజమైన సహాయంగా చెప్పవచ్చు. ఇది జీవక్రియను పెంచుతుంది. క్రేవింగ్స్ తగ్గిస్తుంది.కొవ్వు తగ్గించడంలో సహాయపడుతుంది.ఉదయం ఒక గ్లాసు గోరువెచ్చని నిమ్మరసం తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఉబ్బరం తగ్గిస్తుంది. ఎసిడిటీని సమర్థవంతంగా తగ్గిస్తుంది. నిమ్మరసంలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి మొటిమలను తగ్గిస్తాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా, స్పష్టంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.నిమ్మరసం రక్తపోటును నియంత్రిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి.. గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. గుండెను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తుంది. అంతేకాకుండా ఇది కిడ్నీలను శుభ్రపరచి, ఆరోగ్యంగా ఉంచుతుంది.నిమ్మకాయ నీరు తాజా శ్వాసను అందించడమే కాకుండా, కావిటీస్, పంటి నొప్పి, చిగురువాపు వంటి దంత సమస్యలను కూడా నివారిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మకాయ నీరు తాగడం ఉత్తమం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రోజంతా శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది.




### టైర్లపై ఉండే Q లేదా R అక్షరాల

## అర్థం ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు!




కొత్త కారు లేదా బైక్ కొనుగోలు చేసేటప్పుడు మనం తరచుగా దాని ఇంజిన్, మైలేజ్, డిజైన్, లక్షణాలపై దృష్టి పెడతాము. కానీ వాటి టైర్ల గురించి పెద్దగా పట్టించుకోరు.టైర్లపై కూడా ఎన్నో విషయాలు దాగి వుంటాయి. మీ కారును రోడ్డుపై ఉంచడమే కాకుండా, దాని భద్రత, పనితీరు రెండింటికీ బాధ్యత వహిస్తాయి. టైర్ సైడ్‌వాల్‌పై రాసిన L, M, N, P, Q, R, H, V, Z అక్షరాలను మీరెప్పుడైనా గమనించారా? వాటి అర్థం ఏంటో తెలుసా? వాస్తవానికి వేగానికి సంబంధించి రేటింగ్‌ను సూచిస్తాయి. ఈ అక్షరాలు మీ కారు సురక్షితంగా నడపగల గరిష్ట వేగాన్ని నిర్ణయిస్తాయి.

**స్పీడ్ రేటింగ్ అంటే ఏమిటి?**
స్పీడ్ రేటింగ్ అంటే టైర్ ఎంత గరిష్టంగా సురక్షితంగా పని చేయగలదో నిర్ణయించే సామర్థ్యం. ఈ రేటింగ్ పరీక్షించిన తర్వాత నిర్ణయిస్తారు. ప్రతి టైర్‌పై ఆంగ్ల అక్షరాల టైర్లను తయారు చేస్తారు. మీకు ఒక ఉదాహరణ చెప్పాలంటే.. టైర్ Q అని ఉన్నట్లయితే అది 160 km/h వేగాన్ని తట్టుకోగలదని అర్థం. అయితే "R" అని ఉంటే అది 170 km/hవేగాన్ని తట్టుకోగలదని అర్థం. అలా టైర్లపై ఉండే ఆంగ్ల అక్షరాలు వేగానికి సంబంధించినవిగా సూచిస్తాయి.


**సరైన స్పీడ్ రేటింగ్ ఉన్న టైర్‌ను ఎంచుకోవడం ఎందుకు ముఖ్యం?**
భద్రత మీరు మీ వాహనం గరిష్ట వేగం కంటే తక్కువ వేగం రేటింగ్ ఉన్న టైర్లను నడుపుతుంటే టైర్ వేడెక్కి పగిలిపోవచ్చు. ఇది ప్రమాద ప్రమాదాన్ని పెంచుతుంది. పనితీరు - సరైన వేగ రేటింగ్ ఉన్న టైర్ వాహన స్థిరత్వం, నియంత్రణను నిర్వహిస్తుంది. ముఖ్యంగా హైవేలపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు. ఇవి ఎక్కువ కాలం పాటు ఉంటాయి. దాని సామర్థ్యాన్ని బట్టి టైర్ మెరుగ్గా పనిచేస్తుంది.
ఈ రేటెడ్ టైర్లకు గరిష్ట సురక్షిత వేగం గంటకు 120 కి.మీ.
స్పీడ్ రేటింగ్ దీని అర్థం టైర్ 160 కి.మీ/గం వరకు సురక్షితంగా ఉంటుంది. ఇది సాధారణంగా ఆఫ్-రోడ్ వాహనాలు. SUVలు, కొన్ని ట్రక్కులలో కనిపిస్తుంది. ఇక్కడ అధిక-వేగ పనితీరు కంటే టార్క్, గ్రిప్ ముఖ్యమైనవి.
స్పీడ్ రేటింగ్ ఇది 170 కి.మీ/గం వేగం వరకు సురక్షితం. రేటెడ్ టైర్లు సాధారణంగా పికప్ ట్రక్కులు, కొన్ని భారీ వాహనాలకు అమర్చబడి ఉంటాయి.మీరు స్పోర్ట్స్ కారు నడుపుతుంటే, టైర్లకు Q, R రేటింగ్ మాత్రమే ఉంటే అవి మీ వాహనానికి తగినవి కావు. అలాంటి వాహనాలకు సాధారణంగా V Z రేటింగ్ ఉన్న టైర్లు అవసరమని నిపుణులు చెబుతున్నారు.

**టైర్లను ఎంచుకునేటప్పుడు ఏ విషయాలను గుర్తుంచుకోవాలి?**
యజమాని మాన్యువల్‌ని తనిఖీ చేయండి: కారు తయారీదారు మాన్యువల్ దాని మోడల్‌కు సిఫార్సు చేసిన వేగ రేటింగ్‌లు, టైర్ పరిమాణాలను స్పష్టంగా పేర్కొంటుంది.డ్రైవింగ్ విధానాన్ని అర్థం చేసుకోండి: మీరు నగరంలో తక్కువ దూరం డ్రైవ్ చేస్తే, చాలా ఎక్కువ స్పీడ్ రేటింగ్ ఉన్న టైర్లు అవసరం లేదు. అయితే మీరు ఎక్కువ దూరం డ్రైవ్ చేస్తే, హైవేపై అధిక వేగంతో డ్రైవ్ చేస్తే కంటే ఎక్కువ రేటింగ్ ఉన్న టైర్లను ఎంచుకోండి.లోడ్ సూచిక టైర్లకు స్పీడ్ రేటింగ్ మాత్రమే కాకుండా లోడ్ ఇండెక్స్ కూడా ఉంటుంది. ఇది టైర్ సపోర్ట్ చేయగల గరిష్ట బరువును సూచిస్తుంది. నాణ్యత, బ్రాండ్ స్థానిక టైర్లపై స్పీడ్ రేటింగ్ వాస్తవ పరీక్షకు సరిపోలకపోవచ్చు. అందుకే ఎల్లప్పుడూ విశ్వసనీయ బ్రాండ్ నుండి టైర్లను ఎంచుకోండి.

**దానిని విస్మరించడం ఎందుకు ఖరీదైనది కావచ్చు?**
భారతదేశంలో చాలా ప్రమాదాలు సరైన టైర్లను ఉపయోగించడం వల్ల సంభవిస్తాయి. టైర్లపై ఉన్న హోదాలు కేవలం సాంకేతికపరమైనవని అనుకుంటారు.

### ఇక పెట్రోల్, డీజిల్ సంగతి మర్చిపోండి

# మారుతి నుంచి హైబ్రిడ్ కార్లు..!




తన మార్కెట్‌ను బలోపేతం చేయడానికి మారుతి సుజుకి రాబోయే సంవత్సరంలో (బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం), బలమైన హైబ్రిడ్, ఫ్లెక్స్-ఫ్యూయల్ మోడళ్లను ప్రవేశపెట్టడం ద్వారా పవర్‌ట్రెయిన్ వ్యూహాన్ని అనుసరించాలని యోచిస్తోంది.ఆటోమేకర్ ప్రధానంగా బలమైన హైబ్రిడ్ వాహనాలపై దృష్టి సారిస్తోంది. దాని మాస్-మార్కెట్ ఉత్పత్తుల కోసం ఇన్-హౌస్ సిరీస్ హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్‌లను అభివృద్ధి చేస్తోంది. ఇంతలో రాబోయే ప్రీమియం మారుతి మోడళ్లలో టయోటా నుండి సేకరించిన అట్కిన్సన్ సైకిల్ హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్‌లు ఉంటాయి. ఈ హైబ్రిడ్ కార్లు పెట్రోల్ ఇంజిన్, ఎలక్ట్రిక్ మోటారు రెండింటినీ ఉపయోగిస్తాయి. తక్కువ ఉద్గారాలు, మంచి ఇంధన సామర్థ్యాన్ని అందిస్తాయి.ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ పెరుగుతున్న నేపథ్యంలో 'హైబ్రిడ్' అనే పదం చర్చల్లో ఉంది. చాలామందికి ఎలక్ట్రిక్, హైబ్రిడ్ కారు మధ్య తేడా తెలియదు. హైబ్రిడ్ కారు అంటే సంప్రదాయ ఇంజిన్ ఎలక్ట్రిక్ మోటార్ ఇంజిన్ కలయికగా చెప్పవచ్చు. ఇందులో పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఇంజిన్‌కి ఒక ఎలక్ట్రిక్ మోటారు జతచేసి ఉంటుంది. కొన్ని హైబ్రిడ్ కార్లు పూర్తిగా ఎలక్ట్రిక్ మోటార్లపై నడుస్తాయి. కొన్ని ఇంధన ఇంజిన్లతో నడుస్తాయి. కారులో ఈ రెండూ కలిసి పనిచేస్తాయి. హైబ్రిడ్ కారులో అధిక ఓల్టేజీ బ్యాటరీ ఉంటుంది. ఈ బ్యాటరీ ప్యాక్ ఇంధన వినియోగాన్ని తగ్గిస్తుంది.

మారుతి నుండి 4 హైబ్రిడ్ కార్లు:
మారుతి సుజుకి 2026 చివరి నాటికి కనీసం నాలుగు శక్తివంతమైన హైబ్రిడ్ కార్లను పరిచయం చేస్తుంది. అధికారిక లాంచ్ టైమ్‌లైన్, ఉత్పత్తి వివరాలు ఇంకా ప్రకటించనప్పటికీ, రాబోయే శ్రేణిలో ఫ్రాంక్స్ హైబ్రిడ్, కొత్త తరం బాలెనో, ప్రీమియం సబ్-4 మీటర్ ఉంటాయి.

**మారుతి ఫ్రాంక్స్ హైబ్రిడ్:**
ఇటీవలే టెస్టింగ్‌లో కనిపించిన మారుతి ఫ్రాంక్స్ హైబ్రిడ్.. దాని బలమైన హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్‌ను కలిగి ఉన్న బ్రాండ్ మొదటి మోడల్ అవుతుంది. ఇది 2026 ప్రథమార్థంలో షోరూమ్‌లలోకి వస్తుందని భావిస్తున్నారు. ఈ కాంపాక్ట్ క్రాస్‌ఓవర్ (అటానమస్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్) సూట్‌ను కూడా కలిగి ఉంటుందని స్పై ఫోటోలు వెల్లడిస్తున్నాయి.

**బాలెనో, మినీ ఎంపీవీ:**
ఫ్రాంక్స్ హైబ్రిడ్ తరువాత తదుపరి తరం బాలెనో హ్యాచ్‌బ్యాక్, జపనీస్-స్పెక్ సుజుకి స్పేసియా ఆధారంగా ఒక మినీ ఎంపీవీ కూడా త్వరలో ప్రారంభమవుతుంది. రెండు మోడళ్లలో మారుతి సుజుకి కొత్త హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్ ఉంటుంది.

**హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్:** మారుతి సుజుకి తన స్విఫ్ట్ హ్యాచ్‌బ్యాక్‌లో ఉపయోగించిన 1.2-లీటర్, 3-సిలిండర్ సిరీస్ పెట్రోల్ ఇంజిన్‌ను హైబ్రిడ్‌గా మార్చడానికి సన్నాహాలు చేస్తోంది. మీడియా నివేదికల ప్రకారం, ఈ హైబ్రిడ్ టెక్నాలజీ టయోటా అట్కిసన్ సైకిల్ సిస్టమ్ కంటే పొదుపుగా ఉంటుంది. ఇది 35 కి.మీ/లీ కంటే ఎక్కువ ఇంధన సామర్థ్యంతో సిరీస్ హైబ్రిడ్ సిస్టమ్ అవుతుంది.
ప్రీమియం ఈ ఇండో-జపనీస్ ఆటోమేకర్ 4.5 మీటర్ల కంటే ఎక్కువ పొడవు, మూడు వరుసల సీట్లను కలిగి ఉండే ప్రీమియం %ాఖఎ%పై కూడా పని చేస్తోంది. ఇది గ్రాండ్ విటారా ప్లాట్‌ఫామ్, ఇంజిన్‌లను పంచుకుంటుంది. టాటా సఫారీ, హ్యుందాయ్ అల్కాజార్, మహీంద్రా700, హెక్టర్ ప్లస్ వంటి వాటికి పోటీగా ఉంటుందని భావిస్తున్నారు.

### ఆర్‌బిఐ కీలక నిర్ణయం..

## ఇక బ్యాంకులు 15 రోజుల్లోగా పరిష్కరించాలి




**లేకుంటే కస్టమర్లకు పరిహారం చెల్లించాల్సిందే!**
మరణించిన కస్టమర్ల బ్యాంక్ ఖాతాలు, లాకర్లకు సంబంధించిన క్లెయిమ్‌లను 15 రోజుల్లోగా పరిష్కరించాలని, వారి నామినీకి నిధులను పంపిణీ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుక్రవారం కొత్త నిబంధనలను జారీ చేసింది.బ్యాంక్ ఆలస్యం చేస్తే నామినీకి కూడా పరిహారం చెల్లించాల్సి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది. మరణించిన కస్టమర్ల క్లెయిమ్‌లను త్వరగా, స్థిరంగా ప్రాసెస్ చేయడానికి ఈ నియమాలు రూపొందించింది. అదనంగా మెరుగైన కస్టమర్ సేవను అందించడానికి డాక్యుమెంటేషన్ ప్రక్రియను సరళీకృతం చేసి ప్రామాణీకరించారు. ఈ నియమాలు మార్చి 31, 2026 నాటికి అమలులోకి వస్తాయని ఆర్బీఐ పేర్కొంది.
**పోస్టల్ వినియోగదారులకు అలర్ట్..** ఇక స్పీడ్ పోస్ట్ డెలివరీలో కీలక మార్పులు

**ఈ నియమాలు ఏ విషయాలకు వర్తిస్తాయి?**
ఈ నియమాలు మరణించిన వ్యక్తి డిపాజిట్ ఖాతాలు, సేఫ్ లాకర్లు, బ్యాంకులో ఉంచిన ఇతర సేఫ్‌లపై క్లెయిమ్‌లకు వర్తిస్తాయి. ఖాతాలో నామినేషన్ లేదా సర్వైవర్‌షిప్ నిబంధన ఉంటే బ్యాంకు నామినీ లేదా సర్వైవర్‌షిప్ నిబంధనను కలిగి ఉంటే బ్యాంకు బకాయి ఉన్న మొత్తాన్ని నామినీ లేదా సర్వైవర్‌కు చెల్లించాలి. అలాగే ఇది బ్యాంకు బాధ్యత నుండి బయటపడిన ట్లుగా పరిగణిస్తారు. క్లెయిమ్ మొత్తం తక్కువగా ఉన్న ట్లయితే అంటే సహకార బ్యాంకులకు రూ. 5 లక్షల వరకు, ఇతర బ్యాంకులకు రూ.15 లక్షల వరకు ఉంటే బ్యాంకు సరళీకృత విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది. అయితే మొత్తం ఎక్కువగా ఉంటే బ్యాంకు వారసత్వ ధృవీకరణ పత్రం లేదా చట్టపరమైన పత్రాలను అభ్యర్థించవచ్చు.

**లాకర్లు, సేఫ్‌ల కోసం నియమాలు:**
మరణించిన వ్యక్తి లాకర్ లేదా సేఫ్ పై దావాలకు కూడా నియమాలు ఉన్నాయి. బ్యాంకు అవసరమైన అన్ని పత్రాలను స్వీకరించిన 15 రోజులలోపు దావాను పరిష్కరించాలి. అలాగే హక్కుదారునితో సంప్రదించిన తర్వాత లాకర్‌ను జాబితా చేయడానికి తేదీని షెడ్యూల్ చేయాలి.

**ఆలస్యం అయితే ఏమి జరుగుతుంది?**
డిపాజిట్ ఖాతా క్లెయిమ్‌లు - బ్యాంకు 15 రోజుల్లోపు క్లెయిమ్‌ను పరిష్కరించడంలో విఫలమైతే, ఆలస్యానికి కారణాన్ని వివరించాలి. అలాగే ఆలస్య కాలానికి ప్రస్తుత బ్యాంకు వడ్డీ రేటు ం సంవత్సరానికి 4% చొప్పున సెటిల్‌మెంట్ మొత్తానికి వడ్డీని చెల్లించాలి. లాకర్ క్లెయిమ్‌లు -లాకర్ లేదా సేఫ్‌ను క్లెయిమ్ చేయడంలో ఆలస్యం జరిగితే బ్యాంకు ప్రతి రోజుకు రూ. 5,000 పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఈ నియమాలు కస్టమర్లకు సౌకర్యాలు కల్పించడానికి, మరణించిన వ్యక్తి ఖాతా లేదా లాకర్‌కు సంబంధించిన క్లెయిమ్‌లు త్వరగా, ఖచ్చితంగా ప్రాసెస్ అవుతాయని నిర్ధారించడానికి రూపొందిం చింది ఆర్బీఐ. నామినీలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవడం ద్వారా ప్రక్రియను సులభతరం చేయడం, పారదర్శకంగా చేయడం లక్ష్యం.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం । తెలంగాణ
28 సెప్టెంబర్ 2025
ninadam.in

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



నాచారం, సెప్టెంబర్ 27 (నినాదం) : నాచారం డివిజన్‌లో జీఎస్టీ అభియాన్ కార్యక్రమం నాచారం డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో జీఎస్టీ అభియాన్ జిల్లా సభ్యులు ప్రకాష్ అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం జరిగింది. పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల కోసం జీఎస్టీ సవరణలు చేసి ధరలు తగ్గించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ సవరణలతో నాచారం డివిజన్‌లో ప్రజలకు ధరలు తగ్గి ఉపశమనం లభిస్తోంది. ఈ సంస్కరణలతో మోడీ పేద ప్రజల హృదయాలలో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. జిల్లా సభ్యులు ప్రకాష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పలు షాపులను సందర్శించి జీఎస్టీ సవరణలపై ప్రజల స్పందనను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు అభిషేక్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, ఉప్పల్ మహిళ కన్వీనర్ అనిత పద్మారెడ్డి, డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, మహిళ మోర్చా అధ్యక్షురాలు మంజుల వాణి, యువమోర్చా నాయకులు బాలకృష్ణ, డివిజన్ బీజేపీ నాయకులు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, ఆనంద్ గుప్తా, రమేష్, శ్రీనివాస్ యాదవ్, దర్శనాల వెంకటేష్, మూల వెంకటేష్, వరలక్ష్మి, లావణ్య, పార్వతి, నారాయణ రెడ్డి, వెంకటేష్ బ్యాంకు, కిషోర్, బాల, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### అట పాటలతో సందడి చేసిన అధికారులు సిబ్బంది



మేడ్చల్ మల్కాజిగిరి సెప్టెంబర్27, (నినాదం): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరపున జిల్లా వైద్య ఆరోగ్య, కో ఆపరేటివ్, పరిశ్రమలు, సమాచార శాఖల ఆధ్వర్యంలో అంబరాన్ని అంటే విధంగా బతకమ్మ సంబరాలు జరిగాయి. తీరొక్క పూలతో పెద్దగా బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో ఘనంగా బతుకమ్మను ఆడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, డిఎం అండ్ హెచ్ ఓ ఉమాగౌరీ, కో ఆపరేటివ్ అధికారి వెంకటరెడ్డి, సమాచార శాఖ అధికారులు నాగాంజలి, స్వర్ణలత సాంస్కృతిక కళాకారులు, మహిళ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయదశమి మహోత్సవ వేడుకలు

### నవరాత్రి వేడుకల్లో వారాహి అమ్మవారి వేషధారణలో ప్రజలను అనుగ్రహించిన అమ్మవారు

### శ్రీ వారాహి అమ్మ వారి పాశుపతం హోమంలో పాల్గొన్న కొలను శ్రీనివాసరెడ్డి



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం) : విజయదశమి శరన్నవ రాత్రి మహోత్సవంలో భాగంగా ఆరవ రోజు వారాహీ అమ్మవారి రూపములో నిజాంపేట్ ప్రజలకు దర్శనమిచ్చి అనుగ్రహించింది. వారాహి అమ్మవారు వరాలు ఇచ్చు తల్లి, కోరిన కోరికలు తీర్చి అన్నిటా జయము కలగజేయునని, కోర్టు, నవగ్రహ దోషం తొలగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేలా అనుగ్రహిస్తుందని ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొలను శ్రీనివాస్ రెడ్డి, లీడర్ శ్రీ కొలన్ నరసింహారెడ్డి ఆయన ధర్మపత్ని పద్మ ప్రజలు కోరిన కోరికలు తీరాలి అందరూ సుఖ సంతోషాలతో వర్థిల్లాలని దోషములన్ని తొలగిపోవాలని కోరుతూ నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో అద్భుతమైన శ్రీ వారాహీ పాసుపతం హోమం లో పాల్గొని అమ్మవారిని ఆరాదించారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, కడియాల ఇందిరా, శ్రీశైలం యాదవ్, గిరీష్ కుమార్, నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులపై చాయ్ కెఫీ యాజమాని శ్యామ్ దాడి



### గాయాల పాలైన కార్మికులను ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చి చికిత్స

### చాయ్ కేఫీ షాపును ధ్వంసం చేసిన పారిశుద్ధ్య కార్మికులు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్27 (నినాదం) : దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికుల పై చాయ్ కెఫీ యాజమాని శ్యామ్ దాడి చేసి గాయపరిచారు. రోడ్డు పై చెత్తను వేయకూడదని హెచ్చరించి నందుకు దుద్దు సురేందర్, బాల మని, కొమ్ము వెంకటలమ్మల పై రక్తం వచ్చేట్టు దాడి పాలుపడ్డాడు. గాయాల పాలైన కార్మికులను స్థాని కులు బహదూరపల్లి లోని ఎస్.వి ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిం చారు. ఈ సంఘటన పై స్పందించిన తోటి కార్మికులు, వారి సంఘాలు చాయ్ కెఫీ షాపు ను ధ్వంసం చేసి అనంతరం గండిమైసమ్మ ప్రధాన రహరి చౌరస్తా పై బైఠాయించి అందోళన చేపట్టారు. దాడికి పాలుపడిన చాయ్ కెఫీ ఓనర్ శ్యామ్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. దీంతో నర్సాపూర్ బాలానగర్ రూట్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపో యింది. ఈ విషయంపై దుండిగల్ మున్సిపల్ కమీషనర్ స్పందించి, దాడిని ఖండించారు.గాయాల పాలైన వారిని పరామర్శించారు, ఇలాంటి హేమైన చర్యకు పాలుపడిన వ్యక్తిని రిమాండుకు పంపించాలని పోలీసులకు సూచించారు. ఇక నుండి రోడ్డు పై చెత్త వేసేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని స్పష్టంచేశారు. శ్యామును పోలీసులు అదుపులోకి తీస్కొని విచారిస్తున్నట్లు సమాచారం.

## అమ్మవారి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి

### ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి



సిద్దిపేట నినాదం : నంగునూరు మండలం లోని శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలు లో భాగంగా రాజగోపాలపేట, పాలమాకుల, బద్దిపడగ, దర్గపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గ దేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ వ్యాపరవేత్త వంగరాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలల్లో భాగంగా నన్ను మీ గ్రామానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉంది.అన్నారు దుర్గ దేవి ఆశీస్సులతో మీరు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అందరూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు.

## చెత్త నుండి కరెంటు హైదరాబాద్‌కు రెండో ర్యాంకు



జవహర్ నగర్, సెప్టెంబర్ 27 (నినాదం): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డులో నిర్మించిన రెండో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ప్రారంభవానికి సిద్ధమవుతోంది. రాబోయే రెండేళ్లలో మరో మూడు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని జిహెచ్ఎంసి అధికారులు చెబుతున్నారు. చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే నగరాల్లో హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు తద్వారా విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నామని స్వావలంబన దిశగా విద్యుత్ ఉత్పత్తిలో పురోగతి సాధిస్తున్నామని, చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే నగరాల్లో హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## శామీర్ పేట్ ఐటిఐ కాలేజీలో ఏటీసీ సెంటర్‌ను కలెక్టర్ మను చౌదరి




మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్27, (నినాదం): ఎటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) సెంటర్ల ద్వారా మీలోని నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని బయటికి తీసి మీకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ఐటిఐ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. శనివారం శామీర్ పేట్ మండలంలో ఐటిఐ కాలేజీలో జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ఎటిసి సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీలోని నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని బయటికి తీసేందుకు ఐటిఐ లను పునరుద్దరించి నిరుద్యోగయువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఎటిసి సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మారుతున్న టెక్నాలజీకనుగుణంగా మీరు ఆలోచించి ఆవిష్కరణలను రూపొందించాలని అన్నారు. మీరు నేర్చుకునే అంశం గురించి తప్పకుండా మీ తోటి వారితో చర్చించాలని తద్వారా అంశం పై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. మీలోని భయాన్ని విడిచి నలుగురిలో మాట్లాడేలా మిమ్మల్నిమీరు తీర్చి దిద్దుకోవలన్నారు. అందువల్ల భవిష్యత్తులో ధైర్యంగా ఇంటర్వ్యూలలో సమాధానం ఇవ్వగలుగుతారని విద్యార్థులకు హిత బోధ చేసారు. చాలా వరకు విద్యార్థులకు ఇంటర్వ్యూలలో థియరీ నాలెడ్జ్ ఉంటుంది కాని ప్రాక్టికల్ నాలెడ్జ్ లేకపోవడం ద్వారా ఉద్యోగాలు రావడం లేదని, ఈ సమస్యనధిగమించేందుకే ప్రభుత్వం ఎటిసి సెంటంర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి నుండి మీరు థియరీ తోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవాలన్నారు. ఎన్ని విషయాలు తెలిసి ఉన్నప్పటికి వాటి గురించి బయటకి చెప్పగలిగినప్పుడే గుర్తింపు వస్తుందని అన్నారు. మీలోని సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోని ఏదో ఉద్యోగం కోసం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే విధంగా పేద్దగా ఆలోచించాలని విద్యార్థులకు తెలిపారు. మీరు చదివే అంశాల గురించి ఎక్కువగా విశ్లేషణ చేస్తుంటే మీకు కొత్త కొత్త ఆలోచనలు వస్తుంటాయని వాటిలో ముఖ్యమైన అంశాల గురించి చర్చించాలని సూచించారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి కలెక్టర్ ఎటిసి సెంటర్లోని మిషనరీలకు పూజ చేసారు. అనంతరం కలెక్టర్ ఎటిసి సెంటర్లోని గదులను కలియ తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాధిక, ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ లలిత, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న విజయ్ రామ్ రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ చంద్రగిరి నగర్ లో జై భవాని, జై శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో డివిజన్ వి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న గౌడ్, రవి కిరణ్, సుమన్, శంకర్, శివ నాయక్, కన్నా, నిర్వాహకులు నిర్మల్ కుమార్, నరేందర్ రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సైబర్ వారియర్స్‌కు టీషర్టుల పంపిణీ



వికారాబాద్, సెప్టెంబర్27 (నినాదం) : వికారాబాద్: జిల్లాలో సైబర్ నేరాలపై ప్రజలలో అవగాహన పెంపొందించడానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో టి జిసి ఎస్ బీ ) నుండి అందించిన ప్రత్యేక టీ షర్టులను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఉన్న సైబర్ వారియర్స్‌కు పంపిణీ చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఆన్‌లైన్ మోసాలు, ముఖ్యంగా ఆర్థిక మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, గుర్తు తెలియని లింక్‌లు మరియు ఫిషింగ్ వంటి వాటిపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని హితవు పలికారు. సైబర్ వారియర్స్ యొక్క బాధ్యతను ప్రత్యేకంగా గుర్తిస్తూ, గ్రామీణ ప్రాంతాలు, విద్యా సంస్థలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, ప్రజలకు సురక్షితంగా ఉండే మార్గాలు తెలియజేయ డం వారి ముఖ్య కర్తవ్యం అని తెలిపారు. అంతేకాక, జిల్లా ఎస్పీ సైబర్ వారియర్స్‌కు తదుపరి స్థాయి శిక్షణ (ముందస్తు శిక్షణ ), డిజి టల్ ఫోరెన్సిక్స్, నేర పరిశోధనా పద్ధతులపై నిరంతర శిక్షణ అంది ంచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సైబర్ వారియర్స్ పూర్తి ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి సృష్టించుకోవాలి



జిన్నారం, నినాదం : బొల్లారం, సెప్టెంబర్ 27:-బొల్లారం మున్సిపల్ పరిధిలో శనివారం స్థానికంగా నిర్వాహకుడు పరమేష్ ఏర్పాటు చేసిన సెలూన్ షాపును ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా సొంత అవకాశాలను సృష్టించుకోవడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. నిర్వాహకుడు పరమేష్ ఆలోచన మరో నలుగురికి ఉపాధి కల్పించేలా ఉందని ప్రశంసించారు. స్థానికులు అరిఫ్, సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వర్షంతో స్థంభించిన జనజీవనం



వికారాబాద్, సెప్టెంబర్ 27(నినాదం) : ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో శనివారం జనజీవనం స్థంభించింది. వాగులు నాలాలు రెట్టింపు వరద ప్రవాహంతో ఉరకలేశాయి. ఆయా ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్, వృతిక్ జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తదితరులు పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. చెరువులు అలుగు పారాయి. పంటలు నీటమునిగాయి. రోడ్లు ధ్వంసమైయ్యాయి. కోట్ పల్లి మండలానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి సుల్తాన్పూర్ వద్ద వాగుదాటుతూ గల్లంతు కాగా బంటారం మండలంలో శవమై కనిపించాడు. దీంతో స్వగ్రామం కొత్తపల్లి లో విషాదఛాయాలు అలుముకున్నాయి.

## ఆధునితన సాంకేతికను యువత ఉపయోగించుకోవాలి

### అడిషనల్ కలెక్టర్ నితేయేందర్ రెడ్డి



అల్వాల్, సెప్టెంబర్ 27 (నినాదం) : ప్రస్తుత పరిస్థితులనుగుణంగా ఆధునితన సాంకేతిక పరిజ్ఞానాన్ని యువత వినియోగించుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూతెలంగాణలో ఉన్న 65 ఐటిఐ సెంటర్లను కొన్నింటిని అందులో అల్వాల్ ఐటిఐ ను అధునాతన సాంకేతిక కేంద్రంగా పరిగణలోకి తీసుకొని 45 కోట్లు వ్యయంతో కూడిన బిల్డింగు మరియు పరికరాలతో కూడిన కేంద్రం ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి అల్వాల్ తహసిల్దార్ రాములు కార్పొరేటర్ విజయశాంతి రెడ్డి ఐటిఐ ప్రిన్సిపల్ శంకరయ్యలతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ టాటా టెక్నాలజీ అధునాతన పరిజ్ఞానంతో ముందుకు సాగుతున్నామని విద్యార్థులు ఈసదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ రెడ్డి, బి యాదగిరి, రంగరాజ్ ,నీ శైలజ, శేఖర్ రెడ్డి, శరణ్ గిరి, సురేందర్ రెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ వన్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన అల్వాల్ వాసి



అల్వాల్, సెప్టెంబర్ 27 (నినాదం) : పాత అల్వాల్ చెందిన చీటి సాయిచరణ్, ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 199 ర్యాంక్ సాధించి ఆర్టీఓగా రవాణా శాఖలో ఎంపిక అయ్యారు. చీటి మోహన్ రావు , సరళ దంపతుల ద్వితీయ కుమారుడైన సాయి చరణ్, ప్రభుత్వ ఉద్యోగి అయిన తన తండ్రి ద్వార స్ఫూర్తి గాథ 7 సంవత్సరాలుగా సివిల్ సర్వీసెస్ పరీక్షలకి సన్న ద్ధం అవుతున్నారు.యుపిఎస్సి మెయిన్స్ 2025తో కలిపి మొత్త మ్ 4 సర్లు మెయిన్స్ పరీక్ష రాసారు . అంతే కాకుం డా టీజీపీఎస్సీ నిర్వహించిన డీఏఓ పరీక్షలో రాష్ట్రంలో 15వ ర్యాంకు, గ్రూప్ 2 రాష్ట్రానికి 23వ ర్యాంక్ సాధించా రు. ప్రస్తుతం జీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్నారు. తాన తల్లి తండ్రి కోరికను నేరవేర్చి నం దుకు చాలా సంతోషంగా ఉంది అని, తనకి అన్నీ వెలలా అండగా నిలిచినా అన్న, వదీనలకు మరియు స్నేహితులు, కుటుంబసభలకు కృతజ్ఞత తెలిపరు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తెలంగాణ ప్రజానీకం శ్రమిస్తా అని తేలిపారు..

## వికారాబాద్‌లో పర్యటించిన హైకోర్టు జడ్జి రాజేశ్వేర్ రావు



వికారాబాద్, సెప్టెంబర్ 27(నినాదం) : వికారాబాద్ జిల్లాలో శనివారం హైకోర్టు న్యాయమూర్తి రాజేశ్వర్ రావు జిల్లాలో పర్యటిం చారు. వికారాబాద్ అనంతగిరిలో కొలువు దీరిన అనంతపద్మానాభ ఆలయాన్ని సందర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. వికారాబాద్ జిల్లాకు పోర్టు పోలియో జడ్జి గా నియమితులైయినా తరువాత మొదటిసారిగా వికారాబాద్ జిల్లాకోర్టుల సముదాయాన్ని సందర్శించారు. వికారాబాద్ న్యాయవాద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరు చెయ్యాలని, కోర్టు నూతన భవనాన్ని త్వరగతిన ప్రారంభించాలని జస్టిస్ నామవరపు రాజేశ్వర్ రావు వినతి పత్రము అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాదాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి. జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్. సీనిర్ సివిల్ జడ్జి . వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శాంతి లత. పరిగి జూనియర్ సివిల్ జడ్జి.నాగుల శిల్ప. కొడంగల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీరామ్. తాండూర్ జూనిర్ సివిల్ జడ్జి శివలీల, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బస్వారాజ్, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ముల్కీ ఉద్యమంలో ప్రజల పక్షాన నిలబడిన దీశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ

### జేఎంసీ కమిషనర్ ఎన్.వసంత



జవహర్ నగర్, సెప్టెంబర్27 (నినాదం): ముల్కీ ఉద్యమంలో ప్రజల పక్షాన నిలబడిన గొప్ప దీశాలి కొండా లక్ష్మణ బాపూజీ అని అతను పోరాటానికి వెనకడుగు వేయని ఆదర్శప్రాయుడు కొండా లక్ష్మణ బాపూజీ అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత అన్నారు. కొండా లక్ష్మణ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ వసంత ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో ఉండి వారి అభ్యున్నతే తన అభ్యున్నతిగా భావించి పనిచేసిన కార్యశీలి బాపూజీ అని, 1940 న్యాయవాద వృత్తి చేపట్టినది మొదలు చివరి శ్వాస వరకు పీడితుల పక్షాన పేదల పక్షాన నిలబడి ఆనాటి ఏడో నిజాం ఉస్మాని ఖాన్ మొదలు ఆధిపత్య భావజాలంతో అహంకారపూరితంగా వ్యవహరించిన నాయకులను ఎవరిని వదిలిపెట్టలేదని తన తమ పరాయి భేదం లేకుండా అన్యాయాన్ని ఎదిరించిన గొప్ప దీశాలి అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రజా జీవనం ప్రారంభించిన బాపూజీ 1945లో కాంగ్రెస్ పార్టీలో చేరి అడ్వకేట్ గా రాణిస్తూనే ప్రజా ఉద్యమాలతో మమేకమయ్యారనీ, హైదరాబాద్ అసెంబ్లీకి 1952లో జరిగిన తొలి ఎన్నికల్లో అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు అన్నారు. ముల్కీ ఉద్యమంలో ప్రజల పక్షాన నిలబడి ఆ తర్వాత డిప్యూటీ స్పీకర్గా మంత్రిగా వివిధ హోదాలలో పని చేసిన వ్యక్తి అని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా బాపూజీ కీలక పాత్ర పోషించాడని 96 ఏళ్లు దాటిన వయసులో కూడా అటు ఢిల్లీ మొదలు తెలంగాణలో గల్లీల వరకు గ్రామస్థాయి కార్యకర్త మొదలు జాతీయస్థాయి నాయకులు ఎంతో మందిని కలిసి పనిచేసిన గొప్ప వ్యక్తి అని, కేసిఆర్ గద్దర్ పాశం యాదగిరి మందకృష్ణ విమలక్క యూనివర్సిటీ విద్యార్థులు వివిధ జాక్ సకలజనుల సమ్మె సబ్బండ వర్గాల తోటి తెలంగాణ కోసం కొట్లాడిన ప్రతి ఒక్కరికి కొండా లక్ష్మణ బాపూజీ అండగా నిలబడ్డారని తెలిపారు. తెలంగాణ ఉద్యమం బహుజనుల్లోకి తెచ్చుకో రావడానికి చైతన్యం పొందడానికి బాపూజీ కార్యాచరణ ప్రధాన కారణమని తెలిపారు. తెలంగాణ కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన నిస్వార్థ సేవకుడని తెలంగాణ కోసం సర్వం దార పోసిన బాపూజీ అటు సహకార రంగంలోనూ వెనుకబడిన తరగతుల అభ్యున్నతి పేరిట సామాజిక న్యాయం కోసం మండల కమిషన్ అమలు కోసం నేతన్నల ఆకలి చావుల నివారణ కోసం బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమాలు నడిపిన దీశాలి అని అన్నారు. అహర్యంతో నిజమైన తెలంగాణ గాంధీగా ప్రజలు పిలుచుకునే ముద్దు పేరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ లలిత, డి ఈఈ మాధవాచారి, మేనేజర్ వెంకటేశం, టి పి ఎస్ స్రవంతి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే పువ్వులను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ

### జిల్లా కలెక్టర్ కే. హైమావతి



సిద్దిపేట నినాదం: శనివారం జిల్లా అధికార యంత్రాంగం ఐడిఓసిలో అధికారికంగా బతుకమ్మ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కే. హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ తో కలిసి మహిళల ఉద్యోగినిలతో బతుకమ్మ ఆడారు. వివిధ శాఖల మహిళలు సంప్రదాయక దుస్తులను ధరించి పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో ఐడిఓసి ఆవరణలో సిద్ధం చేసిన ప్రాంతానికి విచ్చేసి ఉత్సాహంగా బతుకమ్మ పండుగలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ ప్రపంచంలోనే పువ్వులను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని ఈ పండుగను ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో అన్ని ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులతో వైభవంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎంతో పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులు ఎంతో సంతోషంగా ఈ పండుగలో పాల్గొన్నారని జిల్లా కలెక్టర్ గా ఒక మహిళగా ఈ కార్యక్రమంలో పాల్గొని తోటి మహిళా ఉద్యోగులతో బతుకమ్మ పండుగ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ మాట్లాడుతూ ఎప్పుడు ఆఫీస్ పనులతో బిజీగా ఉండే మనం సాంప్రదాయ బద్ధంగా ఈ బతుకమ్మ పండుగ సందర్భంగా ఇలా బతుకమ్మ పండుగలో పాల్గోనడం ఎంతో ఆనందాన్నిస్తుందని తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ పండుగ విశిష్టతపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో బహుమతులు సాధించిన ఇ. సాయి సంతోషి, డి. సృజన, జి. మనస్విని లకు, షార్ట్ ఫిలిం కాంపిటీషన్ విజేత ముంజ గిరిబాబు లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దిన వివిధ ప్రభుత్వ శాఖలకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో, సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిబాబుకు పురస్కారం

సిద్దిపేట నినాదం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఆయా ప్రభుత్వ శాఖల మహిళ అధికారులు,ఉద్యోగులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా షార్ట్ ఫిల్మ్ డాక్యుమెంటరీ పోటీల్లో జిల్లా కేంద్రానికి చెందిన ముంజ గిరిబాబు అవార్డు కు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ హైమావతి అవార్డును ప్రదానం చేసి గిరిబాబు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ,జాయింట్ కలెక్టర్ అబ్దుల్ హైమద్, డిపిఆర్ఓ రవికుమార్ ,ఐఎంపీఆర్ డిప్యూటీ ఈఈ భూపాల్ ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మచ్చలేని నేత కొండా లక్ష్మణ్ బాపూజీ

## తెలంగాణ కోసం తన నివాసాన్నే త్యాగం చేసిన నాయకుడు

### కొండా లక్ష్మణ్ బాపూజీకి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘన నివాళి




**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం)**

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉపసభాపతిగా, మంత్రిగా, శాసనసభ్యునిగా అనేక పదవులు చేపట్టినా మచ్చలేని నాయకుడిగా సేవలందించిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ తరం నాయకులకు స్ఫూర్తిదాయకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఈరోజు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ ఉద్యమ పతాక కొండా లక్ష్మణ్ బాపూజీ. చేనేత సహకారోద్యమానికి నాయకత్వం వహించిన నాయకుడు. నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబావుటా ఎగరేసి తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకను చాటిన మహానేత. బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత నిజాయితీకు నిలువుటద్దం.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ఇంటినే త్యాగం చేసిన జల ద్రుశ్య ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ.,నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు బాపూజీ. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన నాయకుడు. చేనేత, చేతివృత్తుల కార్మికుల కంచంలో అన్నం మెతుకుగా మారిన మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ టోపీ పెట్టుకుని 'సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీ' పేరుతో పౌర హక్కుల కోసం పోరాడి అనేక సార్లు జైలుకు వెళ్లిన యోధుడు బాపూజీ. ఆధిపత్యాన్ని సహించని వ్యక్తిత్వం బాపూజీ సొంతం. తన జీవితమంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం అనే లక్ష్యాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. నిజాం రాజును అంతమొందిస్తే తప్ప హైదరాబాద్ సంస్థాన ప్రజలకు విముక్తి లేదని భావించిన బాపూజీ మీర్ ఉస్మాన్ అలీఖాన్ పై బాంబు దాడికి వ్యూహం రచించి అమలు చేసిన వ్యూహకర్త. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిర్బంధించబడిన నాయకులకు పార్టీలతో నిమిత్తం లేకుండా ఉచిత న్యాయ సహాయం అందించిన గొప్ప న్యాయవాది బాపూజీ. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉపసభాపతిగా, మంత్రిగా, శాసనసభ్యునిగా మచ్చలేని నాయకుడిగా సేవలందిస్తూ ఈ తరం నాయకులకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. తెలుగు నేలపై సైకిల్యాత్ర, పాదయాత్రలకు శ్రీకారం చుట్టిన మొట్ట మొదటి వ్యక్తి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకుడు కొండా లక్ష్మణ్. 'తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటిన నేత బాపూజీ. తెలంగాణ తల్లికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం నినదించిన ప్రతి ఒక్కరికీ అండగా నిలిచిన మహనీయుడు మన బాపూజీ కొండా లక్మణ్ జీ. 96 సంవత్సరాల పండు ప్రాయంలో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ లో తెలంగాణ కోసం దీక్ష చేశారంటే బాపూజీకి తెలంగాణ పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. బాపూజీ విలువలు, త్యాగం, పట్టుదల, నిజాయితీ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం.అన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిద్దాం

### మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్

**జమ్మికుంట, సెప్టెంబర్ 27 (నినాదం)**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తులలో కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రముఖుడని, ఆయన ఆశయాలను అందరూ కడదాక కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీ కార్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఆనాడు నిజం నిరంకుశ పాలనకు, బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యక్తిరేకంగా పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో గాంధీయ మార్గంలో పోరాటం చేసిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఇంటిని సైతం త్యాగం చేసిన వ్యక్తి ఆయన అని కమిషనర్ అయాజ్ కొనియాడారు. తెలంగాణ వస్తే మన నీళ్ళు మనకు వస్తాయని, మన నిధులు మనకు వస్తాయని, మన యువతకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఆయన చేసిన పోరాటం ఒక పునాది అని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్మారకంగా నేడు ఆర్టికల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన 1952లో శాసన సభ్యునిగా, రెండు పర్యాయాలు రాష్ట్ర మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా పదవులు అధిరోహించారని, చివరకు రాష్ట్ర మంత్రిగా అవకాశం వచ్చిన తెలంగాణ ప్రత్యేక సాధన కోసం తృణప్రయంగా లక్ష్మణ్ బాపూజీ వదులుకున్నాడని ఆయన అన్నారు. నేటి యువత ఆయన చూపిన మార్గంలో, ఆయన ఆశయాలను కొనసింగించాలని ఆయన కోరారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, జె. ఏ. వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందంలతో ఈ ఈ శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్లు పలువురు పాల్గొన్నారు.



## వికసిత్ భారత్‌లో యువత పాత్ర కీలకం

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం)**

వికసిత్ భారత్ లో యువత పాత్ర కీలకమని, యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం లో వరంగల్ జిల్లా వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమ గోడ ప్రతిని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ,వికసిత భారత్ ని నిర్మించేందుకు యువత అంతా ఒక్కతాటిపైకి వచ్చి, దేశ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే త్వరతగతిని దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. యువత స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకోని క్రమశిక్షణ, విలువలు, దేశభక్తి, సామాజిక స్ఫూర్తితో ముందుకి సాగాలన్నారు., ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 2047 వరకు భారత దేశాన్నీ విశ్వ గురువుగా , వికసిత భారత్ గా చేయడమే లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రస్తుతం వికసిత్ భరత్ యంగ్ లీడర్స్ క్విజ్ లో యువత అందరు పాల్గొనాలని, క్విజ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికీ ప్రధాన మంత్రి ని కలిసే అవకాశం తో పాటు జాతీయ యువజన ఉత్సవాల లో పాల్గొనే అవకాశం కూడా ఉందని తెలిపారు. వాగ్దేవి కళాశాల లో త్వరలో నిర్వహించే వికసిత్ భరత్ సదస్సు కు వస్తానని బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. అలాగే వికసిత్ భారత్ కార్యకమాన్ని ముందుకు తీసుకెళ్తున్న కళాశాల జాతీయ సేవ పథక కార్యక్రమ అధికారి ప్రొఫెసర్ మొహమ్మద్ ఆజమ్ ని వాగ్దేవి కళాశాల విద్యార్థుల ను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుంజేటి శివ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం)**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు ఆధ్వర్యంలో శనివారం రోజున ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి 110 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, తాజా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ, తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తిగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేశారు 1947 లో కింగ్ కోటి నుంచి బయటకు వచ్చిన నిజం నవాబుల పైకి బాంబు విసిరిన సంఘటనలో నిందితుడిగా బడుగు బలహీన వర్గాల కోసం రాజకీయ జీవితంలో బడుగు బలహీనతల కోసం తెగించి కొట్లాడిన వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవిని త్యజించిన త్యాగశీలి మలిదశ తెలంగాణ ఉద్యమకారుల కోసం నిలుచునే నీడ లేకుంటే జలదృశ్యం లో ఉన్న తన ఇంటిని సైతం కేరాఫ్ అడ్రస్ గా మార్చి త్యాగం చేసిన వ్యక్తి వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాసాల రమేష్ గుజ్జ శ్రీనివాస్ గుంజేటి శివకుమార్ తణుకు సాయికృష్ణ మాసం గణేష్ గర్దాస్ సతీష్ వేముల చంద్రశేఖర్ స్వర్గం నరసయ్య రంగు సంపత్ దేవసాని సత్యనారాయణ వేణు పోరెడ్డి శ్రీధర్ కచ్చకాయల రాజేంద్రప్రసాద్ బుస అనిల్ ఓడ్నాల రవీందర్ ఓబిసి మోర్చ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతో మాత్రమే బీసీ రిజర్వేషన్లు సాధ్యమైంది

### రిజర్వేషన్ల ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ మంత్రి పొన్నం ప్రభాకరన్న కృషి ఎనలేనిది

### పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్

**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం)**



రాష్ట్రంలోని స్థానిక సంస్థలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుంటూ పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు , కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్ ఇతర ముఖ్య నేతలు హాజరైనారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు దేశ చరిత్రలో మొట్ట మొదటి సారి తెలంగాణ రాష్ట్రంలో కులగలను చేపట్టి మేమేంతో మాకు అంత అనే నినాదంతో బీసిలకు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం స్థానిక సంస్థలో రిజర్వేషన్లు కల్పిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వం లో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం జీవో నెంబర్ 3 విడుదల చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, సామాజిక రాజకీయ వేదికలో బీసీలు వెనుకబాటు నేపథ్యంలో వారి సంక్షేమం సాధికారత అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వాగతించి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా నిలవాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, కాంగ్రెస్ నాయకులు నాగుల సతీష్, నూనె గోపాల్ రెడ్డి, పోతుగంటి శ్రీనివాస్, మాదాసు శ్రీనివాస్ ఆకుల నరసయ్య, మూల రవీందర్ రెడ్డి, పొన్నం శ్రీనివాస్, పడిశెట్టి భూమయ్య, రామిడి తిరుపతిరెడ్డి, కుంభాల రాజకుమార్, విన్నం రజిత రెడ్డి, స్వప్న, యాగండ్ల అనిల్, ఆనంద్, కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ బదిలీ

### ఆలయంలో మొక్కులు చెల్లించిన నాయకులు

వేములవాడ, సెప్టెంబర్ 27 (నినాదం) : రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బదిలీ కావడం పట్ల కొంతమంది నాయకులు ఆలయంలో మొక్కులు చెల్లించుకున్న వీడియా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో కొంతమంది నాయకులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కలెక్టర్ బదిలీతో జిల్లాకు మంచి రోజులు వచ్చాయని పేర్కొంటూ కొబ్బరికాయలు కొట్టడం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఇదిలా ఉండగా కలెక్టర్ బదిలీపట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత కొద్దీ రోజులుగా కలెక్టర్ తీరు పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ తో పాటు నాయకులు అసహనంతో ఉన్నట్లు సమాచారం. ప్రజాపాలన దినోత్సవాల్లో కలెక్టర్ ప్రోటో కాల్ పాటించకపోవడంతో ప్రభుత్వ విప్ అసహనానికి గురైన విషయం తెలిసిందే. కాగా పలువురు బిసి సంఘాల నేతలు తమ నాయకుడిని అవమానించారంటూ ఆరోపిస్తూ కలెక్టర్ పై ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కలెక్టర్ బదిలీ విషయం ప్రస్తుతం జిల్లాలో ఎటు చూసిన చర్చనీయాంశంగా మారింది.




## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

### బాధ్యతలు స్వీకరించిన రూరల్ ఎస్ ఐ చల్లా వెంకట్రాజం

**వేములవాడ, సెప్టెంబర్ 27 (నినాదం):**

మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని వేములవాడ రూరల్ ఎస్ఐ చల్లా వెంకట్రాజం అన్నారు. గతంలో రూరల్ ఎస్ఐగా వున్న అంజయ్య స్థానంలో వెంకట్రాజం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ రౌడీషీటర్లు, సస్పెక్ట్స్, ట్రబుల్ మంగర్లు, గ్రామాలలో శాంతి భద్రతల కు విఘాతం కలిగించే వ్యక్తుల పై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఎవరైనా చట్ట పరిధి దాటి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అనవసరం గా కేసులు చేసుకొని ఇబ్బంది పడొద్దన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## బతుకమ్మ ఘాట్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

### మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

**జమ్మికుంట, సెప్టెంబర్ 27 (నినాదం)**

తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయానికి, సంస్కృతికి నిలువెత్తు దర్పణంగా నిలిచే బతుకమ్మ ఘాట్ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం బతుకమ్మ ఘాట్ లను మున్సిపల్ కమిషనర్ మహమ్మద అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని నింపే బతుకమ్మ ఆటలు మహిళలు ఆనందోత్సాహాలతో నిర్వహించుకునేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వార్డులలో, బతుకమ్మ ఘాట్ లు , కాలేజీ గ్రౌండ్ వద్ద టవర్ లైట్స్ , సిరిస్ బల్బ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందంలతో ఈ ఈ శ్రీకాంత్, సానిటరీ జవాన్లు పలువురు పాల్గొన్నారు.





## ప్రణవ్ సహకారంతోనే మూడో వార్డు అభివృద్ధి

### నిధులు మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి నేతల మాటలు హాస్యాస్పదం

### మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి

**జమ్మికుంట సెప్టెంబర్ 27 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి మూడో వార్డులో సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోటి మాట్లాడుతూ, మూడో వార్డు అభివృద్ధికి స్పెషల్ డెవలప్మెంట్ పండు నుండి సిసి రోడ్లు డ్రైనేజీకి బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు నిధులు తీసుకొచ్చానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఆరోపించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు సహకారంతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని దీన్ని బిజెపి నేతలు తాము చేసామని చెప్పుకోవడం విచిత్రంగా ఉందని అన్నారు. ఇలాంటి అసత్యపు ఆరోపణలను ప్రజలను నమ్మొద్దని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఇలాంటి అసత్యపు ప్రచారాలు చేస్తే సహించేది లేదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ నాయకులు బోనగిరి ప్రశాంత్ రెండ్ల సుమంత్ ఎడ్ల మహేందర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వ్యాధుల నిర్ధారణ శిబిరం

**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం)**



కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో రెనే హాస్పిటల్ వారి ఉచిత గుండె వ్యాధుల నిర్ధారణ శిబిరంప్రతి ఏడు ముందస్తు గుండె జబ్బుల పై వివిధ రకాల కార్యక్రమాల ద్వారా అవగాహన ప్రజల్లో ఎలాగైతే తీసుకొస్తున్నారో. ఈ సంవత్సరం కూడా ముందస్తు గుండె జబ్బుల నివారణ పై కరీంనగర్ లోనే ప్రముఖ వైద్య సంస్థ అయిన రెనే హాస్పిటల్ వారి గుండె వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ గుండె దినోత్సవం పురస్కరించుకొని సోమవారం అనగా సెప్టెంబర్ 29 రోజున. కరీంనగర్ జిల్లా పరిపాలన విభాగం. జిల్లా డిఎంహెచ్ఓ, కరీంనగర్ జిల్లా సివిల్ హాస్పిటల్ సమన్వయంతో. సెప్టెంబర్ 29, రోజున ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు. కరీంనగర్ పట్టణ ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత గుండె మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతున్నది. ఈ ఉచిత గుండె మెగా వైద్య శిబిరము కరీంనగర్ జిల్లా హాస్పిటల్ లోని రెండో అంతస్తులో వేదిక కాగా. రెనే వైద్య సంస్థల తరపున. పెద్ద, చిన్న పిల్లల గుండె సమస్యల వైద్యనిపులనే కాకుండా గుండె శాస్త్ర చికిత్స వైద్య నిపుణులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గుండెకు సంబంధించిన అన్ని రకాలు గుండె వైద్య నిపుణులచే పరీక్షించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు ఇవ్వడం జరుగుతుంది. ఇట్టి విశిష్ట కార్యక్రమాన్ని మన కరీంనగర్ జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ పమేలా సత్పతి, డిస్టిక్ డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, డిస్టిక్ సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ డా.జి వీరారెడ్డి, రెనే వైద్య సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి, డాక్టర్ రజినీ ప్రియదర్శిని రెనే వైద్య సంస్థల డైరెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుంది. కావున కరీంనగర్ జిల్లా ప్రజలందరూ మీ గుండె సమస్యలు ఏవైనా ఉంటే ఇట్టి గుండె వైద్య శిబిరం ద్వారా నివృత్తి చేసుకోవాల్సిందిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీరాజ్ శాఖా జీవోని స్వాగతిస్తున్నాం

### బిసి సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పోలాస నరేందర్

**వేములవాడ, సెప్టెంబర్ 27 (నినాదం)**



స్థానిక ఎన్నికల్లో జీ.ఓ. ఎంఎస్. నెంబర్ 9 ద్వార బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పంచాయతీ రాజ్ శాఖ జారీ చేసిన జీవోను స్వాగతిస్తున్నామని బిసి సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పోలాస నరేందర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇల్లు అలకగానే పండుగ కాదన్నట్లు, జీవో జారితో సరిపుచ్చకుండ 1995 ఎన్నికల సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు. 56.6 శాతం ఉన్న బీసీలకు, 42శాతం రిజర్వేషన్ల అమలు, బీసీల న్యాయ పోరాటంగా, బీసీల హక్కుగా భావించి, జీవోను అన్ని వర్గాలు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల జీవోను ముందుండి లేదా వెనుకుండి వ్యతిరేకిస్తే బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందని, వ్యతిరేకులకు ఎన్నికల్లో బుద్ధి చెబుతాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 9 చెల్లుబాటు కావాలని, అందుకు ప్రభుత్వం తగు

# యువతకు చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 27(నినాదం):** ప్రస్తుత ఆధునిక యుగంలో చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉంటేనే యువతకు ఉద్యోగాలు లభిస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మల్లేపల్లి హైదరాబాద్ ఐ.టి.ఐ కళాశాల ప్రాంగణం నుండి నాలుగు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లతోపాటు రాష్ట్రంలోని 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను వర్చువల్ గా ప్రారంభించారు. వనపర్తిలోని నాగవరం శివారులో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రక్కన రూ.6.76 కోట్ల వ్యయంతో కొత్తగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన ఏ.టి.సి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, దానితో పాటుగా సాంకేతికపరంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి జిల్లాలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు రూ.45.15 కోట్ల నిధులు ఖర్చుచేయడం జరిగిందని, అందులో మొత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.6.76 కోట్లు ఖర్చు చేస్తే మిగతా నిధులు మొత్తం టాటా సంస్థ వారు భరిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు కేవలం డిగ్రీలు పాస్ అయితే ఉద్యోగాలు రావడం లేదని గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి టాటా సంస్థ వారితో మాట్లాడి పరిశ్రమలలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలన్నీ శిక్షణ ద్వారా విద్యార్థులకు అందించి పరిశ్రమలలో ఉపాధి పొందే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలోని విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో చదువుకొని మంచి పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందాలని విద్యార్థులకు సూచించారు. మార్చి 2వ రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాలో పర్యటించి వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి నిధులు మంజూరు చేశారని, అవి ప్రస్తుతం టెండర్లు పూర్తి అయినందున త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలియజేశారు. చదువుకున్న నిరుద్యోగులకు వారి విద్య, సాంకేతిక అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ప్రభుత్వం డిట్ అనే పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని నిరుద్యోగులు డీట్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకొని లబ్ధిపొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో టాటా సంస్థ వారితో సమన్వయం చేసుకొని సంవత్సర కాల వ్యవధిలోనే మల్లేపల్లిలో 4, రాష్ట్ర వ్యాప్తంగా 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభోత్సవం చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కేవలం థియరీ కొంత ప్రాక్టికల్ చదువులతో డిగ్రీలు పూర్తి చేస్తే ఉద్యోగాలు రావడంలేదని అందుకే టాటా సంస్థ వారితో ఒప్పందం చేసుకొని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా పరిశ్రమల్లో ఉద్యోగాలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యత అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో శిక్షణ ఇచ్చి కోర్సు పూర్తయ్యాక టాటా వారే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని అన్నారు. విద్యార్థులకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో సీటు దొరికితే చదువు పూర్తి కాగానే ఉద్యోగం దొరికినట్లేనని విద్యార్థులకు భరోసా కల్పించారు. వనపర్తి జిల్లాకు త్వరలోనే ఇంజనీరింగ్ కళాశాల సైతం మంజూరు కాబోతుందని, జిల్లాలో విద్యార్థులు మంచి చదువులు చదువుకొని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో సీట్లు పొందిన విద్యార్థులకు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు తన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు దాదాపు 40 కోట్లు ఖర్చుచేయడం అందులో రాష్ట్ర ప్రభుత్వం పది శాతం నిధులు మంజూరు చేస్తే మిగిలిన 90 శాతం టాటా సంస్థ వారు ఖర్చు చేసి అన్ని ఆధునిక సాంకేతిక యంత్రాలు, పనిముట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఏటీసీలో ఆటోమేషన్, ఎలక్ట్రికల్ వెహికల్, రోబోటిక్ వంటి ఆధునిక కోర్సులు ఉన్నాయని, జిల్లాలోని విద్యార్థులు ఈ ఎ.టి.సి సెంటరు ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎ.టి.సి సెంటర్ లో ఈ విద్యా సంవత్సరంలో 176 సీట్లు ఉన్నాయని, వచ్చే సంవత్సరం సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని విద్యార్థులు సాంకేతిక నైపుణ్య శిక్షణ పొంది ఉద్యోగాలు పొందాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో చేరిన విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి.శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ కె.రమేష్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ, నిస్వార్థతకు ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ...

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి నిజాయితీ, నిస్వార్థతకు ప్రతీక అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1952లో తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికై ఐదు సార్లు శాసనసభ్యునిగా, మంత్రిగా పని చేసిన బాపూజి తెలంగాణ కోసం ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహనీయుడని అన్నారు. 1969లో మంత్రి పదవిని వదిలి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఆయన రాజకీయ నిబద్ధతకు నిదర్శనమని వివరించారు. బాపూజి ఆశయాలు, సిద్ధాంతాలను అందరూ అనుసరించాలని సూచించారు. మహనీయుని సేవలు నేటి యువతకు తెలియాలనే సంకల్పంతో అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాపూజిని ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి సమాజ సేవకులుగా నిలవాలని స్పష్టం చేశారు. అంతకు ముందు మంజూరు నగర్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (నినాదం):** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం తెలంగాణలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన మహనీయులను తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ వారు చూపిన అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధన కొరకు రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని ఇందులో ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుడు అనే పదానికి నిలువెత్తు నిర్వచనం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు పలు ప్రజా పోరాటాల్లో పాల్గొన్న ధీర చరిత్ర కొండా లక్ష్మణ్ బాపూజీది అన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం పరితపించిన ప్రముఖుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రజాప్రతినిధులు రాజేంద్రప్రసాద్, బీసీ. సంక్షేమ శాఖాధికారి ముజాహిద్దీన్, జిల్లా అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు, సామాజికవేత్త రాజారాం ప్రకాష్ పాల్గొన్నారు.

## యువత నైపుణ్యానికే ఆధునిక సాంకేతిక కేంద్రాలు

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** యువతకు నైపుణ్యంతో పాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో 43 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏటీసీ కేంద్రాన్ని హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. యువత ఉపాధి అవకాశాలు కల్పనకు ఆధునిక సాంకేతికత కూడిన పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు. ఏటిసి కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు పరిశ్రమలతో పాటు ప్రయివేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఏటిసి కేంద్రానికి 43 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏటిసి కేంద్రంలో 6 ట్రేడుల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించి తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రయోజకులై తల్లిదండ్రుల రుణం



తీర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఏటీసీ కేంద్రాల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇన్నోవేషన్ పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఏటీసీ కేంద్రంలో ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో భూపాలపల్లి, కాటారంలో ఐటిసి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎటిసి కేంద్రాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీసీ ప్రిన్సిపాల్ జామ్లనాయక్, కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ రాజేంద్రప్రసాద్, టిజిఐఐసి జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి, ఉపాధి కల్పన అధికారి శ్యామల, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో మహిళా సిబ్బంది, న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆటలు ఆడారు. ఆద్యంతం ఉత్సాహభరితంగా గడిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి వి. శ్రావణ్ రావు , మహిళా కార్యదర్శి ప్రియాంక , లైబ్రరీ సెక్రటరీ కంప అక్షయ, కోశాధికారి మంగళపల్లి రాజ్ కుమార్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందరపు శివకుమార్, కే.సుధారాణి, కనపర్తి కవిత, కోర్టు సిబ్బంది, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేకపూజలు



**మహాముత్తారం, సెప్టెంబర్ 27(నినాదం):** దుర్గాదేవి నవరాత్రోత్సవాల్లో బాగంగా మహాముత్తారం మండలం మీనాజీపేటలో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనం ఇస్తున్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా 41వ సారి బెగుళూరు దారం రమణయ్య స్వామి తో ప్రత్యేక పూజలు జరిపించారు. అమ్మవారి మాలధారణ భక్తులు బండి రవి తూండ్ల సతీష్ దాసరి నరసిం హారెడ్డి మోతే రాజశేఖర్ కనుకుల సతీష్ పెరుక వెంకటేష్ బోయిని ప్రవీణ్ మారిశెట్టి రతన్ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భూపాలపల్లి జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గంట దేవేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు సముద్రాల రాజగోపాల్ ఉపాధ్యక్షులు పింగిలి మల్లారెడ్డి మాజీ వార్డు సభ్యులు సముద్రాల రమేష్, తిప్పని సమ్మయ్య కొవ్వూరు తిరుపతి మోతుకూరి శ్రీనివాస్ మోతుకూరి రాజు బండి రాజయ్య ఓడేటి రాజేందర్ తులిసారి రమేష్ మేకల సాయిలు మోరేపల్లి సంతు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్ ఇంటర్‌కు దరఖాస్తులు చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 27 (నినాదం):** ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ చదువుకునేటందుకు 14 సంవత్సరాలు నిండి వ్రాయవొచ్చి చదవవచ్చునవాళ్లు ఓపెన్ టెన్త్ పూర్తి చేయాలని, టెన్త్ పాస్ అయి ఉంటే ఇంటర్మీడియట్ చేయవచ్చని మున్సిపల్ కమిషనర్ %+% శ్రీనివాసు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎంఈఓ ల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని పొదుపు సంఘాల్లో ఉన్నటువంటి అర్హత కలిగిన వాళ్ళందరూ కూడా ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ పూర్తి చేయాలని



తెలియజేసినారు . ప్రైవేటు మరియు ప్రభుత్వ సెక్టార్లో పనిచేస్తున్న వాళ్లు ప్రమోషన్ల కోసము ఇతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు మిర్యాలగూడకు 500 మంది ఉన్నారని తెలియజేశారు .ఓపెన్ టెన్త్ కు 1150 రూపాయలు ఫీజు అని ఇంటర్మీడియట్ కు 1500 రూపాయలు ఫీజ్ గవర్నమెంట్ నిర్ణయించిందని తెలియజేశారు. ఈనెల 30వ తారీకు లోపు అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ కు అప్లై చేసుకోవాలని తెలియజేశారు. ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ చేయాలనుకున్న వాళ్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల హౌసింగ్ బోర్డ్ హెడ్మాస్టర్ ని కానీ, జెడ్పిహెచ్ఎస్ ఇస్లాంపూర హెడ్మాస్టర్ ని గాని, మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా విభాగంలో కానీ సంప్రదించాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎంఈఓ బాలు నాయక్ ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ ధర్మానాయక్ , ఇస్లాంపూర జడ్. పి. హెచ్. ఎస్ హెడ్మాస్టర్ రాజు ,మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, డిఈబి వెంకన్న ,ఏఈ నవీన్, సీనియర్ అసిస్టెంట్ శంకర్ మెప్మా టిఎంసి బక్కయ్య, సి ఓ శ్రీనివాస్ మెప్మా రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్

**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 27(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో 20 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తండాలను గ్రామపంచాయతీలుగా చేసి ఐదు సంవత్సరాలు కాకముందే,ఆ సంతోషాన్ని 90 శాతం కంటే ఎక్కువ ఉన్న తండా పంచాయతీలను సర్పంచ్ ఎన్నికల్లో వేరే వారికి కేటాయించడాన్ని లంబాడీల ఐక్య వేదిక తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యాభై శాతం కంటే ఎక్కువగా జనాభా ఉన్న పంచాయతీ లను ప్రజాస్వామ్య బద్ధంగా గిరిజనులకు గత ప్రభుత్వాలు కేటాయించడం జరిగింది. రూరల్ జనాభా ఎక్కువ ఉన్న గిరిజనులకు వారి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలు అయిన జడ్పీటీసీ లలో,జెడ్పీ చైర్మన్ లలో,ఎంపీటీసీ లలో,ఎంపీపీ లలో, సర్పంచ్ లలో, ఉప సర్పంచ్ లలో , వార్డు మెంబర్ లలో రిజర్వేషన్లు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు వెలువడిన రిజర్వేషన్ కేటాయింపులను చూస్తే అర్థం అవుతుంది అని ధ్వజం ఎత్తారు. జరిగిన తప్పును వారం లోగా సరి దిద్దు కొని యాభై శాతం కంటే ఎక్కువ జనాభా



ఉన్న సీట్లను గిరిజనులకు కేటాయించాలని అలాగే,ఇతర స్థానాల్లో పది శాతం రిజర్వేషన్ లను కేటాయించాలని లంబాడీల ఐక్య వేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నాము. ఇటు మున్సిపల్,కార్పొరేషన్ ఎలక్షన్ లలో,అలాగే జిహెచ్ఎంసి ఎన్నికలో కూడా ఇక్కడ జనాభా తక్కువ ఉంది అని మమల్ని విస్మరించి ఇవ్వాళ రూరల్ ప్రాంతాలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మా పై కుట్ర చేయడాన్ని తీవ్రముగా ఖండిస్తున్నాం అని చెప్పారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**మహాదేవపూర్ సెప్టెంబర్ 27, (నినాదం):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించినందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి మండల అధ్యక్షుడు పోలు మొండయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బానసంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పక్షాన కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ ఇచ్చిన హామీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బిసి రిజర్వేషన్ జీవో ఇచ్చి హామీ నెరవేర్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోత రామకృష్ణ మాజీ ఎంపీపీ రాణిభాయి, కాళేశ్వర దేవస్థానం మాజీ డైరెక్టర్ పద్మ, కట్కం అశోక్, బుర్రి శివరాజ్, తడకల జగదీష్, అస్రార్, చిటికెసి



చక్రధర్, గుడాల శ్రీనివాస్ , భాస్కర వెంకటరమణతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు దేశ చరిత్రలోనే తలమానికం

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (నినాదం):** దేశ చరిత్రలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం అభినందనీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలోనే కాక తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జో డో యాత్ర సందర్భంగా కాశీ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర ద్వారా దేశంలో తెలంగాణలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించారని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో బీసీలకు రిజర్వేషన్ల అంశంపై నిశితంగా పరిశీలించిన రాహుల్ గాంధీ, సోనియాగాంధీ కామారెడ్డి ఎన్నికల బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన కొందరు బిసి వ్యతిరేకవాదులు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో చేసిన తీర్మానానికి సహకరించకుండా బీసీ బిల్లు ప్రవేశపెట్టకుండా అడ్డుకుంటున్నారని ఆయన



ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా బిజెపి పార్టీ నాయకులు తెలంగాణ నుంచి గెలుపొందిన 8 మంది ఎంపీలు బీసీల పట్ల చిత్తశుద్ధి చూపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, వారు వెంటనే బీసీలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ఎంతో నిశితంగా ఎక్కడ పొరపాటు లేకుండా కులగణ సర్వేను చేపట్టి బీసీల రిజర్వేషన్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ బీసీలకు 42 శాతం కేటాయించడం జరిగిందని అన్నారు. దేశంలో ఒక తమిళనాడు రాష్ట్రం తప్ప మిగతా రాష్ట్రాలలో ఎక్కడ కూడా ఇలాంటి గొప్ప నిర్ణయం ఏ రాష్ట్రం కూడా చేపట్టలేదని, తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక వర్గానికి చెందినప్పటికీ ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి పని చేస్తున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ తదితర పెద్దలకు తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం తీసుకున్న ఈ నిర్ణయం చూసి బిజెపి పాలిత రాష్ట్రాలు బుద్ధి నేర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తప్పుడు కేసులు పెట్టి బీసీల రిజర్వేషన్ బిల్లును కోర్టు కేసులు వేసి అడ్డుకుంటే బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పడానికి బీసీ ప్రజలు చైతన్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని, మరొకసారి నిరూపించడం జరిగిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలో వివిధ బిసి కుల సంఘాల నాయకులు ఐక్యమత్యంతో ఉండాలని, కొంతమంది దుర్మార్గులు చేస్తున్న కుట్రలు కుతంత్రాలను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యుగేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్, పెబ్బేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవి కిరణ్, బి.కృష్ణ, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నీట మునుగుతున్న పంటచేలు



**మహదేవపూర్ సెప్టెంబర్ 27, (నినాదం):** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట చేలు నీట మునుగుతున్నాయి. ప్రకృతి రైతులతో చెలగాట మాడుతుండటంతో రైతాంగం విలవిలలాడుతుంది. మిర్చి పంటకు పేరు గాంచిన మహాదేవపూర్ ఏరియా ఆ రైతాంగాన్ని గత రెండు సంవత్సరాలుగా రేటు లేక నిండా మునగగా ప్రస్తుతం ప్రకృతి సైతం మిర్చి రైతుకు నాన్న ఇబ్బందులు పెడుతుంది. వర్షాకాలం ముగిసింది అనుకోని మిర్చి నాటిన రైతాంగం ప్రకృతి విలయంతో నిండా మునుగుతుంది. ఇప్పటికే అప్పుల పాలైన రైతాంగం విలయ ప్రకృతి తాండవంతో కోలుకోని దెబ్బతీస్తుంది. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మహాదేవపూర్ మండలం లో రైతులు గత రెండు సంవత్సరాలుగా మిర్చికి రేటు లేక ఇబ్బందులు పడుతుంటే వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న రైతాంగం అప్పులు చేసి మరి మిర్చి సాగు చేస్తున్నారు ఈసారి మొదలే రైతాంగంపై వరుణుడు తన ప్రతాపం చూపటంతో రైతులు దిక్కు తోచని స్థితిలో పడ్డారు. గత నాలుగు రోజులగా కురుస్తున్న వర్షానికి పంట చేలు కాస్త నీట మునిగి వాగులను మరిపిస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతాంగం కుటుంబాలు ఓవైపు రేటు లేక మరోవైపు వరునుడి ప్రతాపానికి కూల్కోకుండా అయ్యాయి. మిర్చి రేటు లేకపోవడంతో పత్తి సాగు చేసిన రైతులు పత్తి చేతికొచ్చే సమయంలో తీవ్ర వర్షాలు పడుతుండటంతో పూత ఖాతా రాలిపోయి నీరు అధికమై చెట్టు మరణించేస్తాయికి వచ్చింది. ప్రభుత్వం ఆదుకుంటే తప్ప తమ జీవితాలు తట్టుకునే స్థాయిలో లేవని మండల రైతాంగం ఆవేదన చెందుతుంది.

## అన్నదాన వితరణ కార్యక్రమం



**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 27 (నినాదం) :** కీర్తిశేషులు మైలారపు వెంకన్న జ్ఞాపకార్థం 22వ వార్డులో ఆయన సతీమణి వనజ శనివారం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... మైలారపు వెంకన్న గారి జ్ఞాపకార్థం అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎవరు వృధా చేయకుండా వార్డు ప్రజలు అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . భగవంతుడు వారి కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మహిళలు అందరూ కలిసి ఐకమత్యంగా వార్డులో అమ్మవారిని ప్రతిష్టించి పూజలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ



**నూతనకల్, సెప్టెంబర్ 27 (నినాదం):** పేద ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శనివారం మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులు 22,కళ్యాణలక్ష్మి చెక్కులు 27 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, పసుల అశోక్,నాగరాజు,వీరన్న, ప్రసాద్ రావు,కృష్ణప్రశాంత్,కృష్ణ, సజ్జన్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రత్యేక కృషి

సీఎం విద్యా రంగంపై పటిష్టమైన చర్యలు
ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య సంస్థలు
ప్రభుత్వ పాఠశాలను,కళాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి
అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం
పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు





పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 27 (నినాదం) : జిల్లా కేంద్రంలోని ఐ.టి.ఐ కళాశాలలో తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు మెరుగైన విద్యావ్యవస్థను అందించేందుకు ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జ్యోతి ప్రజ్వలన చేసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,విద్యార్థులకు మెరుగైన విద్యావ్య వస్థను అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెడుతున్నారని ఎమ్మెల్యే విజయర మణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవం అనేది యువతకు గొప్ప అవకాశమని పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యాసం స్థల్లో విద్యాభ్యాసం పొంది గొప్ప స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ సర్కార్ హయం లో విద్యకు ప్రాధాన్యత ఇస్తూ పేదల అక్షరాస్య తను మెరుగుపరిచే విధంగా అడుగులు పడుతు న్నాయని అన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్,గ్రంథాలయ చైర్మన్, అన్నయ్య గౌడ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు,ఈర్ల స్వారపా,మినిప్పాలా ప్రకాష్ రావు మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జీడీఎస్‌ని 8పే కమిషన్‌లో కలపాలని కేంద్ర హోం సహాయ మంత్రికి వినతిపత్రం



సుల్తానాబాద్, సెప్టెంబర్ 27(నినాదం): జిడిఎస్ ఉద్యోగులను 8 పే కమిషన్ లో కలపాల ని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కు జిడిఎస్ పెద్దపల్లి డివిజన్ యూనియన్ నాయకు లు వినతి పత్రం అందజేశారు. బిఎంఎస్ బిజీ డికే స్ పెద్దపల్లి డివిజన్ యూనియన్ ఆధ్వర్యంలో కేం ద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఉ మ్మడి కరీంనగర్ జిల్లాలో మర్యాద పూర్వకంగా కలిసి జిడిఎస్ ను ఎయిడ్ పే కమిషన్లు కలపాలని మునుపాటి సమ్మయ్య, బి ఎం ఎస్ బిజీ డికెఎస్ పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ బండారి హరిహరన్, డి ప్యూటీ సెక్రటరీ పెద్దపల్లి డివిజన్ ముద్రవేణి అఖి ల్, తోపాటు పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, కొమురయ్య తదితరులు ఉన్నారు.

## డాక్టర్ ప్రవీణ్ కుమార్‌కు ఘనంగా సన్మానం



మంథని టౌన్ సెప్టెంబర్ 27 (నినాదం): డిస్టింగ్విస్ట్ హెూమియోపతి సైంటిస్ట్ గా 2025లో నేషనల్ అవార్డు పొందిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ ను శనివారం మంథనిలో ఘనంగా సన్మానించారు. ఆయన జె ఎస్ పి ఎస్ జిహెచ్ఎంసి కళాశాలలో ఆయన ప్రిన్సిపాల్ గా సేవలం దించి పదవీ విరమణ పొందారు. తన వృత్తిలో ఆయన ఉన్నతమైన సేవలు అందించారని, అలాగే ఆయన ఎన్నో అవార్డులు పొందారని మంథని ప్రముఖులు మనకంటి చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది లోకే రాధా కిషన్ రావు లు ఈ సందర్భంగా కొనియాడారు. శరన్నవరాత్రి ఉత్స వాలను పురస్కరించుకొని మంథని విచ్చేసిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ ను మహాలక్ష్మి ఆలయ ము లో శాలువాతో సన్మా నించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ అవధాని మోహన్ శర్మ, లోకే మనోహర్ రావు, టక్కేగారి రాధాకృష్ణలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం, నిషేధిత గుట్కా అమ్మకాల పైన చర్యలు తీసుకోవాలి



మంథని సెప్టెంబర్ 27 (నినాదం) : అక్రమ మద్యం, నిషేధిత గుట్కా అమ్మకాల పైన చర్యలు తీసుకోవాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు రాసినట్లు మంథని మండలం ఉప్పట్ల గ్రామానికి చెందిన బడికల సతీష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో బెల్ట్ షాపుల తో అక్రమ మద్యం అమ్ముతున్నటువంటి వ్యక్తి పైన వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకో వాలని ఆయన కోరారు. ఏకంగా గవర్నమెంట్ వాటర్ ట్యాంక్ నే పర్మిట్ రూమ్ గా వాడుకుంటూ అక్రమ మద్యం, నిషేధిత గుట్కా విచ్చల విడిగా అమ్ముతున్నటువంటి వ్యక్తి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. బెల్ట్ షాప్ ల వల్ల గ్రామంలో మహిళలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, బెల్ట్ షాపు నిర్వాహకుల పైన ప్రొహిబి షన్ ఎక్సైజ్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని భవిష్య త్తులో బెల్ట్ షాప్ నిర్వహించకుండా చూడాలని ఆయన కోరారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షనీయం

కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ నాయకుడు గోటికార్ కిషన్ జీ



మంథని సెప్టెంబర్ 27(నినాదం) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ జీవో నెంబర్ 9 ద్వారా హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు గోటికార్ కిషన్ జీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయుటకు శాస్త్రీయంగా కులగనన చేసి చట్టసభల్లో బిల్లు పాసు చేసి గవర్నర్కు పంపి గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూసి ఢిల్లీలో ధర్నా చేసిన ప్రయోజనం దక్కలేదన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం సెప్టెంబర్ నెలలో స్థానిక ఎన్నికలు నిర్వహించడం కొరకు గడువు నియమించడంతో ప్రభుత్వం న్యాయ నిపుణులతో సంప్రదించి 42 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. 42 శాతం రిజర్వేషన్ తో ఎంపీపీ, జెడ్పీటిసి స్థానాలకు సీట్లను కూడా కూడా ఖరారు చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు ఎక్కువ శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు లకు దక్కుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల కల సహకారం అవుతున్నందున బీసీలంతా సంతోషం వ్యక్తపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాహుల్ గాంధీకి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కాగజ్ నగర్, సెప్టెంబర్ 27 (నినాదం) : కాగజ్ నగర్ లోని ఎమ్మార్వో కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఎమ్మార్వో మధుకర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం తెలంగాణ ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉద్ఘాటించారు. నిస్వార్థ సేవకు, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమైన బాపూజీ స్ఫూర్తి నేటి తరానికి ఎప్పటికీ ఆదర్శనీయం అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సరిత ఆర్ఐ సిద్ధార్థ ప్రమీల కార్తీక్ కుమార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# అమ్మ దయ ఉంటే చాలు.. అన్నీ ఉన్నట్టే

రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





గోదావరిఖని సెప్టెంబర్ 27 (నినాదం): రామగుండం నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గోదావరిఖని జవహర్ నగర్ లో గల శ్రీ జయ దుర్గా దేవి ఆలయంలో శని వారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో చండీ హెూమం కార్యక్రమాన్ని మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ సెహ్నలత దంపతులు నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ.దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నియోజకవర్గ ప్రజలు, భక్తులు నియమ నిష్ఠలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.అనంతరం పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార వేత్త వేణు మలాని, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, పెంట రాజేష్ కౌశిక్ హరి, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసి యోధుడు

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ
అట్టహాసంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 27(నినాదం) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ.పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ,నైజాం పరిపాలన నుండి స్వాతంత్రం వరకూ అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని,మన రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మాటలకు మాత్రమే పరిమితం కాకుండా,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం 1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని,అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు.తెలంగాణ ఏర్పాటులో కొండా లక్ష్మణ్ బాపూజీ కృషిని గుర్తించి ప్రభుత్వం ఉద్యానవన విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టిందని,అధికారికంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు.ఆయన స్ఫూర్తిని మనమంతా ముందుకు సాగాలని,ఆయన కీర్తిని, చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు,ఇతర ప్రజా ప్రతినిధులు, వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి,పద్మశాలి,బి.సి. కుల భాంధవులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు,అన్ని శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏ.ఓ.సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27(నినాదం) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని సదాశివపేటలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ దండే విట్టల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించుకొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, జడ్పీ మాజీ చైర్మన్ గణపతి, మాజీ ఎంపీపీ నికోడే గంగారాం, కాంగ్రెస్ నాయకులు ఉమా మహేష్, కత్తెరసాల శంకర్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి వికాస్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

కోలాటం నృత్యాలు చేసిన లెక్చరర్లు, విద్యార్థినులు
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిబింబం బతుకమ్మ
బంగారు బతుకమ్మ ఆశీస్సులు ఆడపిల్లలపై ఉండాలి
కళాశాల డైరెక్టర్ నాగండ్ల జమున





గోదావరిఖని: సెప్టెంబర్ 27 (నినాదం) : శనివారం రోజు గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో వికసించిన బతుకమ్మ తీరొక్క పువ్వుతో అందంగా ముస్తాబు అయ్యి ఊరేగించబడినది. కళాశాల ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అలాగే మహిళా లెక్చరర్లు అందరూ కలిసి బంగారు బతుక మ్మను అందంగా ముస్తాబు చేసి సత్తు పిండి నైవేద్యం సమర్పించారు. సాంప్రదాయ దుస్తులలో స్టూడెంట్స్ మెరిసిపోయారు. ఒక్కేసి పువ్వేసి చందమామ, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ, కోల్ కోల్ కోల్... కొమ్మ పూసే కోల్ అని ఆడుతూ పాడుతూ కోలాటం నృత్య ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ జమున మాట్లాడు తూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిబింబం బతుకమ్మ అని అన్నారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన పూల పండుగ అని స్త్రీత్వం, ప్రకృతి సౌందర్యం, స్త్రీల ఆరోగ్యం, శ్రేయస్సు, భూమి, నీరు, మానవుల మధ్య అంతర్లీన సంబంధాన్ని సూచిస్తుంది అని తెలిపారు. ఈ పండుగను గౌరీదేవిని స్తుతిస్తూ, స్త్రీలు పూలతో అలంకరించిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తూ జరుపుకోవడం ఆనవాయితీ అని తెలిపారు. బంగారు బతుకమ్మ ఆశీస్సులు ఆడపిల్లలపై ఉండాలి అని ఆకాంక్షించారు. నీ బతుకమ్మ వేడుకలలో కళాశాల చైర్మన్ డాక్టర్ రవి కుమార్ నాగండ్ల, ప్రిన్సిపల్ వెంకన్న, వైస్ ప్రిన్సిపల్ నర్సింగరావు, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అల్పాహారం పంపిణీ



మంథని సెప్టెంబర్ 27 (నినాదం) : మంథని పట్టణానికి చెందిన ప్రముఖ బీఆర్ఎస్ నాయకులు పిల్లి సత్తయ్య అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. మంథని పట్టణం లోని పోచమ్మ వాడలో నెలకొన్న దుర్గామాత మందిరం వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి సత్యనారాయణ తన సొంత ఖర్చులతో సుమారు 500 మంది అమ్మవారి దీక్షపరులకు, భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. అమ్మ వారి ఆశీస్సులతో పోచమ్మ వాడ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత భక్తులు, పోచమ్మ వాడ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవా పక్వాడ్ లో భాగంగా చిత్రలేఖన పోటీలు..!

ప్రధాని మోడీ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలపై కందుల సంధ్యారాణి వ్యాఖ్యలు



గోదావరిఖని సెప్టెంబర్ 27 (నినాదం): భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు పక్షంరోజులపాటు నుండి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా నేడు గోదావరిఖని శ్రీ కాకతీయ జూనియర్ కాలేజీలో చిత్రలేఖన పోటీలను నిర్వహించడం జరిగింది.. లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరకొండ అపర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు.గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ .నరేంద్ర మోడీ గారి స్ఫూర్తితో ప్రజాసేవ పట్ల యువతలో ఆసక్తి పెంపొందించడమే ఈ సేవా పక్వాడ్ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు.విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు కీలకమని తెలిపారు.బీజేపీ తరపున పలు సేవా కార్యక్రమాలు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. సేవా పక్వాడ్ కార్యక్రమం ఇంచార్జీ కొండపర్తి సంజీవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి ,తిలక్ నగర్ మండల అధ్యక్షులు ఐత పవన్,మాజీ మండల అధ్యక్షులు కోదూరి రమేష్ మచ్చ విశ్వాస్,మండల జనరల్ సెక్రటరీ జక్కన బాలు,మాదరబోయిన రాకేష్,మెరుగు శ్రీనివాస్,పవన్,అందె రాజకుమార్ చారి,బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు...

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు : కలెక్టరేట్లో లక్కీడ్రా



నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (నినాదం) : నిర్మల్ జిల్లాలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల స్థానాల రిజర్వేషన్ల ఖరారుకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎం.పి.పి., ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాలకు ఎస్.సి., ఎస్.టి., బి.సి., మహిళా, జనరల్ రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పూర్తిస్థాయి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియ జరిపామని తెలిపారు. జిల్లాలోని 18 జెడ్పీటీసీ, ఎం.పి.పి. స్థానాల రిజర్వేషన్లను 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి., ఎస్.టి. వాటాలను నిర్ణయించగా, బి.సి. రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం కేటాయించామన్నారు. మొత్తం ప్రక్రియ వీడియో రికార్డింగ్ మధ్యన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా కొనసాగిందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిప్యూటీ సీఈవో శంకర్ తదితరులు పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరై రిజర్వేషన్ల ఖరారును పరిశీలించారు.

## ఏటిసి సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



గోదావరిఖని సెప్టెంబర్ 27 (నినాదం): రామగుండంలో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో 50 కోట్లతో ఏటీసీ సెంటర్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే .ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం ఆధునిక సాంకేతికతను విద్యార్థులకు అందించడమే మా లక్ష్యం అని అన్నారు.ఈ సెంటర్ ద్వారా స్థానిక యువతకు నూతన అవకాశాలు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా ఐటీ, స్కిల్ డెవలప్మెంట్, రోబోటిక్స్ వంటి రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.ఈ సెంటర్ రామగుండం ప్రాంతానికి మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచడానికి ఈ కేంద్రం ఉపయోగపడనుందనీ తెలిపారు. ప్రారంభం సందర్భంగా విద్యార్థులు, స్థానికులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు కృతజ్ఞతలు తెలిపారు.తాజా సాంకేతిక పరిజ్ఞానం అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.రామగుండంలో అభివృద్ధి దిశగా మరో అడుగుగా ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిలవనుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మిట్టపల్లి ప్రవీణ్ కుమార్



సుల్తానాబాద్, సెప్టెంబర్ 27(నినాదం): సుల్తానాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ వాది కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో బిజెపి నాయకుడు మిట్టపల్లి ప్రవీణ్ పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాల్లో పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా, మండల, మున్సిపాలిటీ నాయకు ను, చేనేత కార్మికులను శాలువాతో ఘనంగా స న్మానించారు, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడు తూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మొదటి దశ తెలంగాణ ఉద్యమం కొరకై తన మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని తెలంగాణ మలి ఉద్యమం కొరకై తన సొంత ఇంటిని త్యాగం చేసి స గొప్ప త్యాగధనుడని కొనియాడారు. ఈ కార్య క్రమంలో పద్మశాలి జిల్లా నాయకులు వేముల రామ్మూర్తి, ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి టెంపుల్ చైర్మన్ చీకట్ల మొండయ్య, మిట్టపల్లి మురళీధర్, ఐల రమేష్, సాయిరి మహేందర్, గుండా మురళి, సామల హరికృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, పద్మ శాలి కుల బాంధవులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.



## సాంకేతిక కోర్సులలో శిక్షణ పొంది
# ఉద్యోగాలు పొందవచ్చు

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 27(నినాదం):**

వివిధ సాంకేతిక కోర్సులలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చు అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఐటిఐ ప్రాంగణంలో సుమారు 42.5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 2400 కోట్ల రూపాయల వ్యయంతో 65 ఏటిసి కేంద్రాలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన అనంతరం నల్గొండలో మంత్రి నల్గొండ ఏ టి సి ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ టాటా సహకారంతో ఏటీసీలు ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ ఏ టి సి ని సుమారు 42.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమాజంలో నిరుద్యోగ సమస్య వల్ల యువత పక్కదారి పడుతుందని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏటీసీలను ఏర్పాటు చేశారని, యువతకు టీఎస్పీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తునే ఒక వైపు ప్రైవేట్ సెక్టార్ లో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు.యువత కష్టపడి చదవాలని, తద్వారా ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు.ఏ టి సి పక్కనే 20 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన న్యాక్ భవనంలో మహిళలకు పెద్ద ఎత్తున శిక్షణ కార్యక్రమాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు." మీ భవిష్యత్తు మీ కష్టం పైన ఆధారపడి ఉంది. అందువల్ల నాలుగు సంవత్సరాలు బాగా కష్టపడి చదువుకుంటే 40 సంవత్సరాలు సుఖపడతారు" అని ఈ సందర్భంగామంత్రి యువతకు తెలిపారు. నల్గొండ జిల్లా జల సంరక్షణలో జాతీయ అవార్డు సాధించడం పట్ల ఆయన జిల్లా కలెక్టర్. ఇలా త్రిపాఠీ ని అభినందించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఒకేషనల్ శిక్షణ ఉంటే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. డిగ్రీ ఇతర చదువుల ద్వారా మాత్రమే కాకుండా సాంకేతిక విద్య ద్వారా ప్రభుత్వ ఉద్యోగం తో పాటు, ప్రైవేటు ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. ఏటీసీలలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్తులో పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ, ఏ టి సి ప్రిన్సిపల్ నరసింహ చారి,లైబ్రరీ చైర్మన్ ఆఫీజ్ ఖాన్ ,డిసిసి డైరెక్టర్ సంపత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ సంతోష్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## పేదలు గుడిసెల్లో నివసించరాదన్నదే
# ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 27 (నినాదం):**

పేదలు గుడిసెల్లో నివసించరాదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని అశోక ఫంక్షన్ హాల్ లో నల్గొండ మండలం, అన్నారెడ్డి గూడెంకు చెందిన 75 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు. గ్రామంలో ఇంకా మిగిలి పోయిన పేదవారికి కూడా ఇండ్లను ఇస్తామని మంత్రి తెలిపారు. అన్నారెడ్డి గూడెంకు 17 ఇందిరమ్మ ఇండ్లను సైతం మంజూరు చేశామని ,సొంత జాగా ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో మండలంలో రెండు, మూడు గ్రామాలలో కూడా ఇండ్లు కట్టి ఇవ్వలేదని అన్నారు.తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున మూడేళ్లలో ఇండ్లు లేని పేద వారందరికీ ఇండ్లు కట్టిస్తామన్నారు. పేదవారు ఎవరు గుడిసెల్లో నివసించరాదన్నది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అని తెలిపారు.ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఆ ఇండ్లకు విద్యుత్తు, కలర్లు వేసుకోవాలని, దసరా లోపు గృహప్రవేశాలు చేయాలని, ఇందుకుగాను ప్రతి ఇంటికి తన వంతుగా 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తానని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేనివారికి రేషన్ కార్డులు ఇచ్చిందని, పదేళ్లలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. తాను ఎస్ఎల్బీసీ నిర్మాణానికి 2000 కోట్ల రూపాయలను తీసుకు రాగా, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల అది పూర్తి కాలేదని తెలిపారు. ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్ చేయించడం జరుగుతున్నదని,, నల్గొండ మండలంలో వందకోట్ల రూపాయలతో డబుల్ రోడ్ల నిర్మాణాలు చేపట్టామని వెల్లడించారు. రెవిన్యూ అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదు లక్షల నాలుగువేల రూపాయల వ్యయంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పారదర్శకంగా కేటాయించినట్లు తెలిపారు. ఒక్కో ఇంటిపై 5, లక్షల 4000 రూపాయలతో పాటు అదనంగా లక్ష 25 వేల రూపాయలు ఖర్చు చేసి లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించనున్నట్లు చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోగృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ ఈ ఈ తదితరులు హాజరయ్యారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 27(నినాదం):**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ పౌరుషానికి మారుపేరు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన నల్గొండ జిల్లా నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేయడం జిల్లా అదృష్టం అని అన్నారు. స్వతంత్ర సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ సాధన కోసం ముందుండి పోరాడారని, సమైక్రాస్త్రంలో తెలంగాణకు అన్యాయం జరిగితే సహించలేక తృణప్రాయంగా తన మంత్రి పదవికి రాజీనామా చేశారని అన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని తాను సైతం తెలంగాణ కోసం మంత్రి పదవిని రాజీనామా చేశానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ పేరున వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరు పెట్టడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుపై ఆడిటోరియాన్ని కట్టిస్తామని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి రోజున సుమారు 2400 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటిసిలు ప్రారంభించుకోవడం సంతోషమని తెలిపారు. చదువుకున్న నిరుద్యోగులుప్రభుత్వంతో పాటు, ప్రైవేట్ లో ఉద్యోగాలు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. తెలంగాణ చరిత్ర ఉన్నంతవరకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనాభా ప్రతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించడమే కాకుండా ప్రత్యేకంగా జీవో తీసుకువచ్చిందని, ఈ విషయంపై పలుసార్లు క్యాబినెట్ సమావేశంలో ఆలోచించి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల కేంద్రం నుండి వచ్చే ఆరువేల కోట్ల రూపాయలు రాష్ట్రం నష్టపోయిందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెకర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి ,బీసీ సంక్షేమ శాఖ అధికారి ,పి డి హౌసింగ్ రాజ్ కుమార్,బి సి సంక్షేమ సంఘం ప్రతినిధులు సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# గొప్ప మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ

**సూర్యాపేట, ప్రతినిధి సెప్టెంబర్ 27 (నినాదం)**

తెలంగాణ గర్వించే గొప్ప మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టకోల సతీష్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ భవనంలో, కుడకుడ రోడ్ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజీ విగ్రహం వద్ద వేరు వేరుగా కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించి మాట్లాడారు. ఉద్యమకారుడిగా, ప్రజాస్వామికవాదిగా పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలగిన గొప్ప రాజకీయ నాయకుడిగా పలు పార్శ్వాలతో కూడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం కృషి చేశారన్నారు. బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేశారని తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్ఫూర్తి మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి ఉందన్నారు. సామాజిక తెలంగాణ వస్తేనే బాపూజీ ఆశయం నెరవేరుతుందని ఆ దిశగా మనమంతా కృషి చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ వూర రామ్మూర్తియాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పెద్దిరెడ్డి రాజా, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, నిమ్మల వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ్మా, చేనేత సహకార సంఘం అధ్యక్షులు కడారి భిక్షం, ఐటిపాముల శ్రీనివాస్, కనుకుంట్ల శారదదేవి, మిట్టకోల యుగందర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు మిట్టకోల మధు, రవి, కేతం రమేష్, కోట వీరయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కడారి శ్రీను, మోత్కూరి, మధు, మిట్టకోల ఉపేందర్, యెల్లె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



NINADAM CINEMA

## దీ ప్యారడైజ్ మూవీలో మోహన్ బాబు



కథానాయకుడు నాని – దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి ది ప్యారడైజ్ మూవీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. 'ది ప్యారడైజ్' అంటూ విభిన్న కథతో రానున్నారు. ఈ సినిమాలో అగ్ర నటుడు మోహన్ బాబు ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో మోహన్‌బాబు 'శికంజ మాలిక్'గా కనిపించనున్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ లుక్‌లో మోహన్‌బాబు కనిపిస్తున్నారు. ఆయన పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నట్లు– చిత్రబృందం తెలిపింది. ఇక ఇందులో నాని కూడా ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే. నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతోపాటు–... మొత్తం 8 భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది.



## శరవేగంగా
# లెనిన్ చిత్రీకరణ

**శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ బోర్సే**

అఖిల్ అక్కినేని హీరోగా వస్తున్న చిత్రం లెనిన్. వినరో భాగ్యం విష్ణు కదా ఫేమ్ మురలీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ్నెమ్మంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ లెనిన్ గ్లిమ్స్ సినిమాపై ఆడియెన్స్ లో క్యూరియాసిటిని పెంచింది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా మొదట శ్రీలీలను తీసుకున్నారు మేకర్స్. కొంత పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కానీ బాలీవుడ్ సినిమా కోసం లెనిన్ కు డేట్స్ ఇవ్వడంలో డిలే చేస్తుండడంతో ఆమెను ఈ సినిమా నుండి తప్పించి ఆ పోర్షన్ ను రీ షూట్ చేసారు మేకర్స్. శ్రీలీలతో కేవలం ఎనిమిది రోజుల షూట్ మాత్రమే చేసారు. ఆమె ప్లేస్ లో భాగ్యశ్రీ బోర్స్ ని అఖిల్ సరసన హీరోయిన్ గా తీసుకున్నారు. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది, చివరి షెడ్యూల్ ఈ నెలలో ప్రారంభమవుతుంది. –క్లైమాక్స్ సన్నివేశాలతో పాటు– ప్యాచ్ వర్క్ ను అక్టోబర్ నాటికి ఫినిష్ చేసేలా షెడ్యూల్ ప్లాన్ చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది నవంబరు 17న లెనిన్ ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్టు– తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే షూటింగ్ ను జెట్ స్పీడ్ లో చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని అఖిల్ పట్టుదలగా ఉన్నాడు.




## గాడ్ ఆఫ్ ఫియర్... దేవర-2పై
# అధికారిక ప్రకటన



యంగ్ –టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన చిత్రం దేవర. గతేడాది సెప్టెంబర్ 27న రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి కొరటాలకు సూపర్ కంబ్యాక్ సినిమాగా నిలిచింది. అలాగే బాలీవుడ్ హాట్ బ్యూటీ– జాన్వీ కపూర్ కు టాలివుడ్ లో తొలి సినిమాతోన బ్లాక్ బస్టర్ ను తన ఖాతలో వేసుకుంది. రాజమౌళి సెంటిమెంట్ ను సైతం బ్రేక్ చేసిన హీరోగా ఎన్టీఆర్ సెన్సేషన్ చేసారు. కాగా ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని గతంలోనే ప్రకటించారు. అయితే ఎన్టీఆర్ లైనప్ ను పరిశీలిస్తే దేవర 2 ఉండదనే చర్చ నడిరచింది. కానీ ఎట్టి పరిస్థితుల్లో దేవర 2 ఉంటుందని ప్రకటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇదిలా ఉండగా నేడు ఈ సినిమా రిలిజ్ అయి సంవత్సరం అయిన సందర్భంగా దేవర 2 గురించి కీలక ప్రకటన చేసారు మేకర్స్. ఈ సారి గాడ్ ఆఫ్ ఫియర్ రాబోతున్నాడు దేవర 2 కు రెడీ అవండి అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ ప్రకటనతో నందమూరి ఫ్యాన్స్ జోష్ రెట్టింపయింది. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత జైలర్ డైరెక్టర్ నెల్సన్ తో సినిమా చేయాల్సి ఉంది. అలాగే త్రివిక్రమ్ తో కూడా సినిమా చేయబోతున్నాడు. మరి ఈ గ్యాప్ లో దేవర 2 ను ఎన్టీఆర్ ఎప్పుడు స్టార్ట్ చేస్తాడో చూడాలి. మరోవైపు దర్శకుడు కొరటాల దేవర 2 స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు.

## తుదిదశకు ది రాజాసాబ్ చిత్రీకరణ

**1న ట్రైలర్ విడుదల చేసే ఛాన్స్**



ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది రాజా సాబ్ మారుతి దర్శకత్వంలో రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని డిసెంబర్5 ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా ట్రైలర్‌ను దసరా కానుకగా.. అక్టోబర్ 1 న విడుదల చేయబోతున్నట్లు– సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటించారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. సప్తగిరి వీటీ–వీ గణేష్, ప్రభాస్ శ్రీనుతో పాటు– బొమ్మన్ ఇరానీ తదితరులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం మీద టీ–జీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787